# రూపాంతరపరచు శక్తి

[సహోదరుడు బ్రాన్హాం మరియు సంఘము కేవలము నమ్ముము అని ఆలపించుచునున్నారు——ఎడి.]

2 మీ మధ్య మీకు వాక్యమను పరిచర్యచేయుటకు, ఈ ఉదయమున మీతో యుండే ఈ ఆధిక్యతను, నేను ఎలా మెచ్చుకొంటానో, ఇలాంటి సమయములో ఎవరికైనను తమ్మును తాము వ్యక్తపర్చుకొనుట, ఒక విధముగా కఠినముగా యుంటుంది, మీరందరూ దానితో పరిచయము కలిగియున్నారని నాకు నిశ్చయత వున్నది. సోదరుడు లియో, మరియు సోదరుడు జెనె, మీ అందరిని ఈ గొప్ప అవకాశమును బట్టి నేను కృతజ్ఞత తెలుపుగోరుచున్నాను.

3 నేను మొదటి పాట నుండి, చివరి వరకు మీరు పాడుచుండగా, ఆ పాడుటను గూర్చి అక్కడ ఏదోయున్నది, అది ఒక ఆరాధన యైయున్నది, ఇంకెంత మాత్రము ఎక్కువ కనుగొనలేరు. ఆ పాటల యొక్క మంచితనముతో మిమ్ములను మీరు నింపుకొనుటకు, నేను దరిదాపు సంవత్సరములో ఒకసారి లేక రెండుసార్లు వస్తాను, నేను ఇక్కడకు వచ్చినప్పుడు అది ఎల్లప్పుడూ ఒక గొప్ప ఆధిక్యతగా యుంటుంది.

4 ఈ ఉదయమున నా భార్యను నేను ఇక్కడ విడిచిపెట్టినపుడు వారు *తూర్పు నుండి పడమరనుండి వస్తారు* అను పాట, నా భార్య పాడవలెనని సహోదరుడు లియో ప్రకటించుటను గూర్చి, ఈ ఉదయమున నేను ఆలోచిస్తాను, ఈ గొప్ప ఉజ్జీవమును బిల్లీ మరియు రిబ్కా, దానిని ఒక ఈటె మొన వలె ప్రారంభించి యున్నారు, అది ఇంకా దేశములను ఊడ్చివేసినది మరియు శుభ్రముగా కనబడుచున్న ఆ స్త్రీల గుంపును గూర్చి నేను ఆలోచిస్తున్నప్పుడు, వారిలో ఒకటి మెడాగా నాకు గుర్తున్నది, ఆమె ఒక చిన్న నల్లని వెంట్రుకలు కలిగిన బాలిక, ఇప్పుడు ఆమె నావలేయున్నది, మేము వృద్ధులమగుచున్నాము, మా వెంట్రుకలు తెల్లబడుచున్నవి, మరియు కాలములు సమాప్తమగుచున్నవి. ఇంకనూ ఈ గొప్ప నిరీక్షణతో, మనము ఆయనలో ఏకముగా కూర్చబడతాము, అక్కడ ఇంకెంత మాత్రము కాలముగాని, వృద్ధాప్యముగాని, మనలను బాధించేది, అడ్డగించేది ఏదీయుండదు.

5 మరి విశేషముగా ఇక్కడయున్న అనేకమంది, ఈ ప్రేమతోయున్న క్రైస్తవులు, ఇంతమందిని, నేను ఏ స్థలములో ఎన్నడూ చూసియుండలేదని, నేను ఎరిగియున్నాను, అది ఎన్నడు మీ మధ్యలో చనిపోనియ్యవద్దు, కొంచెము గుర్తుంచుకోండి.

6 ప్రజల మధ్యలో నేను ఒక చిన్న సామెతను కలిగియున్నాను. నా భార్య పేరు హోప్; నా మొదటి భార్య, బిల్లీ యొక్క తల్లి...అప్పుడు మేము ముగ్గురము అక్కడ యుండేవారము, అది హోప్, బిల్లీ, మరియు నేను, వారు మమ్ములను "విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ," అని పిలిచేవారు. ఆ దినములలో ఈ వాక్యము

సత్యమైయున్నదని, ఒక కండరములను కలిగిన విశ్వాసమున్నట్లుగా కనపడేది; దేవుడు ఏమి వాగ్దానము చేశాడో, ఆయన దానిని చేస్తాడు.

7 కాని, మీరు చూడండి, “వాటిలో అతి గొప్పది ప్రేమయైయున్నది, దయ.” ఈ ఉదయమున సోదరుడు లియో వ్యక్త పర్చియున్నట్లుగా. “ప్రేమ! భాషలైనను నిలిచిపోవును, ప్రవచనము లైనను నిరర్థక మగును. కాని ప్రేమ, అదే దయయైయున్నది, అది ఎల్లప్పుడు సహిస్తుంది.” చూడండి?

క్రయ ధనముగా కొనబడిన దేవుని సంఘము
రక్షించబడి ఎంత మాత్రము పాపము చేయకుండా యుండుటకు,
చనిపోవుచున్న గొర్రెపిల్ల, నీప్రశస్తమైన వాక్యము
ఎన్నడూ దాని యొక్క శక్తిని పోగొట్టుకొనదు.

విశ్వాసము ద్వారా నేను ఆ ప్రవాహమును చూసినప్పటి నుండి
కారుచున్న నీ గాయములు సరఫరా చేయుచున్నాయి,
విమోచనా ప్రేమయే నా సారాంశము,
మరియు నేను చనిపోవువరకు అలాగే యుంటుంది.

8 ప్రేమకంటే గొప్పది అక్కడ ఏదియు లేదని నేననుకొంటాను. ప్రేమ, దానిని మనము వ్యక్తపర్చకపోయినట్లైతే---ఇప్పుడు, మనము ప్రేమ కలిగియున్నామని చెప్పలేము, మనము కేవలము దానిని చెప్పుచున్నాము. కాని మనము కలిగియున్నదానిని నిజముగా వ్యక్తపర్చినపుడు, అప్పుడు మనము దానిని మనకై మనము చూపుతాము.

9 ఇప్పుడు మనము పరిపూర్ణమైన ప్రజలము కాదు. మనము మన తప్పిదాలు చేస్తాము. తప్పులను మనము చేస్తూయుంటాము. అయితే మీరు చూడండి, ప్రేమ ఆ తప్పిదాలన్నింటిని కప్పి పుచ్చుతుంది. మనము మన యొక్క తప్పిదాలను చూచినప్పుడు వెనుకకు వచ్చి ఒకరితో ఒకరు క్షమాపణ అడగటానికి ఇష్టపడతాము. అవును. అది వీరులు. అట్టి వారే నిజమైన శక్తి కలిగిన స్త్రీలు మరియు పురుషులు. యుద్ధ రంగానికి వెళ్ళే ఎవరైనా, అక్కడికి నడవటానికి వణుకుతారు, అయితే అతడు కొట్టబడి క్రింద పడినపుడు పిమ్మట పైకి లేచి మరలా దానిని ప్రయత్నిస్తాడు, చూచారా. సంఘములో ఒక యవ్వనస్థుడు మరియు ఒక యవ్వనస్థురాలు పాడే ఒక పాట ఉంది, “నేను పడిపోయినచో లేక నేను పడిపోయినచో,” చూచారా, “నేను పడిపోయినచో లేక---” అది ఎలా పాడుతారో నేను మర్చిపోయాను. “నేను లేచి మరలా ప్రయత్నించనిమ్ము.”

ప్రభువా, నన్ను క్షమించుము, నన్ను ఇంకొక్కసారి లేవనెత్తుము. (చూచారా? చూచారా?)
నేను పడిపోయిననూ లేక నేను పాపము చేసిననూ, మళ్ళీ ప్రయత్నించనిమ్ము.
నన్ను క్షమియించుము, ప్రభువా మరియు నన్ను ఇంకొకసారి లేవనెత్తుము.

10 ఆ నూట ఇరవై మందితో ఏకముగా యున్నట్లుగా, కొన్నిసార్లు నీవు తప్పక కొన్ని కార్యములను కనుగొనుటకు పరుగెత్తవలసిన వాడవైయుంటావు, శత్రువు మీ మనస్సుల ద్వారా ఊడ్చుకొంటూ వచ్చి, ఇది అది ప్రారంభిస్తాడు. వాడు దానిని చేసినప్పుడు సరిగ్గా ఆపివేయండి. మీరు క్రీస్తు యేసులో పరలోకపు స్థలములలో, ఏకముగా కూర్చొండియున్న సమయములను గూర్చి, ఈ ఉదయమున మీరు వెనుకకు ఆలోచించండి.

11 మీలో కొందరు వడ్రంగులైయున్నారు, కొందరు కుళాయి పనులు చేయువారైయున్నారు, మరికొందరు ఇది, అది, మరొకటైయున్నారు. మీరు బయట ప్రతిరోజూ మీ చేతులను లోకముతో రుద్దుతున్నారు. కాని ఆ గొప్ప శోధనలు పైకి లేస్తున్నప్పుడు, ఆ కార్యములు చూస్తున్నప్పుడు, మీరు ఒక్కటిగా కూర్చొనియున్న ఆ చిన్న పవిత్రమైన స్థలములను కొంచెము గుర్తు చేసుకోండి, అది ఒక్కటి మాత్రమే మిగులుతుంది, మీ ఉద్యోగములు, ఈ దినములలో ఒక దినమున తప్పిపోతాయి, మీ ఆరోగ్యము తప్పిపోతుంది. ఈ భూమి మీద మీ జీవితము సహితము తప్పిపోతుంది. అయితే అప్పుడు, అది తప్పిపోదు. మరియు ఆయనే అన్నిటికి కేంద్రమైయున్నట్లైతే, అప్పుడు ఏదైతే మనలను దీని యొద్దకు లాగియున్నదో, ఆ కేంద్రీయ బిందువుపై మన మనసులనుంచుదాము.

12 మై, ఈ చక్కని, శుభ్రముగా కనబడుచున్న గుంపు ప్రజలు! మీ బట్టలు అంత ఎక్కువ నాకు భావము కాదు. మీ బట్టలు శుభ్రముగా వున్నాయి, నిజానికి, మీ ముఖములు, అవన్నీ. ఇక్కడయున్న ఈ చిన్న స్త్రీలు, వారిలో ఒక్కరు కూడా వారి పెదవులకు రవ్వంత రంగు వేయలేదు; వారందరూ పొడవైన వెంట్రుకలను కలిగియున్నారు, యవ్వనులు, వృద్ధులు, మధ్య వయస్కులు, అందరూ. అవును, చూడండి? బాగుంది. ఈ చిన్న ఆరాధన స్థలములో మీరు ఎలాటి నిధిని కలిగియున్నారో, చూడండి.

13 వారి యొక్క గృహములో యుండు భాగ్యమును బట్టి కూడా, సహోదరుడు మరియు సహోదరీ షాంజ్ కు కృతజ్ఞత తెలుపగోరుచున్నాను. మరియు ఇప్పుడు ఇది వారి గృహమైయున్నది, వారు కెనడాలో యున్న వారి స్థిరాస్తిని అమ్మియున్నారని నేననుకొంటాను మరియు మనతో వారు పరదేశులుగా యుండుటకు ఇక్కడకు వచ్చియున్నారు. మనకు భూసంబంధమైన ఏ ఆస్తులు లేవు. దేవుడు దేనికి శిల్పి మరియు నిర్మాణకుడైయున్నాడో, ఆ రాబోవు పట్టణము కొరకు మనము ఎదురుచూస్తున్నాము.

14 మనము మొదటగా కలుసుకొన్నప్పుడు, వారు పొందిన దర్శనమును బట్టి, దాని పట్ల వారు యుండియున్న నమ్మకత్వమును బట్టి, సహోదరుడు లియో మరియు జెనెకు వందనములు, ఎన్నోసార్లు అతడు మీకు ఏమి చెప్పియున్నాడో, దానిని బట్టి సందేహములేదు. అది వింతగాయున్నది, ఈ విధముగా నేను దానిని చూడలేదు. అక్కడ ముందు ఏదోయున్నదని ఎరిగియున్నాను. ఈ యవ్వనస్థుడు పిరమిడ్ ను గూర్చిన ఒక కలతో నా యొద్దకు వచ్చినప్పుడు, ఈ పిరమిడ్ లో నిలబడియుండుటను గూర్చి, నేను ఎక్కడ యున్నానో అక్కడకు అతడు ఎక్కాడు, మరియు నేను ఒక సాసర్ లో, ఒక ప్లేటులో, లేక ఒక వెలుగువలెయున్న దానిలో నిలబడియున్నాను.

అతడన్నాడు, "బ్రాన్హాం సోదరుడా నీవు అక్కడకు ఎలా ఎక్కావు?"

15 నేనన్నాను, "లియో సోదరుడా, ఈ స్థానములో పైన దేవుడే ఒక వ్యక్తిని ఉంచవలసియున్నది." నేనన్నాను, "ఇప్పుడు నీవు అది చూసియున్నావు, ఇప్పుడు ప్రజల యొద్దకు తిరిగి వెళ్ళి, అది దేవునిదై యున్నదని నీవు నమ్ముచున్నావని వారికి చెప్పుము"

16 అప్పుడు నేను ఒక స్థలమును కలిగినవాడనై యున్నానని కొంచెము ఎరిగియున్నాను, నేను ఆ బాలురను ప్రేమిస్తాను, నేను వారితో యుండునట్లు, నేను వారిని ఒక స్థానములో యుంచుతాను, వారు టేపులను తయారుచేయుట ప్రారంభించారు. కాని, మీరు చూడండి, నేను ఎరిగి యున్నంతవరకు, వారు ఇంకనూ టేపులను తయారు చేయుచున్నారు, కాని నాకు తెలిసినంత వరకు, ఆ టేపులను తయారు చేయుటకంటే, ఎలాటి గొప్ప కార్యమును దేవుడు వారికి చేసియున్నాడు, చూడండి. దరిదాపుగా ఎవరైనను జ్ఞానముగల వారు టేపును తయారు చేసి, ఆ టేపు రికార్డర్ ను ఆడించి లేక దానిని అమ్మగలరు. ఈ ఉదయమున వారందరిని సఖ్యతగా మరియు ఐక్యతగా, ఏకముగా ఉంచుటకు, ఈ చిన్న గుంపును ఈ రీతిగా ఒక్కటిగా నడిపించుటకు, అది పరిశుద్ధాత్మ యొక్క నడుపుదలను తీసుకొంటుంది, మరియు వారు ఇంకనూ వర్తమానముతో వ్రేలాడు చున్నారు.

17 దేవా, నీవు ఈ ప్రజలకు, ఈ భూమిమీద దీర్ఘాయువును, సంతోషమును మరియు ఆనందమును దయచేసి, మరలా, "నీ యజమానుని యొక్క ఆనందములో పాలుపొందుము" అని మార్గము యొక్క అంతములో చెప్పుదువు గాక.

18 ఇప్పుడు మేము యుద్ధమునకు సిద్ధమైయున్నాము, బూర ఊదబడ వలసియున్నది. కీర్తనలు పాడబడి యున్నవి, ఇప్పుడు వాక్యము వస్తుంది. నేను ఇక్కడ నిలబడియుండగా, మీకు తెలుసు...అవును, బహుశ, మీకును తెలియును.

19 కాని ఈ యవ్వన సైనికుల వ్యాఖ్యలను ఇక్కడ వింటున్నప్పుడు! నేను వృద్ధుడనగుచున్నాను, మరియు దేవుని నుండి నాకు ఇవ్వబడిన వర్తమానముపై మీరు ఉంచిన నమ్మకము, మీ విశ్వాసము, మీ నిశ్చయత, చుట్టూ యున్నవారు వినండి. ఇప్పుడు, అది మీ అందరికొరకు కాని యెడల, వర్తమానము ఏ మేలును చేయదు. చూడండి, అది తప్పక, ఎవరో దానిని నమ్మవలసియున్నది, మీరు చూడండి. దేవుడు ఒక మార్గమును తయారు చేసియున్నాడు, ఆయన తన గొప్ప ఏర్పాటును ఆ విధముగా నియమించియున్నాడు, అదే, ఆయన దేనినైనా పంపినపుడు, దానిని ఇక్కడ కలుసు కొనుటకు ఏదోయుండవలసి యున్నది. కరడు కరడును పిలుస్తుంది అది తప్పక ఆ మార్గములో యుండవలసి యున్నది.

20 ఈ ఉదయమున సోదరుడు జెనె ప్రార్థనలో వాడిన మాటను నేను ఇష్టపడతాను, "ఆయన యొక్క గంభీరమైన గుమ్మములలో." నేను వంతెనను అక్కడ దాటినపుడు, దేవుడు ఎక్కడ గౌరవించబడతాడో మరియు మర్యాదను పొందుతాడో అక్కడకు వచ్చినపుడు, నేను, ఆ విధముగా భావిస్తాను, దానిని ఎల్లపుడు ఆ విధానములో ఉంచుతాను, శత్రువు లెక్కలేదు...

21 ఇప్పుడు గుర్తుంచుకోండి, దీనిని మర్చిపోవద్దు; మరి విశేషముగా సోదరుడు

లియో మరియు జెనె. ఇప్పుడు, ఏ ఆటంకము లేకుండా సాతానుడు దీనిని ఆ రీతిగా ముందుకు వెళ్ళనిస్తాడని మీరనుకొంటారా? ఓ, లేదు. నిశ్చయముగా, వాడు వెళ్ళనియ్యడు. ఈ దినములలో ఒక దినమున, ఒక సుడిగాలి వలె వాడు లోనికి ఎగిరి వస్తాడు. అయితే శత్రువు వరద వలే లోనికి వచ్చినప్పుడు, దేవుని యొక్క ఆత్మ దానికి వ్యతిరేకముగా ఒక ప్రమాణాన్ని లేపుతాడు. కేవలము ప్రార్థనలో నిన్ను నీవు పైకి ఎత్తు కొనుచు యుండుము. ఒకరి నొకరు పట్టుకొని యుండండి దేవునిని పట్టుకొని యుండండి. ఏలయనగా, మీరు ఒకరి నొకరు ప్రేమించినట్లైతే; మీరు దేవునిని ప్రేమిస్తున్నారు అని అది చూపుతుంది. “మీరు ఒకరిపట్ల ఒకరు ప్రేమను కలిగియున్నప్పుడు, దానిని బట్టి మీరు నా శిష్యులైయున్నారని మనుషులందరు గుర్తిస్తారు.”

22 కొంచెము సేపటి క్రితము నేననుకొన్నాను, “ఎలాటి చక్కని పాటలు పాడుట! ఎలాంటి చక్కని స్వరములు! పురుషులు మరియు స్త్రీలు, ఎలాటి చక్కని గుంపు, భార్యలు మరియు భర్తలు; వృద్ధులు, యవ్వనస్థులు, మధ్యవయస్కులు, ఒక్కటిగా ఇక్కడ కూర్చొన్నారు.” నేననుకొన్నాను, “మంచిది, వారు దానిని ప్రెస్ కాట్ లో కలిగియుంటే బాగుండేది, వారు చిన్న రేడియో ప్రసారము అలా అక్కడ చేసియుంటే బాగుండేది.” అప్పుడు, మీరు చూడండి, ఈ యవ్వనస్థులు ఖచ్చితముగా దానిని చేయుటకు దేవుడు పిలువలేదు. చూడండి? చూడండి? వధువు బయటకు పిలువబడియున్నది, చూడండి, బయటకు పిలువబడుట, ఇప్పుడు నా పని బయటకు పిలుచుటయే. మరియు ఇప్పుడు ఇలాంటి కార్యములు, నిన్ను నీవు అన్యదేశములలో ఒక వలస వాసులుగా మిమ్ములను మీరు ప్రోగుచేసుకొన్నప్పుడు మిమ్ములను మీరు పట్టుకొని యుండండి, పక్షిరాజు తన పిల్లలను గమనించునట్లుగా ప్రతిరోజు ఒక్కొక్కరిని గమనిస్తూ, మీ పిల్లలను పెంచండి, అప్పుడు...మీరు ఏదైనా పొరపాటును చూసినట్లైతే. అప్పుడు ఆ వ్యక్తిని ప్రక్కకు పిలిచి దాని మీద ప్రార్థించండి, అలాంటి కార్యములు. దానిని కల్తీలేనిదిగా, పరిశుద్ధముగా యుంచండి, అప్పుడు పరిశుద్ధాత్ముడు వెనుక వస్తాడు.

23 దేవుడు ఆరాధించబడుటకు ఇష్టపడుచున్నాడు. మరియు ఆయనను నీవు ఆరాధించినపుడు, అది మనము ఒక పాట పాడిన రీతిగా కాదు, గాని ఆత్మలో ఆరాధిస్తూ పాట పాడటం, మీరు చూడండి పిమ్మట, పరిశుద్ధాత్మ వెనుకకు దూకుతుంది.

24 ఒక గొప్ప బలమైన యవ్వనస్థుని నేను చూసాను, ఆ దినమున గూర్చి తలంచినపుడు, ఆ గుంపు అక్కడ కూర్చొని యున్నారు, యవ్వన బాలురు, వారియొక్క భార్యలు ఇక్కడ కూర్చొని పెద్ద, కరుకైనవారు ఇక్కడ కూర్చొని చిన్న బిడ్డలవలె ఏడ్చారు.

25 ఎందుకు, ఈ రోజు చూడండి, వారు వీధులలో వ్యభిచారములో, లోకము యొక్క మురికి పనులలో జీవిస్తున్నారు,

26 మీరు విడిగా వచ్చి, ఇలా కూడుకొనుటకు తలంచినపుడు, కీర్తనాకారుడు చెప్పినట్లుగా, “సహోదరులు ఐక్యత కలిగి నివశించుట ఎంత మేలు ఎంత మనోహరము! అది తల మీద పోయబడి అహరోను గడ్డము మీదుగా కారి అతని అంగీల అంచువరకూ దిగజారిన పరిమళ తైలము వలెనుండెను.” అదే,

ఆ అభిషేక తైలము...ఆ అభిషేక తైలము, ఏమిచేస్తుందో మీకు తెలుసు, దేవుని సన్నిధిలోనికి వెళ్ళుటకు అది అతనిని భద్రపరచినది. చూడండి, దేవుని యొక్క సన్నిధిలోనికి వెళ్ళుటకు ముందు, ఆ నూనెతో అతడు అభిషేకించ బడవలసియున్నది మరియు సహోదరులు ఐక్యతగా నివసించగలిగినపుడు, అది ఆ పరిమళ తైలము వలెయున్నది, అప్పుడు మనము ప్రభువు సన్నిధిలో ప్రవేశించినపుడు, సహోదరులు ఐక్యతగా కూడియుండు ఆ అభిషేకము, అదే నూనె, "పరిశుద్ధాత్మకు" ప్రాతినిధ్యము వహిస్తుంది.

27 వాక్యమును చదువుటకు ప్రవేశించక ముందు, మనము ప్రార్థన చేద్దామా.

28 పరలోకపు తండ్రీ, మా సోదరుడు ఈ ఉదయమున వ్యక్తపర్చినట్లుగా, ప్రభువు యొక్క గంభీరమైన గుమ్మములలో ప్రవేశించుట, ఇప్పుడు, తండ్రీ, ఇక్కడ ఈ చిన్న గుంపును గూర్చి మేము గ్రహించునదేమనగా, ఇప్పడు నేను ఏమి చెపుతానో, తీర్పు దినమున నేను దానికొరకు లెక్క చెప్పవలసి యున్నది. వారు నీ పిల్లలైయున్నారు, తండ్రీ వారిని ఎడతెగకుండా దీవించుము. సోదరుడు లియో మరియు సోదరుడు జెనెను దీవించుము. సూర్యాస్తమయము వరకు మేము ఈ యాత్రను కొనసాగించుచుండగా, ఈ ప్రజలను నడిపించుటకు, వారు పరిశుద్ధాత్మ ద్వారా నడపబడుదురు గాక. తరువాత, ఓ, దేవుని పరిశుద్ధుత్ముడా, కుమారుని యొద్దకు మమ్మును నడుపుము. ప్రభువా, దానిని దయచేయుము.

29 నీ వాక్యము ద్వారా జీవపు రొట్టెను విరవండి. ఇప్పుడు మేము యుద్ధములో యున్నామని గ్రహిస్తాము. సర్వాంగ కవచపు ముక్కలను మేము బయటయున్న ఈ సైనికుల పై ధరింప చేయుచున్నాము. వారి జీవితములు మిగిలిన ఘడియలలో, వారు దానితోనే పోరాడవలసియున్నది. శత్రువు ఎప్పుడు వారి మీదకు వచ్చినా, వారు కవచము ద్వారా ఎక్కడ భద్ర పర్చబడాలో, ప్రతిముక్క ఎక్కడకు చెందునో, అక్కడకు నీవు దానిని చక్కగా అమర్చమని ప్రభువా, నేను ప్రార్థనచేస్తాను. ప్రభువా, దానిని దయచేయుము. యేసు క్రీస్తు నామములో మేము ప్రార్థిస్తున్నాము ఆమేన్.

30 ఇప్పుడు, నేను చాలా నెమ్మదిగా మాట్లాడతాను, ఏలయనగా నేను ఒక తర్ఫీదు పొందిన సేవకుడను కాదు. ఇక్కడ చురుకైన, తెలివిగల, జ్ఞానవంతులైన ప్రజలున్నారు, మరియు వారు దానిని ప్రక్కను పెట్టి, తమ్మును తాము దీనత్వములో విసిరి వేసికొనుటకు ఇక్కడకు వచ్చియున్నారు. గొప్ప పౌలు, అపొస్తలుడు, అతడు చెప్పినపుడు అతని మాటలను గూర్చి నేను ఆలోచిస్తాను, "మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారము చేసికొనక, దేవుని శక్తిని ఆధారము చేసికొని యుండవలెనని, మనుష్యుని లాలన మాటలతో మీ మధ్యకు రాక, పరిశుద్ధాత్మ శక్తితో మీ యొద్దకు వచ్చితిని." చూడండి, ఆయన ఎరిగియున్న గొప్ప సంగతులను ఆయన ఒక ప్రక్కన పెట్టవలసి వచ్చెను, ఇక్కడ యున్న మనుష్యులు వలె, సోదరుడు హగ్గీ మరియు సహోదరి వారు సువార్త పొలములో యున్న ఉపదేశకులు, ఇక్కడ యున్న వారు మీలో అనేకమంది తెలివైనవారు, చురుకైనవారు; నేను ఎంతో చిన్నవాడిగా ఏ మాత్రమూ విద్యలేని వాడిగా మీముందు, ఈ ఉదయమున భావించుచు నిలబడుచున్నాను. అప్పుడు, ఆ విధముగా, ప్రజలైన మిమ్ములను చూచుట, ఆ కార్యములకు మిమ్ములను మీరు తగ్గించుకొని, దానిని ప్రక్కకు పెట్టి, కనీసము అతనికి ఆ, ఆ లు రాని వ్యక్తి యొక్క మాటలు వినుటకు మీరు ఇక్కడ కూర్చొని యున్నారు, అది మీ నుండి గొప్ప ప్రజలను తయారు చేస్తుంది. అది

తమ భుజములను బయటకు చాపి నడుచువారు కాదు...కాని తన్ను తాను తగ్గించుకొనువాడే.

31 మనిషి యొక్క గుణశీలము చేతిమీద కండరముల ద్వారా, లేక చేతులు బిగువును బట్టి కొలవబడదు గాని, అతని ప్యాంటు మోకాలు మీద యున్న డోలును బట్టియే, అతడు ప్రార్థించియున్నాడు. అదే ఒక మనిషిని తయారు చేస్తుంది.

32 ఈ ఉదయమున బైబిలులో నుండి నేను కొంత చదువగోరుచున్నాను. మరియు వాక్యమంటే నాకు ఇష్టము. మీకు ఇష్టము లేదా? [సంఘము "ఆమేన్," చెప్పారు——ఎడి.] ఇప్పుడు మనము ప్రభువును ఆరాధించియున్నాము, ఆయనను ఆరాధిస్తూ కొనసాగుదాము. మనము ఎక్కడ నిలబడియున్నామో కనుగొనుటకు, రెండంచులుగల ఖడ్గము మన గుండా కదులుచుండగా, ఇప్పుడు మనము ఆయనను ఆరాధిద్దాము.

33 నేను నిలిచియుంటాను, ఏలయనగా ఈ ఒక్క స్థలములోనే, నేను ఈ ఉదయమున మీకు బోధించాలనుకొంటాను. అప్పుడు, నిజముగా, సోదరుడు లియో మరియు జెనె, వారందరూ దానిమీద పనిచేస్తారు, మనము వెళ్లి పోయినపుడు, నేను వినియున్నట్లుగా అతడు ఆ ముఖ్య విషయాలను బయటకు తెస్తాడు, ఈ ఉదయమున ఎంతో దయగా అతని వర్తమానములో దానిని ఉదహరించాడు. అతడు దానిని పట్టుకొంటాడు. అయితే వేదిక మీద నుండి ఈ రీతిగా నీవు చెప్పలేవు లేక టేపులమీద, చూడండి, చక్కగా కూర్చొని దానిని వినండి. మరలా మరలా తిరిగి చదువుతూ యుండండి. అది గ్రహించుట కష్టము. అనేకమంది దానిని తప్పుగా అర్థము చేసికొన్నారు! మీకు తెలుసా, చిన్న మంద, మనుషులందరి మధ్యలో ఆలాగునేయున్నది? అది ఎల్లప్పుడు ఆలాగునే యుండియున్నది.

34 వారు మన ప్రభువైన రక్షకుడైన యేసుక్రీస్తునే అర్థము చేసికొనలేక పోయినపుడు (ఆయన అపొస్తలులు సహితము, చూడండి?). అలాగైతే ఈ దినమున వారు దానిని అర్థము చేసికొంటారని ఎలా మనము ఆశిస్తాము. మీరు చూసారా. ఆయన అన్నాడు, మీకు తెలుసా, ఎంతో తిన్నగా విషయములను ఆయన చెపుతాడు, మరియు ఆయన వాటిని వివరించడు. ఆయన కేవలము వాటిని చెపుతాడు. ఉదాహరణకు ఆయనన్నాడు, "మీరు మనుష్యకుమారుని శరీరము తిని ఆయన రక్తము త్రాగితేనేగాని, జీవము గల వారు కారు".

35 ఇప్పుడు ఆయన ఆ దినమున, ఆ సమాజములో మాట్లాడుచున్నపుడు, ఒక వైద్యుడు గాని, ఒక నర్సు గాని అక్కడ దగ్గరగా నిలబడియుంటే ఏమి జరిగేది? బాగుంది, వారన్నారు, "ఈ మనిషి ఒక నరమాంస భక్షకుడు, చూడండి, ఆయన రక్తమును త్రాగమనుచున్నాడు." చూడండి, ఆయన దానిని ఎన్నడు వివరించలేదు. ఆయన కేవలము దానిని చెప్పాడు. కాని తరువాత, పౌలు వెనుక వచ్చి దానిని బయటకు వివరించాడు, అది ఎలా ప్రభు రాత్రి భోజనమును తీసుకొనుటగాయున్నదో, "ఆయన శరీరమును తిని ఆయన రక్తము త్రాగుట." ఆయన కేవలము ఆ విషయములను చెప్పియున్నాడు.

36 చివరగా, ఆఖరుగా, ఒక దినమున అపొస్తలులు, ఆయన పునరుత్థానము తరువాత, ఆయన భుజము మీద ఆనుకొను వ్యక్తి ఒకరున్నారు, ఆయనను

ప్రేమించిన యోహాను. అతడు ఒక పడుచువాడు. ఆయనన్నాడు, “నేను వచ్చువరకు ఈ మనిషి నిలిచి యుంటే మీకు ఏమిటి?” అక్కడ యేసు తిరిగి వచ్చు వరకు, యోహాను చనిపోడని ఒక సామెత బయలు వెళ్ళింది. యేసు అలా చెప్పలేదు. ఆయన సరిగ్గా ఏమన్నాడంటే, “అతడు నిలిచియుంటే మీకేమిటి?” అప్పుడు, నిజానికి, వాక్యములు మీరు చదువుతారు, ఎలా దేవుడు--- దానిని ఒక ఉద్దేశ్యముతో చెప్పియున్నాడు. ఇవన్నియు ఒక ఉద్దేశ్యము కొరకై యున్నవి. దేవుడు ఆ యవ్వనస్థుడైన యోహానును తీసికొని, ఎలా ఆత్మ లో పైకి లేపియున్నాడో, ఆపైన రాబోవు యుగమువరకు, అతడు ఆయన రాకడను చూసాడు. చూడండి, ఆయనన్నాడు, “అతడు నిలిచియుంటే మీకు ఏమిటి?” అతడు భౌతికముగా బ్రతకలేదు; కాని ఆయన ద్వారా మాట్లాడబడిన మాట, అది ఇప్పుడు మనమున్న యుగమునకు తెచ్చింది, మీరు చూడండి. కాబట్టి అదంతయూ ఏకముగా మేలు కొరకు పనిచేస్తుంది.

37 రోమా పత్రికలో, మనకు బాగా పరిచయమైన అధ్యాయము, నేను కొన్ని వచనములను తీసుకొనగోరుచున్నాను, దరిదాపుగా మొదటి రెండు లేక మూడు వచనములు, నేననుకొంటాను, రెండు వచనములు, చదువుదాము. పరిశుద్ధాత్మ యొక్క సహాయము ద్వారా, నేను ఎరిగిన శ్రేష్టమైన రీతిలో, దానిని వివరించుటకు ప్రయత్నము చేస్తాను. రోమా 12వ అధ్యాయము.

> *కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బ్రతిమాలు కొనుచున్నాను, ఇట్టిసేవ మీకు యుక్తమైనది.*

38 ఈ ఉదయమున. ఈ చిన్న గుంపుకు ఏమి చేసియున్నావో, అది ఎంతో చక్కగాయున్నదని నేను తలంచాను. ఇప్పుడు “మరియు”, *మరియు* అనుమాట సంయోగ పదమైయున్నదని నేను గ్రహిస్తాను.

> *మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతన మగుటవలన రూపాంతరము పొందుడి.*

39 అదే మనమందరము చేయవలసియున్న పని, అదేమనగా, “మీరు ఈ లోక మర్యాదను *అనుసరింపక*, అనుకూలమును పరిపూర్ణమైయున్న దేవుని చిత్తమును, చేయుటకు, మీ మనస్సు మారి నూతనమగుట వలన *రూపాంతరము* చెందవలెను.” మనము యున్నట్లుగా రక్షింపబడి యున్నాము, మనము కలిగియున్నట్లుగా పరిశుద్ధాత్మను కలిగియున్నాము; ఇప్పుడు క్రీస్తు యేసులో యున్న మనస్సు, మనలో యుండవలెను, సహజమైన జీవిత కార్యముల నుండి రూపాంతరము చెంది, దేవుని యొక్క ఆత్మద్వారా, ఆయన వాక్యము ద్వారా, రూపాంతరము పొంది, దేవుని యొక్క పరిపూర్ణ చిత్తమును చేయుటకు లోనికి తేబడవలెను.

ఇప్పుడు నా అంశమేమనగా: *రూపాంతపరచు శక్తి.*

40 నా బైబిలును ఇక్కడ విడవ వచ్చును. ఇప్పుడు, వీరి వలె నేను యవ్వనస్థుడుగా యున్నప్పుడు, ఎన్నో సంవత్సరాలు క్రితము, నేను ఇలా కూర్చొని లేఖనములను ఇలా చదువవలసి వచ్చేది కాదు. కాని నేను వృద్ధుడనగుచున్నందున, నేను ఒక చిన్న పుస్తకము మోసేవాడిని. నాకు ఏదైనా దొరికినపుడు, ఆ లేఖనమును నేను క్రింద వ్రాసుకొంటాను. ఇది వరకు, ఆ వరుస లేఖనములు నా మనసులో యుండేవి, నేను తిన్నగా క్రిందికి వచ్చేవాడను.

41 కాని, స్నేహితులారా, ఈ ఉదయమున నేను మీ వలె యవ్వనస్థుడను కాను. కాని నేను ఒక వృద్ధుడను, నేను ఎన్నో యుద్ధములగుండా వెళ్లియున్నాను, చూడండి; మరియు ఆ కఠినమైన యుద్ధముల గుండా వెళ్ళుట ద్వారా, ఈ ఉదయమున నీవు ఎక్కడ యున్నావో అక్కడకు నిన్ను తెస్తుంది. చూడండి? కాబట్టి నిశ్చయముగా మీరు దానిని గ్రహిస్తారని నా నమ్మకము. "చూడండి, ఇది అదేనని చెప్పుటకు," నా జీవితము ఒక ద్వారమును తెరుచుటకు, దేవుడు దాని గుండా నన్ను యుంచి యున్నాడు. అప్పుడు మీరందరూ ఆ మార్గము మీద పరుగెత్తుతారు. కాని నాకు ముందు, వెళ్ళుటకు మరొకరు మార్గమును తెరచియున్నారు, చూడండి? మనము ఒకరము మరొకరి కొరకు మార్గమును తెరుస్తాము. కొద్ది సమయము, మీరు చూస్తుండగా, ఒక వృద్ధ సైనికుడు వృద్ధుడగుచున్నాడు, అతడు తన మీద అంతటా ముద్రలు కలిగియున్నాడు, మరియు పౌలు ఒకసారి చెప్పియున్నట్లుగా, "నేను నా దేహములో యేసు క్రీస్తు ముద్రలను కలిగి యున్నాను." మీరు చూడండి? ఎలా తిమోతీ ఆ ముద్రలను గౌరవముగా చూసాడో, నేను ఊహిస్తాను, యవ్వన తిమోతిని అతడు అప్పగించినపుడు.

42 ఇప్పుడు, "రూపాంతరము." నేను పబ్లిక్ సర్వీస్ కంపెనీలో పనిచేసియున్నాను, అక్కడ వారు రూపాంతరము చేయుటకు ట్రాన్స్ ఫార్మర్స్ ను కలిగియున్నారు. ఇప్పుడు, ఆ మాట భావము, దానికై అది...రూపాంతరము చెందుట, అనగా భావము, "ఏదో మార్పు చెందియున్నది, అది ఒక దాని నుండి మరొకటిగా మార్పు చెందియున్నది."

43 ఒక నలబై ఐదు నిమిషములు, లేక ఒక గంట రూపాంతరము చెందుటను గూర్చి—నేను అంశమును తీసుకొంటాను. ఎంతో వింతగాయున్న దానిని నేను ఇక్కడ చెప్పవచ్చు. ఇప్పుడే సోదరుడు లియో చెప్పినట్లుగా, "దానిని తీసుకొని, కొంచెము సమయము దానిని చదవండి" చూడండి, కొంచెము దానిని గూర్చి ఆలోచించండి.

44 రూపాంతరము చెందుట అనగా, "మరొకటిగా మార్పుచెందుట."

45 ఒక తోక కప్పవలె, అది ఒక తోక కప్పనుండి ఒక కప్పగా రూపాంతరము చెందుతుంది. చూడండి, ఒకప్పుడు, అది ఒక జెల్ల వలె కనపడింది, దానికి ఒక తల, ఒక తోక మరియు సమస్తమూ, ఒక జెల్ల వలే కనబడుతుంది. తరువాత, కొద్దికాలము తరువాత, అది దాని తోకను కోల్పోయి, ఒక జాతి నుండి మరొక జాతి లోనికి రూపాంతరము చెందియున్నది.

46 దానినతడు చెప్పినప్పుడు, పౌలు తప్పక దానినే మనసులో కలిగియుంటాడని నేనను కొంటాను, "నూతన మగుట ద్వారా రూపాంతరము చెందుడి."

దానిని చూద్దాం, దానిని సరిగ్గా చెప్పనివ్వండి. "అనుసరింపక," మీకు తెలుసు అనుసరింపక అంటే ఏంటో.

*...ఈ లోకమును అనసరింపక: మీ మనస్సుమారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి...*

47 "మీ మనస్సు మారి నూతనమగుట." ప్రశస్తమైనవిగా ఒకప్పుడు మీరు తలంచుకునే విషయాలను, ప్రక్కన పెట్టి మరియు ఏదో ఒక దానిలోనికి రూపాంతరం పొందండి; ఒకానొకప్పుడు నువ్వు ఏమైయున్నావో, ఇప్పుడు ఏమైయున్నావో. చూచారా?

*...మీ మనస్సు మారి నూతనమగుట వలన, ఉత్తమమును, పరిపూర్ణమును, అనుకూలము నై యున్న దేవుని చిత్తము ఏదో పరీక్షించి...తెలుసు కొనుట.*

48 ఓ, దానిని ఎలా చేయాలో దానినే మనము ఎరగవలసి యున్నాము. చూడండి? మనమిక్కడ యున్నాము, మనము ఆయనను ప్రేమిస్తాము; ఆయన మనలను రక్షించాడు. మనము ఈ ఉదయమున కొంచెము పైకి లేపబడుటకు, మనము ఒక చిన్న అడుగు వేయుటకు ప్రయత్నించు చున్నాము. కొన్నిసార్లు మనము పట్టుకొనియున్న కొన్నిటిని, మనము తాకవలసి యున్నాము... చివరివరకు ఏమి బయటకు వస్తుందో మనము చూడాలి.

49 ఇప్పుడు ఆదికాండము 1వ అధ్యాయము, "దేవుని యొక్క ఆత్మ జలముల పై అల్లాడు చుండెను." అది జలములు అని మనము గ్రహిస్తాము...బైబిలు చెప్పింది, "ఆదియందు ఆ వెనుక," "ప్రపంచము నిరాకారముగాను శూన్యముగాను ఉండెను." అక్కడ గలిబిలిగాయున్న చీకటి తప్ప మరేమియు లేదు. అది ఎలా తప్పక భయోత్పాతముగా యుండియున్నదో. అదిగో అంతా చీకటి తప్ప ఏమియు లేదు, వెలుగు లేదు ఏమియు లేదు, నీళ్ళు నురగలు కక్కు తున్నాయి, మరియు ఆ తిరుగులాడు చుక్క కక్ష్యల గుండా బయట ఎక్కడో ఊగులాడుచు తిరుగుతుంది. ఒక భీకరమైన తప్పక తప్పిపోయిన, ఒక పదార్థము వలె, దాని దారిని తిరిగి కనుగొనలేకపోయింది.

50 అలాగే మనము మారాము, దారి తప్పి తిరుగు చుక్కలుగా, దేవునికి దూరముగా, దేవుడు లేకుండా, నిరీక్షణ లేని వారముగా; ఏమి లేకుండా చీకటిలో తప్పిపోయి నురగలు కక్కుచు, ఎటు వెళ్ళుచున్నామో ఎరుగని వారమైనాము.

51 దేవుడు గలిబిలిగాయున్న ఆ చీకటిని తీసుకొని, ఆయన వాక్యము ద్వారా ఒక ఏదెను తోటగా ఆయన దానిని రూపాంతరము చేసియున్నాడు, చూడండి. ఆలాగునే మనము దేవుని వాక్యము ద్వారా రూపాంతరము చెందుతాము. "వెలుగు కలుగునుగాక," అని దేవుడు చెప్పినప్పుడు, ఆ సృష్టి మొత్తము సూర్యుని చుట్టూ చేరి, సూర్యుని చుట్టూ తిరుగుట ప్రారంభమైంది, మరియు ఏదెను తోటగా మారింది, ఏలయనగా అది దేవుని వాక్యమునకు లోబడింది. అది దేవుని యొక్క పరిపూర్ణ చిత్తమును చేసింది, ఏలయనగా అది గలిబిలినుండి దేవుని వాక్యము ద్వారా ఒక ఏదెను తోటగా రూపాంతరము చెందింది.

52 ఇప్పుడు దాని కొరకే మనము ఇక్కడున్నాము. మార్గమంతటి గుండా అదే నా వర్తమానమైయున్నది, అదే దేవుని వాక్యము. ఏ ఇతర కార్యములు సంభవించినను

లెక్క లేకుండా, మనము దేవుని వాక్యమును పట్టుకొనియుండాలి. ఎల్లప్పుడూ ఆ వాక్యములో నిలిచియుండండి. నీ ఉద్దేశ్యములు మరియు లక్ష్యములు దేవుని వాక్య ప్రకారముగా యున్నవో లేవో ఎల్లప్పుడు పరీక్షించుకొమ్ము. అది ఆలాగు లేనియెడల, దానిని ఒంటరిగా విడిచిపెట్టుము. చూడండి? కాని అది వాక్యముతో యున్నట్లయితే, దేవుని యొక్క వాక్యముతో వరుసగా యున్నట్లైతే, అప్పుడు దానిని పట్టుకొని యుండుము.

53 ఇప్పుడు దేవుడు కొన్నిసార్లు---ఈ ఉదయమున ఇక్కడయున్న మీ చిన్న గుంపువలె. ఆయన రాత్రికి రాత్రే దానిని సంభవించునట్లు చేయడు ఆయన దానిని జరగనిస్తాడు, తొందరపడేది మనమే, దేవుడు ఎన్నడూ తొందరపడడు. ఆయన దానిని కేవలము చెపుతాడు, అది ఆలాగునే యుండబోవుచున్నది. ఏలయనగా, ఆయన ఏదైనా చెప్పినపుడు, అది తప్పక ఆలాగున యుండవలసియున్నది. అది ఏలయనగా ఆయన ఏదైనా చెప్పినప్పుడు అది ఆలాగునే తప్పక ఉండబోవు చున్నది! ఆయన, దాని సమయము దానిని తీసుకోనిస్తాడు.

54 హెబ్రీ పిల్లలు, లేఖనము యొక్క ప్రఖ్యాతిగాంచిన గుణశీలముగలవారు, దేవుని వాక్యమే సత్య మైయున్నదని దానిమీద నిలబడ్డారు, వారన్నారు, "మా దేవుడు ఈ మండుచున్న అగ్ని గుండము నుండి విడిపించుటకు సమర్థుడు. అయినను, చూడు, మేము ఈ ప్రతిమకు నమస్కారము చేయము, ఏలయనగా అది దేవుని యొక్క వాక్యమునకు వ్యతిరేకముగా వున్నది, చూశారా. ఆయన మమ్ములను చంపినప్పటికి, ఆయన మరల మమ్మును బ్రతికిస్తాడు, మీరు చూడండి." అది చూడండి, వారు---ఆ గొప్ప అగ్ని గుండము యొక్క అంచువరకూ, ఆయనవారిని తిన్నగా నడవనిచ్చి, దానిలోనికి పడనిచ్చాడు, ఆయన వారిని కనీసము గమనించనట్లు, ఆయన కనీసము వారిని లక్ష్యము చేయనట్లుగా ముందు కనపడింది. కాని, ఇంకను ఆయన వారిని గమనించుచునే యున్నాడు ఆయన ఎల్లప్పుడు దానికొరకు ఎదురు చూస్తున్నాడు.

55 ఇప్పుడు దేవుడన్నాడు, "వెలుగు కలుగును గాక." ఈ ఏదెనును ఉనికిలోనికి తెచ్చుటకు, అది ఆరువేల సంవత్సరములు తీసుకొన్నది, మరియు మనము లేఖనము లో ఇలా నేర్పించబడ్డాము, "ఏలయనగా భూమి మీద ఒక వెయ్యి సంవత్సరములు, దేవునితో ఒక దినముగా యున్నది." కాబట్టి ఈ భూమిని చేయుటకు ఆరువేల సంవత్సరములు పట్టింది, దానిని ఒక ఏదెనుగా తెచ్చుటకు. కాని, మీరు చూడండి, అది దేవుడై యున్నాడు, జ్ఞానమంతటికి గొప్ప యజమానుడై యున్నాడు, మరియు ఆయన ఏమి చేయాలనుకున్నాడో, ఆయన దానిని మనస్సులో కలిగియున్నాడు.

56 అది ఒక మనిషి తయారుచేసిన ట్రైలర్ వలే యున్నది---సోదరులైన మీరు ఈ పార్కును తయారు చేయుటకు నమూనా గీసినపుడు, మీరు దానిని ఎలా తయారు చేస్తారో గదా, అది మనసులో యుంటుంది, మీరు ఆ దర్శనము ప్రకారము బయటకు పనిచేస్తూ యుంటారు.

57 ఆ మార్గములోనే దేవుడు ప్రపంచము గురించి చేసాడు. ఆయన పనిచేశాడు; అది ఆయన మనస్సులో యున్నది. మీరు గమనించినట్లైతే, ఎల్లవేళలా ఆయన తన జ్ఞానము ద్వారా గొప్ప దానిని, ఇంకా గొప్ప దానిని తయారు చేస్తున్నాడు, అది

పరిణామమువలె వస్తుంది. కాని మీరు చూడండి, దానంతటి పైగా ఆయనున్నాడు, మరియు దానిని దానికై అది పై వరకు పుట్టించునట్లు చేశాడు, మీరు చూడండి. సమస్తమును ఆయన భూమి మీదకు తెస్తున్నాడు, వృక్ష జీవము, చేపలు, పక్షులు, జంతువులు మరియు సమస్తమూ; మరియు అప్పుడు తన సొంత పోలికలో మనుషుని చేసి, అక్కడ ఆగియున్నాడు, చూడండి, ఆయనకోరినట్లుగా పైకి, అది ఆయన యొక్క పరిపూర్ణత వరకు.

58 ఈ ట్రైలర్ ను నీవు ఆ విధముగానే ప్రారంభిస్తావు. నీవు దాని యొక్క చట్రమును క్రిందయుంచుతావు. "నీవు ఏమి చేయుచున్నావు?" ఈ మూల నుండి మొదట రాళ్లన్నింటిని నీవు కదిలించినట్లుగా అదియున్నది. "నీవు ఏమిచేయు చున్నావు?" చూడు, ఇప్పుడున్నట్లుగా అది కనపడదు. అది ఒక చిన్న ఏదెను వలె కనబడుతుంది, ఏలయనగా ఏమి చేయాలో అది నీ మనస్సులో యుంది, మరియు నీవు ముందుకు పని చేస్తున్నావు.

59 మనమును మన మనసులు మారుట ద్వారా మనము రూపాంతరము చెందవలసియున్నది. చూడు, ఇప్పుడు మనము భూమి మీద కలిగియున్నది కాదు, మనము భూమి మీద ఎదురుచూడబోయేది కాదు, కాని రాబోవు ప్రపంచమునకు మనము వస్తున్నాము. మన మనసు నూతనమగుట వలన రూపాంతరము చెందుట!

60 ఇప్పుడు, దేవుడు దీనిని తయారు చేయుటకు ఆరు వేల సంవత్సరములు తీసుకున్నాడని ఆదికాండము 1లో మనము చూస్తాము. ఇంకను దేవుడు ఒక ఉద్దేశ్యమును నెరవేర్చుటను కోరుకున్నట్లుగా, ఇప్పుడు మనము దానిని చూస్తాము.

61 కాబట్టి ఆ వెనుక అనేకమంది ఆదికాండము 1వ అధ్యాయము, 2వ అధ్యాయము 3వ అధ్యాయము మీద బోధిస్తూ, మరి విశేషముగా, "అది దేవుడు తన్నుతాను తిరిగి చెప్పుకొనుచున్నట్లుగా కనపడుతుంది. లేక ఆయనన్నాడు, ఆయన ముందుకు వెళ్ళి మరియు ఆయన చేసిన కార్యములన్నియు చెప్పెను. ఓ, ఆయన ఎలా...'వెలుగు ఉండును గాక, మరియు అక్కడ ఇది ఉండును గాక, మరియు అక్కడకు అది బయటకి వచ్చును గాక,' మరియు ఒక్కటి కూడ అక్కడ లేనప్పుడే," అప్పుడు ఏమియు లేదు. అక్కడ వెలుగులేదు, ఆ పాత ప్రపంచము ఇంకను అక్కడ చీకటిలో తేలియాడుచున్నది. కాని, చూడండి, ఆయన, ఆయన యొక్క వాక్యమును మాట్లాడియున్నాడు, తరువాత అప్పుడే ఆయన మాట్లాడుచున్నాడు.

62 ఇప్పుడు ఆదికాండము 1వ అధ్యాయము లో, ఆయన అన్నాడు, "దేవుడు తన స్వరూప ముందు నరుని సృజించెను; దేవుని స్వరూప మందు వానిని సృజించెను; స్త్రీని గాను పురుషుని గాను వారిని సృజించెను" చూడండి, ఆయన మనిషిని తయారు చేయుచుండెను ఆయన కేవలము మాటను పలికియున్నాడు. తరువాత మనము కనుగొంటాము, అతని అనేక దినములు గతించిన తరువాత, బహుశ వందల, వందల సంవత్సరాలు కావచ్చు, ఇంకను నేలను సేద్యపరుచుటకు నరుడు లేడు, నేలను సేద్యము చేయుటకు ఎవరును లేరు, కాబట్టి అప్పుడు దేవుడు నేల మంటి నుండి నరుని సృజించాడు. చూడండి. ఆయన మాటను పలికియున్నాడు. అప్పుడు వాక్యము నెరవేరవలసిన యున్నది.

63 ఇప్పుడు, "వెలుగు కలుగునుగాక," అని ఆయన చెప్పినప్పుడు, బహుశ అక్కడ వందల సంవత్సరములు జరిగియుండవచ్చు. బహుశ ఎనిమిది వందల సంవత్సరములు కావచ్చు, అక్కడ వెలుగు యుండుటకు ముందు, కాని అది నెరవేరింది, కారణము దేవుడు ఆ రీతిగా చెప్పాడు.

64 మరియు దేవుడు ఒక సంఘమును కలిగియుండబోవుచున్నాడు, మనము ఎన్ని చీకటి యుగముల గుండా వెళ్ళినా, మరి అది ఏమైయున్నప్పటికి నేను లెక్క చేయను. ఆయన మచ్చ, ముడత లేని సంఘమును కలిగియుండ బోవుచున్నాడు, మనము దానిలో భాగమైనా లేక కాకపోయినా, ఎందుకంటే అది సంభవించబోవుచున్నది అని ఆయన ఇదివరకే చెప్పియున్నాడు. అది అక్కడ ఉండబోవు చున్నది.

65 అది వృక్షజీవముగా రూపాంతరము చెందాలని, ఆయన ముందు ఉంచిన ప్రతిజీవమును ఆజ్ఞాపించాడు. ఆయన ఈ మాటలు ఇలా చెప్పాడు, "అక్కడ ఈత చెట్టు ఉండునుగాక, అక్కడ సిందూర వృక్షము ఉండునుగాక. అక్కడ ఒక దేవదారు చెట్టు యుండునుగాక."

66 మనము జీవిస్తున్న టుసాన్ లో. ఆ అరణ్యములో చూడండి. అక్కడ నాగజెముడు, బ్రహ్మజెముడు, అన్ని రకముల రక్కసి చెట్లున్నవి. అక్కడ నుండి ముప్పయి నిమిషములు పైకి ప్రయానము చేస్తే, పర్వత శిఖరము మీద షర్మోన్ దేవదారు చెట్లు యున్నవి. ఇప్పుడు, ఈ నాగజెముడు అక్కడ పెరగదు, ఆలాగునే షర్మోన్ దేవదారు చెట్టును అక్కడ పెరగదు. ఇప్పుడు ఆ విత్తనములు నాటిన జ్ఞానము ఎక్కడ యున్నది? చూడండి, అది ఎక్కడ నుండో రావలసి యున్నది. అది దేవుని యొక్క వాక్యమై యున్నది "అది అక్కడ యుండునుగాక" మరియు అది అక్కడ యున్నది.

67 ఇప్పుడు, మనము కనుగొనేదేమంటే ఇదంతయూ (ఆయన దానిని తయారు చేసిన తరువాత, దాని జాతి లోనికి, జిఅవములోనికి రూపాంతరము చేసిన తరువాత, అదంతయు దేవుని యొక్క వాక్యము ద్వారా అక్కడ, సృష్టి కర్త ద్వారా అక్కడ ఉంచబడియున్నది), మనము కనుగొనేది ఏమంటే, అదంతయూ, ఏదెను తోటగా పిలువబడు, ప్రధాన కార్యాలయములో రూపుదిద్దు కొన్నది; మరియు దేవుడు ఆయన కుమారుని మరియు ఆయన కుమారుని భార్యను, దానంతటి మీద యుంచి యున్నాడు. చూడండి? ఈ గొప్ప సృష్టి చూడండి, ఆయన దానికి ఒక కారణమును కలిగియున్నాడు. ఆయన సమస్తమును ఎంతో చక్కగా తయారు చేసాడు. ఆయన పుష్పములను, పక్షులను వాటి జీవమును తయారు చేసాడు; మరియు అక్కడ మరణములేదు, పాపము లేదు, దుఃఖము లేదు, వ్యాధిలేదు. మరియు ఈ గొప్ప కార్యమంతయూ ఒక పెద్ద ప్రధాన కార్యాలయము లోనికి రూపు దిద్దు కొన్నది, అదే ఏదెను తోట.

68 ఇక్కడ ఆయన, ఆయన కుమారుని మరియు అతని భార్యను అక్కడ ఉంచాడు. ఇప్పుడు మీరంటారు, "అది అతని భార్యయైయున్నది." అది సంభవించనున్న అతని భార్యయైయున్నది, కాని ఇంకనూ ఎన్నడూ అతని భార్యయైయుండలేదు.

69 లేఖనములో చెప్పబడిన దానిని అక్కడ మనము కనుగొనునది ఏమనగా,

“దావీదు కుమారుడవైన యోసేపు, నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము, ఏలయనగా ఆమె పరిశుద్ధాత్మ ద్వారా గర్భము ధరించియున్నది.” చూడండి? ఇప్పుడు ఆమెను చేసుకొనుటకు వాగ్దానము చేసినపుడు, లేక ఆమెను కలిగియుండుటకు; అది అతని భార్యయైయున్నది; కాని ఇంకను ఆమె అతని భార్యయైయుండలేదు, ఇంకను, అతడు ఆమెను భార్యగా ఎరుగలేదు.

70 కాబట్టి ఆ మార్గములోనే అది యున్నది, నేను దానిని చెప్పిన కారణమేమనగా, “దేవుని యొక్క కుమారుడు అతని భార్య.” ఆదాము ఎన్నడు ఒక భార్యగా అతని భార్యను ఎరిగియుండలేదు. సరిగ్గా ఇప్పుడు సంఘము మరియు క్రీస్తువలె.

71 తరువాత ఇప్పుడు అన్ని విశ్రమించినాయి, ఏలయనగా దేవుని మంచి వాక్య విత్తనములన్నియు, ఆయన పలికియున్నవి, దాని యొక్క జాతిని ఉత్పత్తి చేసినవి. భూమి పైకి వచ్చియున్నది, అక్కడ వెలుగు యున్నది. ఆయన సూర్యుని ప్రకాశించమన్నప్పుడు, అక్కడ సూర్యుని వెలుగున్నది. ఎందుకు ఆయన సూర్యుని ప్రకాశింపచేసాడు? అది ఆయన మనసులోయున్నది. చూడండి, సూర్యుడు ప్రకాశించక పోయినట్లైతే, ఆయన ఉనికిలోనికి మాట్లాడియున్న, పుష్పములు ఎదుగవు. అది ఏమైనా సమస్తము దాని ఉద్దేశ్యమును నెరవేర్చునట్లు ఆయన తయారు చేసాడు. ఒక చెట్టు వలె, అది సింధూరమును కాస్తుంది, లేక అది ఆపిల్ ను కాస్తుంది, ఆయన తోటలోని ఫలములను, సమస్తమును తయారు చేశాడు, అది అంతయూ ఆయన యొక్క ఉద్దేశ్యము కొరకే. మరియు ఆయన మాట్లాడియున్నందున, సమస్తమును నెరవేరవలసియుండెను. ఆయన దానిని మాట్లాడిన తరువాత, ఆయన చేయవలసిన ఒకే కార్యము, ఆయన విశ్రాంతి తీసుకొనుటయే. ఏలయనగా ఆయన దానిని మాట్లాడియున్నాడు, మరియు సమస్తమును నెరవేరవలసియుండెను, కారణము ఆయన దానిని మాట్లాడియున్నాడు. అది నెరవేరక ముందు నాకు తెలియదు, అది ఎంతటి వాటి గుండా వెళ్ళవలసి యుండెనో, ఎన్ని వ్యతిరేకతలు మరియు ఏమై యున్నప్పటికి, అయితే అది నెరవేరవలసియుండెను, ఏలయనగా అది నెరవేరుతుందని ఆయన చెప్పియున్నాడు. ఆయన దానిని మాట్లాడియున్నాడు.

72 ఈ చివరి దినములలో ఆయన కలిగియుండబోవు సంఘమును గూర్చి కూడా అది అదే విషయమై యున్నది. ఆయన కలిగియుండబోవు చున్నాడు. “ఈ రాళ్ళవలన ఆయన అబ్రాహామునకు పిల్లలను పుట్టించగలడు” మనము ఆయనను వెంబడించకపోయినట్లైతే, ఆయనను వెంబడించునట్లు మరెవరినో ఆయన తీసుకొంటాడు. చూడండి? ఆయన దానిని కలిగియుండబోవు చున్నాడు, ఏలయనగా ఆయన ఇది వరకే దానిని మాట్లాడియున్నాడు. ఆయన ఏమి చెప్పినా, అది ఆలాగునే యుండవలసియున్నది. అది మారలేదు. అది తప్పక ఆ మార్గములో ముందుకు రావాలి. ఏలయనగా అది ఆలాగు యుంటుందని ఆయన చెప్పాడు.

73 ఆయన దానిని మాట్లాడిన తరువాత, ఈ గొప్ప కార్యామంతయూ నెరవేరుతుందని ఆయన ఎరిగియుండెను. ఇప్పుడు ఆయన విశ్రాంతి తీసుకోగలడు. సమస్తమూ స్వాధీనములో యున్నది. ఆయన వాక్యమే ఆయన విత్తనము, మరియు ఆయన వాక్యము విత్తనమైయున్నది! యేసు దానిని ఆలాగు చెప్పాడు. సమస్తము సరిగ్గా యుంటుంది, ఏలయనగా అది దాని జాతిని పుట్టించాలని, దాని యొక్క జాతిని మాత్రమే రూపాంతరము చేయాలని ఆయన

చెప్పియున్నాడు. ఆయన ఒక "ఈత చెట్టు" అని చెప్పినట్లైతే; ఆయన భావము ఈత చెట్టు మరియు సింధూరపు చెట్టు, రెండుకలిసి అని ఆయన భావముకాదు. ఆయన ఉదేశ్యము ఇక్కడ ఒక *ఈత* చెట్టు వుండాలని, ఇక్కడ *సింధూర* వృక్షము వుండాలని, సమస్తమును దాని దాని స్థానములో అని ఆయన ఉద్దేశ్యమైయున్నది.

74 ఓ, కేవలము మనము వాక్యములో ఏ భాగమైయున్నామో, తెలుసు కొనగలిగినట్లైతే, అది ఏమైయున్నప్పటికి మనము తప్పక మన స్థానమును తీసుకొంటాము.

75 చక్రాల కుర్చీలో ఇక్కడ యున్న ఒక చిన్న సహోదరిని గూర్చి నేను కొంచెము ఆలోచించాను, అప్పుడు మనకు అర్థముకాదు, కాబట్టి దానిని మనము దేవునికి అప్పగిస్తాము. ఆ స్థితిలోనే ఆమె మన మధ్యలో ఒక పుష్పముగా మనోహరముగా యున్నది. చూడండి, మనము పైకి లేచి చుట్టూ తిరుగగలము, ఆమె కూడా అలా చేయాలని ఎదురు చూస్తుంది. కాని ఇంకను ఆమె కూర్చొన్న స్థితిలోనే సంతోషముగా యున్నది. నేను ఎల్లప్పుడు ఆ చిన్న స్త్రీని గమనించుటకు ప్రేరేపించబడతాను, చూడండి, కారణము ఆమె...మనమందరమూ స్వస్థత ను నమ్ముతాము, దానికంటే ఎంతో పైగా, దేవుడు అద్భుతములను చేయుట మనము చూశాము, చూడండి, అది కూడా ఆమెకు తెలుసు, కాని ఆమె తన స్థానమును తీసుకొనుటకు ఇష్టపడుచున్నది.

76 చూడండి, అది ఏమైయున్నప్పటికి, అదే మనకు కావలసియున్నది. మరియు అది దావీదు అన్నాడని నేను నమ్ముతాను, "భక్తి హీనుల గుడారము యొద్ద నివశించుట కంటే నా దేవుని మందిరములో ఒక కాళ్ళు దులుపుకొను పట్టగా యుండగోరుచున్నాను." నీవు చూడు, అది ఏమైనాయున్నప్పటికి లెక్క కాదు, "నా స్థానమును తీసుకొంటాను".

77 కొన్నిసార్లు దేవుడు నిన్ను పిలిచిన స్థానమును తీసుకొనుటకు, ఈ భూమి మీద నీకు ప్రియమైన వాటన్నిటి నుండి నిన్ను నీవు వేరు చేసుకొనవలసియున్నది. నేను ఏమి చెప్పుచున్నానో దాని వరుసల మధ్య మీరు చదువగలరని నాకు నమ్మకముంది. చూడు, కొన్నిసార్లు నీవు కరచాలన చేయు భూమి మీద యున్న అతి ప్రియమైన వ్యక్తి నుండే నీవు వేరు కావలసియున్నది, దేవుడు నిన్ను ఎక్కడకు పిలిచాడో, క్రీస్తులో ఆ స్థానమును తీసుకొనుటకు. చూడండి? కాని దేవుడు ఏమిచేయుచున్నాడు? నీవు మునుపున్న స్థితి నుండి నిన్ను రూపాంతరము చేయుచున్నాడు. బహుశ ఒక కుమారుడు లేక ఒక కుమార్తెను వారెవరైనా, ఒక ప్రియమైన కుటుంబమునుండి వేరుచేసి, ఆయన నిన్ను ఎక్కడో ఉంచుతాడు. ఎందుకంటే అది ఆయన చేయు విధానమైయున్నది, చూడండి, వెల ఎంతయైనప్పటికి లెక్కకాదు దేవుని వాక్యమునకు లోబడుటకు, నీ మనసును నూతన పర్చుచున్నాడు. చూడండి? లేనిచో ఈ కార్యములు రావు...అది దానిని పిలవలేదు...

78 మన విమోచన ఒక చవక పనికాదు, అది దేవుని యొక్క కుమారుడే మన కొరకు చనిపోవలసి యుండెను. చూడండి? విలువైన వస్తువులు గొప్ప వెలకు వస్తాయి.

79 ఈ వర్తమానము తెచ్చుట అది సులువైనది కాదు. చూడండి? కాదు,

అది కాదు. నాకు ప్రియమైన సమస్తమును విడిచి పెట్టవలసి యున్నది, నా సొంత ప్రజలను సహితము, ప్రతి ఒక్కరిని. అయితే దాని యొక్క విలువను మీరు చూడండి, అది దేవుని యొక్క చిత్తమును చేయుటయే. మరియు దానిని చేయుటకు, నాలో యున్నది ఏదో దానిని ఎరిగియున్నది. వారు ఇలా చెప్పేవారు...మంచిది, వారు నిన్ను బయటకు నెట్టి వేయబోవుచున్నారు, నేను ఒక మతి పోయినవాడనని, "యేసు క్రీస్తు నామములో బాప్తిస్మ మిచ్చుచున్నానని, అది సంఘమునకు వ్యతిరేకమైయున్నదని, ఈ కార్యములన్నిటినిబట్టి." వారన్నారు "ఇతను పిచ్చివాడు." కాని మీరు చూడండి, వారు ఏమన్నప్పటికీ లెక్క కాదు, అక్కడ ఏదో జరిగించబడవలసి యున్నది. దేవుడు ఒక మనిషిని తీసుకొని, అతనిని ఆయన చేతిలో అతికించుకొని, "నీవు ఇదిచెయ్యి," అంటాడు, నీవు దానిని చేస్తావు.

80 ఆ దినము యొక్క అతి గొప్ప ఉపదేశకుడైన గమలీయేలు క్రింద బోధింపబడిన పౌలుకు అది ఎంతటి వెలయైయున్నదో. అతడు ఏవి దూషణకరనమైనవి అని భావించాడో, దాని యొద్దకు దిగి వచ్చి, అతడు చేసినది బహు చెడ్డ కార్యము అని తలంచాడు, మరల దాని యొద్దకే తిన్నగా వచ్చి దానిలో పాలుపొందాడు. ఒక వింతైన కార్యము! "దేవుడు ఎలా ఆశ్చర్యకరమైన మార్గములలో, వింతయైన మార్గములలో, వింతగా పనిచేస్తాడు. ఆయన అద్భుతములను నెరవేర్చుతాడు."

81 దేవుడు మాట్లాడినపుడు, ఆయన వాక్యము ఒక విత్తనమై యున్నదని ఆయన ఎరిగియున్నాడు; అది తప్పక దాని యొక్క జాతిని ఉత్పత్తి చేస్తుంది. మానవుడు దానిని చెరపనట్లైతే, అది దాని యొక్క జాతిని మాత్రమే ఉత్పత్తి చేయవలెనని దానికి ఆజ్ఞాపించబడి యున్నది, అది ఎల్లప్పుడూ దానిని చేస్తుంది.

82 కాబట్టి దేవుని యొక్క సంఘము మరియు సమస్తమూ, ఆదిలో యున్నట్లుగానే వేదాంతపండితులు దానిని ఎక్కడో వుంచుటకు లేక ఏదో చేయుటకు, వాక్యమును చెరుపకుండా యున్నట్లైతే అది దాని యొక్క జాతిని ఫలిస్తుంది. దేవుడు దానిని మాట్లాడియున్నాడు, వారు దానిని ఎంత కలుషితము చేసినప్పటికి, దానిని చెరిపినప్పటికి, అది దాని యొక్క జాతిని ఉత్పత్తి చేస్తుంది. దానిని అక్కడ ఆపివేయునది ఏదియును లేదు.

83 నేను మీ మీద కేకలు వేస్తున్నట్లుగా అనిపించుట లేదని నా నమ్మకము [సోదరుడు బ్రాన్హాం మైక్రోఫోనును సరిచేయుచున్నారు—ఎడి.] అది బాగా శబ్దముగా వున్నదా? [సంఘము "లేదు" అని చెప్పింది—ఎడి.]

84 చూడండి, ఇప్పుడు సమస్తము క్రమములో యున్నది. దేవుడు మాట్లాడియున్నాడు, "అది కలుగును గాక, అన్నాడు. ఒక ఏదెను కలుగును గాక. అందమైన పుష్పములు కలుగును గాక. నా సొంత పోలికలో నా సొంత కుమారుడు కలుగును గాక, అతడు ఏదేను లో నిలబడును గాక, అతని భార్య అతని ప్రక్కన నిలబడును గాక." ఓ, ఎంత రమ్యముగా యున్నది, అది ఏమైయుండెనో, ఆయన ఒక తండ్రియైయున్నాడు, కాబట్టి అక్కడ ఆయన సొంత పిల్లల ముందుకు వస్తున్నారు.

85 మీకు గుర్తున్నదా, ఎలా మీ తల్లులు, అది ఎలాగైనా లెక్క కాదు, ఒక మంచి జత

బూట్లు జూనియర్ కు అవసరమైనట్లైతే, భోజనపు బల్లను మితముగా చేసి, అతడు కోరినట్లు దానిని చేసేవారు, చూడండి. అది ఏమైయున్నప్పటికి, మీ పిల్లలకు ఏదైనా చేయుటకొరకు! నాన్న పిల్లల కొరకు ఏదైనా తెచ్చుటకు, మీరు కొంచెము కఠినముగా పనిచేయవలసి వచ్చేది, చూడండి?

86 మంచిది, అది చూపునదేమనగా, ఇక్కడ క్రింద మనము ఒక తండ్రియై యున్నాము. ఆయన ఎంతో మిన్నయైన తండ్రి, చూడండి, ఎంత ఎక్కువగానో! అపొస్తలుడు ఈలాగు చెప్పుటలో ఆశ్చర్యములేదు, "దేవుడు ఆయనను ప్రేమించువారికి ఏమి సిద్ధపరిచాడో, కన్ను చూడ లేదు లేక చెవి వినలేదు, అది మానవ హృదయమునకు గోచరము కాలేదు." ఆయనను ప్రేమించు వారికి ఆయన ఏమి సిద్ధపరిచాడో, దానిని సరియైన విధముగా ఆలోచించుటకు మన మనసు యోగ్యమైనది కాదు, మనము దానిని మనసులో తలంచలేము. చూడండి, అది ఎలా వుంటూందో మనము ఊహించగలము, అది ఎలా యుంటుందో నేను ఆలోచించగలను, కాని నా మనస్సు దానిని చేయలేదు, అది ఎంత గొప్పగా యుంటుందో దానిని ఆలోచించుటకు నాకు సామర్థ్యము లేదు, అది ఎంతో దూరములో యున్నది. పరలోకము ఎలా యుంటుందో, మనము అక్కడకు వెళ్ళినప్పుడు, పాపము లేని వారముగా, యవ్వనస్థులుగా ఎలా మనము యుంటామో మీరు ఊహించగలరా? లేదు---ఓ, ఎలాంటి రమ్యమైన స్థలము! కాని, చూడండి, అది దానికి ఎంతో దూరముగా యున్నది. కాని, చూడండి, అది ఎంత దూరములో యున్నది. చూడండి, "దేవుడు వారి కొరకు ఏమి సిద్ధపరిచాడో, అది కనీసము మానవ హృదయములో ప్రవేశింపలేదు." ఆయన దానిని మాట్లాడి యున్నాడు, అది ఆలాగున ఉండబోవుచున్నది.

87 ఇప్పుడు ఈ చక్కని సెలవైన కార్యమును, అక్కడ కలిగియున్నవాడనై---దానిని ఆ మాటలో చెప్పుట నా భావము, కాదు అది సెలవైన కార్యము, ఒక విధముగా తల్లి, తన బిడ్డరాక మునుపు, వారు దానిని ఒక చిన్న బిడ్డకు సిద్ధము చేయవలసిన పడక అనరా? వారు ఆ చిన్న బూట్లు మరియు సమస్తమును రాబోవుచున్న ఆ చిన్న దేవుడు పంపుచున్న ప్రేమ కానుకను పొందుటకు సిద్ధము చేస్తారు.

88 దానినే దేవుడు, ఆదాము మరియు హవ్వలకు కొరకు చేశాడు. ఆయన ఈ ఏదేనును తయారు చేశాడు. ఆయన దానిని మాట్లాడాడు. అది ఆయన మనస్సులో యున్నది, మరియు ఆయన దానిని చెప్పినపుడు, అప్పుడు అది సంభవిస్తుంది.

89 ఇప్పుడు దానిని మనస్సులో యుంచుకోండి. ఆయన ఏమి చెపుతాడో అది తప్పక సంభవించాలి! చూడండి, ఏదియు దానిని అడ్డగించజాలదు, అది సంభవించకుండా ఏదియు దానిని ఆపలేదు. అక్కడ ఏదియు అది సంభవించకుండా దానిని ఆపలేదు. దేవుడు ఆ రీతిగా చెప్పియున్నాడు, అది దానిని పరిష్కరిస్తుంది! దేవుడు దానిని చెప్పాడు, అది సంభవించబోవుచున్నది.

90 ఇదంతయూ ఆయన మనస్సులో కలిగియున్నాడు, ఆయన అన్నాడు, "అది కలుగును గాక." ఇప్పుడు ఆదికాండము 1వ అధ్యాయములో చూడండి. "ఇక్కడ ఇది కలుగును గాక. అక్కడ అది కలుగును గాక. అది అక్కడ యుండును గాక". ఆయన వాక్యమును విత్తుచున్నాడు. "అది ఇక్కడ యుండాలి, అది ఇక్కడ యుండాలి, అది ఇక్కడ యుండాలి" అది ఆ విధానము లో యుంటుదని ఆయన ఎరిగియున్నాడు, కారణము అది మారలేదు.

91 అలాగైతే, ఇప్పుడు అది మనకు విశ్వాసమునిస్తుంది. మరియు ఆయన ఇక్కడ ఏమి చెప్పాడో, అది ఆలాగునే ఉండబోవుచున్నది. కాబట్టి ఆ విత్తనము మన హృదయములో పడినపుడు దానికి మనము పరుపునేలలుగా మారి, మన హృదయములో యున్నప్పుడు, చూడండి. ఆయన మనలను యుంచిన స్థానములో, ఈ చివరి దినములలో ఈ స్థానమునకు మనము బయటకు ప్రదర్శిద్దాము. చూడండి, "విత్తనము మన హృదయములో పడునుగాక, ప్రభువా. నీ వాక్యము నా హృదయములో పడును గాక". ఏ అవిశ్వాసము అక్కడ యుండనియ్యవద్దు!

92 అబ్రాహాము వలె, అతడు ఒక వృద్ధుడైయుండగా, అది అసాధ్యముగా కనబడినది. "వారు ఎలా దానిని చేయబోవుచున్నారు? ఈ విధముగా అతడు ఎలా యుండబోవుచున్నాడు?" అతడు దానిని ఎన్నడు లెక్కించలేదు. అతడు కేవలము దేవుని యొక్క వాక్యమును స్వీకరించి, దానిని నమ్ముతూ ముందుకు వెళ్ళాడు, మరియు దేవుడు దానిని నెరవేర్చాడు. ఇప్పుడు, ఈ కార్యములన్నిటిని దేవుడు చెప్పాడు, కాగా అది అలా యుంటుందని ఆయన ఎరిగియున్నాడు; మరియు అది దానిని చేసింది, దాని జాతిని ఆయన ముందుకు తెచ్చియున్నాడు.

93 ఇప్పుడు విత్తనము లన్నిటిని సజీవమైన ప్రాణులుగా, అది తప్పక యుండవలసియున్న సృష్టిగా, అప్పుడు ఆయన రూపాంతరము చేసియున్నాడు. అది ఎలాగు యుండవలెనని ఆయన చెప్పాడో, అది సరిగ్గా అలా పైకి వచ్చింది. లేక, ఆయనన్నాడు, "అది ఆలాగు యుండునుగాక" బహుశ వందల, వందల సంవత్సరములు గతించాయి, కాని ఇక్కడ ఒక అందమైన ఏదెనును మనము కనుగొంటాము, మరియు పెద్ద పక్షులు ఎగురుతున్నాయి. ఈ పక్షులు చనిపోవలసిన పనిలేదు. తోడేలు మరియు గొర్రెపిల్ల కలసి మేయుచున్నాయి, సింహము, చిరుతపులి మరియు ఎద్దు. అక్కడ చంపుకొనుటలేదు, మరణము లేదు, దుఃఖము లేదు. ఆదాము మరియు హవ్వ అక్కడ ఏదెను తోటలో నడుచుచున్నారు. ప్రతి విత్తనము ముందుకు ఫలించుచున్నది, అది ఎన్నడు మరొక విధముగా చేయలేదు. అది ఎన్నడు మరి ఏదియు చేయలేదు ఏలయనగా "అది ఆ విధముగా యుండాలని," దేవుడు ఆ రీతిగా చెప్పియున్నాడు, అది ఆ విధముగా యుండవలసియున్నది.

94 ఓ, ఇక్కడ ఎలా నేను ఒక్క క్షణము ఆగాలను కొనుచున్నానో, దానిని చెప్పుటకు, చూడండి, ఇంకనూ దానినే మనము ఎదుర్కొనుచున్నాము, ఆ వాక్యము యొక్క ముగింపు.

95 ఇప్పుడు దేవుడన్నాడు, "అది ఆలాగుయుండునుగాక." మరియు ఇక్కడ అది మొదటగా, పరిపూర్ణముగా, ఖచ్చితముగా పైకి వస్తుంది. ఆ చెట్టు, ఆ చెట్టును మాత్రమే మొలిపించగలదు, ఈ చెట్టు ఈ చెట్టును మాత్రమే ముందుకు తేగలదు. ఆదాము ఒక దేవుని యొక్క కుమారుడు, ఒక దేవుని కుమారునిని మాత్రమే అతడు కనగలడు. చూడండి, నా భావమును మీరు చూశారా? సమస్తమూ దాని దాని జాతి ప్రకారము, "చక్కగా యున్నది, నేను వెళ్లి విశ్రాంతి తీసుకొంటాను" అని దేవుడన్నాడు.

96 మీరు గమనించారా, ఆ సమయము నుండి నిజముగా, దేవుడు కొద్దిమాటలే పలికియున్నాడు? పతనము తరు వాత వాక్యమును తెచ్చుటకు, ఆయన ప్రవక్తలకు

దానిని అప్పగించియున్నాడు, మీరు చూశారా. దేవుడు విశ్రాంతి తీసుకొన్నాడు; ఆయన ఇంకా చేయ వలసినది ఏమియు లేదు. వారు వారి యొక్క హెడ్ క్వార్టర్స్ కు వెళ్లి, తలుపు తట్టి, "తండ్రీ ఇది ఏమైయున్నది?" అని అంటారు. ఆయన వారి ద్వారా వారికి వాక్యమును పంపుతాడు, ఆ కార్యములు చేయుటలో ఆయన ఒక క్రమమును కలిగి యున్నాడు, చూడండి?

97 "అది సరిగ్గా ఆలాగుయుండును గాక..." ప్రతి విత్తనము దాని జాతిని పుట్టించుటలో, సమస్తము ఆ విధముగా యున్నది. ఇప్పుడు సమస్తము దేవుడు ఏమి చేప్పాడో నెరవేర్చుచూ, సమస్తము ఎంతో చక్కగా కనబడి యున్నది, ఇప్పుడు జారుచున్న, ఆ మురికి మోసగాడు ఇక్కడకు వచ్చాడు.

98 ఇప్పుడు అంతయు దానిని గూర్చియే మిమ్ములను హెచ్చరించుటకు నేను ప్రయత్నము చేయు చున్నాను. దేవుని యొక్క విత్తనము నిలబడి, ఎదుగుట ఆరంభమైనపుడు, వాడిని గమనించండి, ఎలా వాడు ఉండవలసినంత యుక్తిగా లోనికి వచ్చుచున్నాడు, అది వారికి లేనట్లుగా లేఖనములను ఎత్తిచూపుతున్నాడు, వాడిని గమనించండి, ఏలయనగా వాడు ఒక మోసగాడు.

99 నేను దానిని ఏమని పిలువబోవుచున్నాననగా, సరిగ్గా చేయబడియున్న వాటిని వాడు వంకరగా చేయుచున్నాడు, వాడు ఒక వంకర చేయువాడు. వాడు ఒక చెదరగొట్టు వాడు, ఒక చెదరగొట్టువాడు, లేక ఒక వంకరచేయువాడు, లేక అసలైన ప్రణాళికను మరియు అసలైన విత్తనమును పాడుచేయువాడు.

100 ఇప్పుడు మీరక్కడ చూడండి, ఈ ఉదయమున మీ సొంత గుంపులో యున్నట్లుగా, నీవు ఒక ప్రణాళికను కలిగియున్నావు, మీరు ఒక దర్శనమును కలిగియున్నారు. ఇప్పుడు ఆ నాశన కారిణి చూడండి. ఓ, వాడు యుండవలసినంత యుక్తి, కుయుక్తి తో వుంటాడు, మీరు చూడండి. కాని నీ దర్శనము, కుర్రవాడా, చూడు, దానిని పట్టుకొనియుండుము.

101 ఇప్పుడు ఇంకా మనము కనుగొనునది ఏమనగా, వాడు లోనికి వచ్చినప్పుడు, ఆ పరుపు నేలయైన హవ్వలో ప్రవేశించుట ద్వారా, ఆ విత్తనమును వంకరగా చేసి, ఆ విత్తనమును క్రుళ్ళి పోవునట్లు చేశాడు, అది అక్కడకు వెళ్లి ఆ అందమైన ఏదెను తోటను పాడుచేయక ముందు, ఆ విత్తనమును కుళ్ళిపోవు విత్తనముతో పాడు చేశాడు.

102 దానికి యున్న పునరుద్ధరణ, పరలోకము మాత్రమే, అక్కడే మనమున్నాము, అసలైన దేవుని సృష్టి యొక్క ఆరంభమునకు, తిరిగి వెళ్ళు మార్గములో మనమున్నాము, తిరిగి మరల ఏదెను లోనికి; భార్య మరియు భర్త, ఏ పాపమూ లేకుండా శాశ్వతముగా జీవిస్తారు.

103 ఇప్పుడు ఆయన మన మనసులను నూతన పర్చుట ద్వారా, మన మనస్సులను రూపాంతరము చేయగోరుచున్నాడు.

104 ఇప్పుడు సాతానుడు లోనికి వచ్చి, వాక్యమును వికృతముగా చేసి, అది కాదు అని చెప్పుచున్నాడు, ఇప్పుడు ఆదిలో వాడు చేసింది ఆ పనియే. ఇప్పుడు గమనించండి, ఈ ఉదయమున ప్రజలకు ఎంతో వింతగా కనపడబోవుచున్నది. నేను నా యొక్క తలంపునకు వెళ్ళక ముందు, నేను ఎక్కువుగా ఇక్కడ ఈ తలంపును ఆధారము చేయుటకు కనిపెట్టను, ఈ వికృతము చేయువాడు

లోనికి వచ్చియున్నాడు; వాక్యము దాని యొక్క జాతిని తెచ్చుటకు, దేవుడు ఆరువేల సంవత్సరములను తీసుకొన్నాడు, ఆయన తయారు చేసిన సమస్తమూ, దేవుని యొక్క సొంతమాట, దాని జాతిని పుట్టించుచున్నది, ఇప్పుడు ఈ వికృతము చేయువాడు ఆరువేల సంవత్సరములను తీసుకొని, అదే దేవుని యొక్క వాక్యమును వికృతము చేసియున్నాడు. వాడు ఏమి చేశాడు? వాడు తన కొరకు ఒక క్రొత్త తరహా ఏదెనును తెచ్చియున్నాడు. అక్కడే ఈ రోజున మనము జీవించుచున్నాము.

105 వాడు దానిని ఎలా చేశాడు? అది ఎలా సంభవించింది? వాడు దానిని ఎలా చేసాడో. ఇప్పుడు తాకుచున్న భాగమది. దానిని మీ ముందు యుంచుటకు, నేను ఇక్కడ యున్నాను, అదేమనగా మనము ఎక్కడ యున్నాము, ఆ ప్రకారము మీరు ఇక్కడ యున్న సోదరులతో దానిని చదివి, ముందున్న వారములలో, సాతాను ఎలా దీనిని చేశాడో మీరు చూడగలరు, వాడు ఎంత మోసగాడో, వాడు ఎంత కుయుక్తి గలవాడో మీరు గమనించండి.

106 ఇప్పుడు, వాడు ఈ విత్తనములను వికృతము చేశాడు, వాడు వాటిని పాడు చేయలేక పోయాడు, కాని వాటిని వికృతముగా చేశాడు. ఇప్పుడు మనము గ్రహించునదేమనగా పాపమనగా వంకరగా చేయబడిన నీతియే, ఒక అబద్ధమనగా వంకరగా చేయబడిన సత్యమే. చూడండి, ఏదైనను. వ్యభిచారమనగా, దేవుడు నిర్దేశించిన సరైన కార్యమును, తప్పు విధానములో తీసుకోనుటయే. చూడండి, ఏదైననూ. మరణమనగా జీవమును వంకరగా చేయుటయే. మరణ మనగా జీవమును వక్రీకరిస్తుంది.

107 వాడు తన విషమును చల్లుట ద్వారా ఆరువేల సంవత్సరములు తీసుకొన్నాడు. వాడు ఎలా చేశాడు? జాగ్రత్తగా వినండి. వాడు దానిని నాగరికత ద్వారా చేశాడు. ఇప్పుడు అది వింతగా కనబడుతుంది, కాని అది అదియే. బహుశా కొన్ని నిమిషముల పాటు, మీరు దానిని ఊహించునట్లుగా నేను ఒక వ్యాఖ్యను చేస్తాను. నేను అది చేయకూడదని నిరీక్షిస్తాను. అయితే మీరు దీనిని గ్రహించారా? నేను అజ్ఞానమును బలపరచుటకు ప్రయత్నము చేయుటలేదు. కాని మీకు తెలుసా, నాగరికత, సైన్సు, విద్య, మరియు ఈ దినమున మనము ప్రీతిగా ఎంచు ఇవన్నియూ, సాతాను యొక్క సాధనయే; నాగరికత సహితము? నాగరికత ఎన్నడూ దేవుని నుండి రాలేదు. నాగరికత సాతాను ద్వారా వస్తుంది. కొన్ని నిమిషములలో నేను దానిని వాక్యము ద్వారా ఋజువు చేస్తాను.

108 నాగరికత దేవునిది కాదు. నన్ను మీకు చూపనివ్వండి; ఈ నాగరికతలో సైన్సు ద్వారా, పనిచేయుట ద్వారా, ఎక్కువ నాగరికతను మనము పొందిన కొలది, ఎక్కువగా మనలను మనము ఎల్లప్పుడు చంపుకొను చున్నాము. చూడండి? మరియు ఈ నాగరికత దాని యొక్క శిఖరమునకు ఇప్పుడు నిర్మించబడింది, ఈ నాగరికతలో మనము మరణమును కలిగియున్నాము. ఈ నాగరికతలో మనము పాపమును కలిగియున్నాము. ఈ నాగరికతలో రోగమును మనము కలిగియున్నాము. అది దేవునిదిగా యుండజాలదు.

109 కాబట్టి, దేవుడు, రానైయున్న ఆయన సొంత గొప్ప రాజ్యములో, మనము ఒక నాగరికతను కలిగియుంటాము, కాని అది ఏమాత్రము ఇలాంటిది కాదు. అది

సైన్సు ద్వారా కాదు. అది శాశ్వతపు నాగరికతగా యుంటుంది, వాక్యము ద్వారా చూడండి.

110 మనము కలిగియున్న ఈ నాగరికత, ఖచ్చితముగా సాతాను వలయై యున్నది, మరియు దాని తోనే వాడు ప్రజలను చంపియున్నాడు, ప్రతి రోజు దానితోనే వాడు మనలను చంపుచున్నాడు. అందుచేతనే, ప్రతిరోజు, మనము తిని జీవించుటకు బదులుగా, మనము చనిపోవుచున్నాము. వారు దానిని ఎంతగా వంకర చేసియున్నారనగా, వారు *దీనిని* కొంత తీసుకొని *దీనితో* కలిపారు, మరియు అది చనిపోవు వరకు ఇది మరియు అది, అది కలగలుపు చేస్తున్నారు. ఇది మరణించుచున్న తెగ. నీవు ఏమి చేయుటకు ప్రయత్నించినప్పటి లెక్క కాదు, నీవు చనిపోతావు.

111 గతరాత్రి చిత్రమును మీరు చూశారు, ఆ ఆఫ్రికా జాతివారు. ఎందుకో మీకు తెలుసా? వారు ఎన్నడూ పెన్సిలిన్ మందును వాడరు. వారు మనకంటే ఎక్కువ కాలము జీవిస్తారు. కనీసము క్రిములు వారికి తెలియదు అవివారిని బాధించవు. చూడండి, ఎందుచేత, ఒక క్రిమి వారిచేతి మీదికి వచ్చినా, అది వారికి లోబడుతుంది. చూడండి? ఏలయనగా, చూడండి, వారు భయపడరు, ఎందుచేత? వారికి ఎన్నడు అది యుండలేదు---మన మైతే, సైన్సుతో లెక్కించి, వ్యాధిని తీసివేయుటకు పెన్సిలిన్ మందును, మనలో ఎక్కిస్తాము, మరియు దేనినో మనము చీల్చివేయు చున్నాము, మరొక దానికి పరుపు మట్టిని తయారు చేస్తున్నాము. చూడండి? ఇప్పుడు, వారు అది చెయ్యరు. చూడండి?

112 ఇప్పుడు ఎవరైనా, మీలో అనేక మంది వ్యవసాయ క్షేత్రముల నుండి వచ్చియున్నారు. మీలో ఎవరికైనా తెలుసు, అదేమనగా ఒక మంచి ఆరోగ్యకరమైన మొక్కకు మందులు చల్లనవసరము లేదు. అది దానిలోనే అది క్రిములను తరిమివేయు శక్తిని కలిగియున్నది, అదే జీవము, ఒక నిజమైన ఆరోగ్యకరమైన మొక్క పైకి ఒక పురుగు కనీసము దాని మీదకు రాలేదు, కాని సంకర జాతి మొక్కను నీవు బుజ్జగించ వలసియున్నది.

113 ఉదాహరణకు, మీలో కొందరు మాజీ సైనికులున్నారు. పాత కాలపు పొడవైన కొమ్ములను కలిగిన ఎద్దువైపు చూడండి. ఈ రోజు నీవంటావు, నీవు కలిగియున్న హే పోర్డ్ తో మంచి ఆవును కలిగియున్నానంటావు, నీవు కలిగిలేవు. ఆ పాతకాలపు పొడవైన కొమ్ములు కలిగిన ఆవు, ఆపాత బాలికను పైకి తీసుకొనుటకాదు, కాని అది శీతాకాలములో దుప్పివలె బయట కాలము గడుపుతుంది. ఓ, అది చక్కగా సమస్తమూ కలిగియున్నప్పటికి, అది రెండంతలుగా యుంది---

114 ఈ హే ఫోర్డ్, నీవు దాని క్రింద కు గడ్డిని లాగి, దాని చిత్రమును తీస్తే, పొట్టవరకు, దరి దాపుగా తొడవరకు అది ఆవువలే వుంటుంది? అది ఏమిటి? నీవు దానిని బయటకు విడిచిపెట్టు, అది చనిపోతుంది. అది చలిలో యుండవలసి వస్తే శీతాకాలాన్ని తట్టుకోలేదు. దాని పట్ల జాగ్రత్త వహించుటకు, దానిని పోషించుటకు నీవు సమస్తమును చేయాలి, నీవు అతనిని బుజ్జగించాలి. చూడండి? కాని ఒక నిజమైన అసలైన పాత కాలపు పొడవు కొమ్ములున్న ఎద్దును, నీవు సరిగ్గా బయటకు వదిలివేయవచ్చు.

115 ఆలాగుననే ఈ దినమున క్రైస్తవులతో యున్నది, అనేకులను మనము మెత్తటి

సబ్బువలె వారిని మనము బ్రతిమిలాడవలసియున్నది, సంఘములో వారిని ఒక్క పెద్దగా చేయాలి, భుజము మీద చేయివేసి నిమరాలి, సంఘములో ఒక గొప్ప స్థానాన్ని వారికి ఇవ్వాలి. లేనిచో అతడు లోనికి రాడు, నీవు అతనిని ఇది చేయనివ్వాలి, అది ఇది చేయనివ్వాలి, లేనిచో అతడు రాడు. అదే బుజ్జగించుట.

116 ఒక నిజమైన క్రైస్తవుడు అలాయుంటాడని మీరు ఊహిస్తారా? వారు కరుకైన వారు, వారు బలమైన వారు. పరిశుద్ధుడైన పౌలు అలాంటి ఒక క్రైస్తవుడని మీరు తలస్తారా? పరిశుద్ధ పేతురు అలాటి ఒక క్రైస్తవుడని మీరు తలస్తారా, "నీవు నన్ను జనరల్ ఓవర్ సీర్ గా చేయకపోతే, సరే, నాకు తెలియదు, నేను పలానా-పలానా దానిలో చేరతాను"? వారు కరుకైన మనుషులు. వారు విశ్వాసము గల మనుషులు, వారు దేవుని తో జీవించారు, వారు దేవునితో నడిచారు, వారు కొద్ది మాటలను కలిగియున్న మనుషులు, ఎడతెగకుండా వారు దివారాత్రులు దేవునిని సేవించారు. నీవు వారి మీద ముందు చల్లవలసిన పనిలేదు, వారిని బుజ్జగించవలసిన పనిలేదు, *ఇది, అది,* లేక *మరొకటి* వారికి ప్రతిపాదించవలసిన పనిలేదు, వారు కరుకైన మనుషులు. వారు నిజమైన విత్తనములు, సంఘశాఖలలోని సంకర జాతి విత్తనములు కాదు.

117 "నీవు, మెథడిస్టువారు నన్ను సరిగ్గా పరామర్శించక పోయినట్లైతే, నేను బాప్టిస్టు వారి యొద్దకు వెళతాను. బాప్టిస్టు వారు నన్ను సరిగ్గా పరామర్శించక పోయినట్లైతే, నేను పెంతెకొస్తు వారి యొద్దకు వెళతాను. వారు నన్ను సరిగ్గా పరామర్శించిక పోయినట్లైతే, నేను కాథలిక్ వారి యొద్దకు లేక మరొకరి యొద్దకు వెళతాను." చూడండి, అది ఒక సంకరజాతియైయున్నది; దానికి మందు, చల్లుతూ యుండాలి, "అవును సోదరుడు, డాక్టర్, రెవరెండ్, పలానా-పలానా అనాలి." అది క్రైస్తవ్యము కాదు.

118 క్రైస్తవ్యము ఏ బిరుదులను అడుగదు, అది ఏ మన్ననలను అడుగదు, అది కేవలము దేవునిని మాత్రమే ఎరుగును, అది అసలైన విత్తనము, అది దేవుని ప్రేమిస్తుంది, ఒకరినొకరు ప్రేమిస్తారు. వారి మీద మందులు చల్లుటలేదు, వారిని బుజ్జగించుటలేదు, వారిని నిమురుట లేదు, "ఓ పలానా సహోదరి, మంచిది, ఆమె జుట్టు కత్తిరించుకొనుట పరవాలేదు, ఇది పరవాలేదు." అలాటి సరుకు అక్కడ లేదు, వారు *దానితో* వెళ్ళుట పరవాలేదు అనునది అక్కడ లేదు, అది కరుకైనది, అది సువార్తయై యున్నది! దానిని బయట యుంచు, అది ఎక్కడ పడుతుందో అక్కడ పడనివ్వండి. క్రైస్తవుడు దానిని ప్రేమిస్తాడు.

> సుళువైన పూల పాన్పు మీద,
> నేను తప్పక పరలోకమునకు మోసికొనిపోబడాలా,
> ఇతరులు బహుమానము పొందుటకు పోరాడి
> రక్తపు సముద్రముల గుండా ప్రయాణము చేసి యుండగా?

119 నేను తప్పక వీపు మీద నిమరబడాలా, *ఇది, అది, మరొకటి* మరియు బుజ్జ గించబడాలా? అదిగో అక్కడ కరుకైన వారితో నా స్థానమునకు నేను ఎదురుచూస్తాను. బహుమానమునకు గాయములు ఏ మాత్రము లేకుండా, నేను అక్కడికి వచ్చుటకు ఎదురుచూడను.

నేను తప్పక పోరాడాలి, నేను ఏల గోరినట్లైతే, నా
ధైర్యమును వృద్ధి చేయుము, ప్రభువా!

120 చూడండి, ఒక క్రైస్తవుని వలె నన్ను నిలబడ నియ్యండి. ఒక సంకర జాతి చెట్టువలే కాదు. దేనిలోకైనా తెచ్చుటకు దానిని బుజ్జగించాలి, పెంపు చేయాలి. ఎలాగో నీవు క్రైస్తవ్యము లోనికి తేబడలేదు, నీవు దానిలోనికి జన్మించియున్నావు. భూమిలోనికి వచ్చునట్లుగా నీవు ఒక నూతన సృష్టిగా మారావు, నీవు ఒక దేవుని యొక్క సంతానమైయున్నావు.

121 ఇప్పుడు, ఈ విషపుమందును వాడు చల్లియున్నాడని మనము కనుగొంటాము, ఆ మందు ఏమైయున్నదనగా, ఆధునిక అవగాహన, విద్య, సైన్సు, మరియు నాగరికత, వాటినే ఇప్పుడు మనము ఎంతో మెచ్చుకొంటున్నాము. మన గొప్ప శత్రువు ఈ దినమున దేశముల మధ్యలో కమ్యూనిజం యైయున్నదని, నీవు ఎన్నడైనా ఆగి ఆలోచించుటకు ప్రయత్నించావా? కమ్యూనిజం యొక్క దేవుడు ఎవరు? నాగరికత, విద్య, మరియు సైన్సు, అది నిజము, అది కాదా? ఇప్పుడు వారు దాని మీదనే జీవిస్తూ వృద్ధి చెందుతున్నారు, సైన్సు, శాస్త్రీయ పురోగతి, సైన్సు యొక్క దేవుడు. ఈ అధునాతన నాగరికత సైన్సు, విద్య అను విషమును చల్లుట ద్వారా, ఇప్పుడు మీరు చూస్తే...

122 ఇప్పుడు, విద్య మరియు నాగరికత దయ్యము నుండి వచ్చినదని నన్ను మీకు ఋజువు చెయ్యనియ్యండి. ఇప్పుడు వెనుకకు వెళ్లి ఆదికాండము 4వ అధ్యాయమును చూద్దాము. మంచిది, ఇప్పుడు ఆదికాండము 4వ అధ్యాయము 16వ వచనము నుండి ప్రారంభిద్దాము, ఆదికాండము 4వ అధ్యాయము, 14వ వచనము, మన్నించండి. ఇప్పుడు సాతానును గమనించండి...

123 ఈ టేపులను ఇక్కడ మన సోదరునితో వెంబడించుచున్న మీరు, సర్పసంతానము మీద నేను బోధించుటను మీరు వినియున్నారు, అది నిరాకరించబడలేదు. అది ఏడు ముద్రలలో ఒక దానిలో తెరవబడియున్నది. అది దాచబడింది.

124 పిల్లలు ఆ విధమైన బోధ క్రింద పైకి వచ్చి యున్నారు, వారు తల్లి దండ్రులు అదేయైయున్నారు, వారు వారి యొక్క తల్లి దండ్రుల స్వభామును, సంఘుశాఖ స్వభావమును కలిగియున్నారు, వారు దానినే నమ్మవలసియున్నది. చూడండి, వారు దానిని నమ్ముతారు ఎందుకంటే వారు ఆ తల్లిదండ్రుల క్రింద పుట్టియున్నారు. కాని ఈ దినమున ఆ తల్లిదండ్రుల క్రింద పుట్టలేదు; మన తల్లి, తండ్రి వాక్యమైయున్నాడు. వాక్యము..."నేనును దేవుని క్రింద పుట్టియున్నాను," అంటాను, "మంచిది." కాని ఇది ముమ్మరము యొక్క యుగమైయున్నది, ఇది సంఘుశాఖలకు దూరముగా యున్న యుగమైయున్నది.

125 అక్కడ తప్పక ఒకటి రావలసియున్నది, దేవుడు ఆ రీతిగా దానిని నిర్దేశించియున్నాడు, అవి తప్పక ముందుకు రావాలి, ఏడు ముద్రలు తప్పక తెరవబడాలి. ఈ లవొదికయ సంఘకాలములో అది తప్పక జరగవలసి యున్నది. ఏ అనుమానపు ఛాయలేకుండా...నేననుకొంటాను, మనము పొగిడినట్లుకాదు; మనకు పొగడ్తలు లేవు, యేసునే మనము పొగడాలి; మనలో ఎవరు కాదు. మనము కేవలము యేసును పొగడతాము. కాని ఏ అనుమానపు

ఛాయలేకుండా, ఈ ఆధిక్యతను బట్టి మనము కృతజ్ఞులము, మరియు అది ఆకాశములలోను, భూమిమీదను సూచనల ద్వారా ఋజువు చేయబడి యున్నది. మనము జీవించుచున్న యుగములో, ఈ వర్తమానము ఎలా సత్యమైయున్నదో ఋజువు చేయుటకు, వారిలో ప్రతిఒక్కరూ తిన్నగా తిరిగి వాక్యము నొద్దకు వచ్చుచున్నారు. మనము ఒక మతము కాదు. మనము ఒక వెర్రి గుంపు కాదు. మనము పరిశుద్ధాత్మ ద్వారా పిలవబడియున్న దేవుని సేవకులమైయున్నాము. నీవు అన్నిరకములైన పేర్లను నీకు అతికించు కొంటావు, కాని దాని భావము అది కాదు.

126 ఇప్పుడు గుర్తుంచుకోండి, సాతాను యొక్క కుమారుడు కయీను. మీరందరూ ఆ టేపుల గుండా వెళ్లియున్నారు, మీ లైబ్రరిలో నేను వాటిని చూశాను. ఇప్పుడు గుర్తుంచుకోండి, హవ్వ సాతాను ద్వారా గర్భవతియైన అదే రోజున--- టుసాన్ లో ఇప్పుడు దాని మీద మనము ఒక కేసును కలిగియున్నాము, ఆ స్త్రీ, ఆమె ఇద్దరు వేర్వేరు పురుషులతో జీవించింది, ఆమె ఇద్దరు వేర్వేరు పిల్లల్ని కన్నది మనకు అది తెలుసు. కుక్కలను సంకరము చేయుటలో నేను వాటిని ఎరిగియున్నాను, అది వెంటనే జరుగుతుంది.

127 కాబట్టి సాతాను, బహుశ ఆ ఉదయము, ఈ దుష్టుని ఆమె కలుసుకొంది, అది సర్పము, అది ప్రాకే జంతువు కాదు, కాని ఒక నిలబడే యున్న జంతువు, మనిషి క్రింద యున్న జంతువులన్నిటిలో, అది అతి కుయుక్తిగలది, మోసకరమైనది, చురుకైనది. అతనికై ఆతడు మనిషి కూడా ఒక జంతువైయున్నాడు, మనము క్షీర జంతువులము, వేడి రక్తముగల జంతువులము.

128 సాతాను తరువాత బంధమైయున్నాడు, అదే ఈ సర్పము, చింపాంజి మరియు మనిషికి మధ్యలో యున్న బంధము సర్పమైయున్నాడు. ఈ తప్పిపోయిన బంధము కొరకు ఇప్పుడు సైన్సు ఎదురు చూస్తూయున్నది. వాడిని ఒక ప్రాకే జీవిగా చేస్తూ, వాడు ఎంతగా క్రిందికి దాయబడ్డాడంటే, వాడిలో ఏ ఎముకయు మనిషి వలెకనబడదు, చూడండి.

129 ఇప్పుడు, మనము కనుగొనినదేమనగా, వీడు ఏదెను తోటలో హవ్వను కనుగొన్నాడు, పాపము ఎరుగని ఈ యవ్వన స్త్రీ, ఆమెకు దిగంబరత్వము అనగా ఏమిటో తెలియదు. వాడు చురుకైన వాడు, యుక్తిగలవాడు, తెలివైనవాడు. వాడు ఆమెతో అన్నాడు. "ఆ ఫలము ఆహారమునకు రమ్యముగాను, మంచిది గాను యున్నది," అప్పుడు వాడు ఆమెతో ఆ ఉదయమున జీవించియున్నాడు.

130 తరువాత చూడండి, ఆ మధ్యాహ్నము, అది ఏమైయున్నదో దానినే చేయమని, ఆమె ఆదామును ఒప్పించినది.

131 అప్పుడు ఆదాము దానిని తప్పక చేయరాదని ఎరిగినను, ఆమెతో బయటకు నడచి ఆ కార్యమును చేసెను. చివరగా, ఎలాగైనా అతడు దాని యొద్దకే వచ్చాడు. కాని, చూడండి, అది ఆ విధానములోనే యుండవలసి యున్నది, ఏలయనగా అప్పుడు, ఆయన ఒక రక్షకుడిగా, తండ్రిగా, స్వస్థపర్చేవాడుగా ఆయన గుణలక్షణములను ప్రదర్శిస్తాడు. నేను దాని మీద బోధించుట మీరు విన్నారు, చూడండి. ఇప్పుడు అది జరిగి యుండకపోతే---

132 ఆయన వారిని స్వేచ్ఛాయుతమైన నైతిక బాధ్యత మీదయుంచాడు, వారికైవారే ప్రవర్తించునట్లుగా, అది వారు చేయునట్లుగా ఆయన వారిని చేయలేడు, అలా చేసి ఇంకను న్యాయవంతుడుగా యుండలేడు, అయితే ఆయన వారిని ఆయనతో సమానముగా యుంచాడు స్వేచ్ఛాయుతమైన నైతిక బాధ్యతతో, అప్పుడు వారికై వారు దానిని చేస్తారు. వారు దానిని చేస్తారని ఆయన ఎరిగియుండెను.

133 కాబట్టి అప్పుడు, మీరు చూడండి, ఆదాము ఆమెతో జీవించినపుడు ఆమె కవలలను కన్నది, వారిలో ఒకడు సాతాను వాడు, ఒకడు ఆదాము వాడు, దేవుని వాడు, కయీను మరియు హేబెలు.

134 అది సంభవించింది. ఇక్కడ టుసాన్ లో మనము ఒక వ్యాజ్యమును కలిగియున్నాము. ఒక తెల్ల జాతి స్త్రీ ఒక ఉదయమున తన భర్తతో జీవించింది, మరియు ఆ మధ్యాహ్నము ఒక నల్ల జాతి వ్యక్తితో జీవించింది. ఇప్పుడు ఆమెకు ఇద్దరు మగ పిల్లలు పుట్టారు. వారిలో ఒకడు నల్లని ఉంగరాల జుట్టు తలతో నీగ్రోగా పుట్టాడు, మరొకరు తెల్లని తలతో తెల్ల జుట్టుతో పుట్టాడు. ఇప్పుడు ఆమె తెల్ల జాతి తండ్రియే ఆ ఇద్దరు పిల్లల పట్ల శ్రద్ధవహించాలని కోరింది. అతడన్నాడు, "నేను నా సొంత వాని పట్ల శ్రద్ధవహిస్తాను, అతని బిడ్డ పట్లకాదు. ఆ నీగ్రోవాడు తన బిడ్డపట్ల శ్రద్ధవహించనియ్యండి." కాబట్టి మీరు చూడండి, అది సత్యమైయున్నది.

135 అక్కడ ఎల్లప్పుడు కవలలున్నారు. ఆ కారణమును బట్టియే. చిన్న మందా, దీనిని మర్చిపోవద్దు. చివరి దినములలో సంఘము కవలలుగా ఉండబోవుచున్నది, "సాధ్యమైతే ఏర్పర్చబడ్డవారిని మోసగించునంతగా..." మత్తయి 24:24, చూడండి. సంఘము వెళ్ళుచున్నది, ఇది ఒక పెంతెకొస్తు ఉద్యమమైయున్నది. "అది సాధ్యమైతే ఏర్పర్చబడ్డవారిని సహితము మోసపుచ్చునంతగా," అది ఎంతో ఎక్కువగా నిజమైన దానివలె కనబడుతుంది. కొంచెము తరువాత, నాకు అవకాశము దొరికినట్లైతే, ఆ ఎన్నిక ఎలావస్తుందో, నేను వివరించగోరతాను. చూడండి, అది వారిని మోసగించబోవుచున్నది, ఏలయనగా అది దరిదాపుగా ఒక్కటిగా కనబడుచున్నది. చూడండి, ఇద్దరు తండ్రులు, అంతే; ఒకే తల్లి, అదే సంఘము, అదే ఉద్యమము, అదే కార్యము, వాక్యము, పడే పరుపునేల ఒక్కటే, కాని వాటిలో ఒకటి వంకరదైయున్నది. మీకు అర్థమైతే. "ఆమేన్," చెప్పండి, మీరు చెప్పినట్లైతే, [సంఘము "ఆమేన్" చెప్పింది—ఎడి.] చూడండి, వాటిలో ఒకటి వంకరదైయున్నది, ఏలయనగా అది తప్పుడు తండ్రియైయున్నాడు. దానిని, ఒక రోజు నేను ఋజువు చేస్తాను, దేవుడు నన్ను అనుమతించినట్లైతే, అదే సంఘశాఖలు మృగపు ముద్రయై యున్నవి. చూడండి, అది తప్పుడు తండ్రియై యున్నాడు, వాక్యమునకు బదులుగా వాడు ప్రజలను ఒక శాఖకు రెచ్చగొట్టుచున్నాడు. చూడండి, అది తప్పుడు తండ్రియైయున్నాడు. అది కయీను యొక్క ఉద్యమము.

136 ఈసారి నేను ఇంటికి వెళ్ళినప్పుడు, నేను ఈ అంశము మీద బోధిస్తాను, సర్పము యొక్క జాడ; ప్రారంభములో యున్న మృగము మరియు అంతములో యున్న మృగము; తిన్నగా బైబిలు గుండా దాని జాడను గుర్తించి, అది ఎలా ముగుస్తుందో చూపిస్తాను. చూడండి? ప్రభువు దానిని మనము చేయుటకు అనుమతించినట్లైతే, మీరందరూ దానిని టెలిఫోన్ ద్వారా పొందండి. ఇప్పుడు

వాడు ఎంత మోసగాడో గమనించండి, వాడు ఎలా ఖచ్చితముగా యూదావలె యేసుతో అక్కడ యున్నాడో. వారి గోత్రము ప్రకారము ఇద్దరు సోదరులే, ఏశావు మరియు యాకోబు వలే. కాకి మరియు పావురమువలె, ఒకే గూటిలో కూర్చొన్నారు. మరియు సమస్తమూ, మనము యున్న ఈ యుద్ధములో కవలలైయున్నాము.

137 వాడు హవ్వకు చేసినట్లుగా, శత్రువు మోసమును వాడియున్నాడు, "ఓ దేవుడు చెప్పాడా? నిశ్చయముగా, కాని——కాని నిశ్చయముగా..." చూడండి?

138 చూడండి, దేవుడు ఆదిలో ఏమి చెప్పాడో దానికి పైగా తర్కించుటకు ప్రయత్నించుచున్నాడు, "మీరు చనిపోతారా!"

139 వాడన్నాడు, "అవును, దేవుడు దానిని చెప్పాడు, కాని నిశ్చయముగా..." చూశారా దాని మీద మందు చల్లాడు? చూడండి? అయితే దేవుడు ఏమి చెప్పాడో దానిని ఆయన కాస్తాడు, ఆయనకు సాతాను నుండి ఏ సహాయము అవసరములేదు. ఆయన దానిని నిలబెట్టును. కాబట్టి ఎన్నడూ దాని ద్వారా మోసపోవద్దు. ఇప్పుడు మనము గమనిస్తాము, తరువాత, అది దాని యొక్క జాతిని ముందుకు తెచ్చింది. ఇక్కడ ఆదికాండములో, ఈ జ్ఞానమను విషమును చిమ్మిన తరువాత, మనము కనుగొంటాము.

140 ఇప్పుడు, సైన్సే జ్ఞానము. మనము వినేదంతా, "సైన్సు, సైన్సు, సైన్సు, సైన్సు." పాఠశాల గొప్ప అంశము సైన్సు! ఈరోజు ఒక మంచి కారు, ఒక మంచి ఇది, ఒక మంచి ఇల్లు, ఒక మంచి గృహము, ఒక మంచి ఇది ఒక మంచి అది. మనము ఏమి చేస్తున్నాము? అన్ని వేళలా చనిపోవుచున్నాము. ఒక కారును సృజించము, నడవటం మానివేశాము, మనము నడవడటం మానివేశాము, మనము బాగుగా బలిసిపోయాము, మనకు ఎంతమాత్రమూ మనిషి లేడు; మనము ఎముకలేని చేపను కలిగియున్నాము. అది నిజము.

141 స్త్రీలు, చేసేదంతా బట్టలను దానిలో విసిరి, తరువాత [సోదరుడు బ్రాన్హాం కుళాయివలె త్రిప్పుచున్నారు——ఎడి.] ఒక బటన్ నొక్కితే, అది అక్కడే యుంటుంది. ఇది వరకైతే నీ తల్లి వాగు యొద్దకు నడుచుకుంటూ వెళ్లి నీళ్ళు మోసి తెచ్చి, కట్టెలు చీల్చి, ఎక్కడో కాగులో వాటిని ఉడకబెట్టేది, బట్టలను ఆ విధముగా శుభ్రము చేసేది, మనము ఎంతో మృదువుగా మారిపోయాము, వారి వలె మనము దానిని చేస్తే, అది మనలను చంపివేస్తుంది. కాని, దానికి మనము సహాయ పడలేము, ఇలాటి యుగములో మనము జీవించుచున్నాము.

142 సైన్సు సహితము చెపుతుంది, "చిన్న బాలికలు, ఇరవై నుండి ఇరవై ఐదు సంవత్సరముల మధ్యలో ఋతుస్రావము నిలిచి పోవుచున్నది." నేను తిన్నగా నేను ప్రార్థనా వరుసలో వారిని కలుసుకొంటాను. "ఆ యవ్వనస్థులు ఇరవై నుండి ఇరవై ఐదు సంవత్సరములు మధ్యలో వారి మధ్య వయస్సునకు వస్తున్నారు." నా భార్య ముప్పయి ఐదు నుండి నలభై మధ్యలో దాని గుండా వెళ్ళినది, నా తల్లి నలభై ఐదు నుండి యాభై మధ్యలో దాని గుండా వెళ్ళినది. చూడండి, ఈ చివరి దినములలో ఎలా మనము తరిగి పోవుచున్నామో. కారణము ఎందుచేత? మనము సైన్సు మీద ఎక్కువ పని చేయుచున్నాము.

143 నూట నలభై సంవత్సరములు క్రితము, మనిషి కాలి ద్వారా గాని గుఱ్ఱము ద్వారా గాని ప్రయాణము చేశాడు. ఇప్పుడు దరిదాపుగా ఒక తలంపుగా, జెట్ ద్వారా వెళతాడు. సైన్సు దానిని చేసియున్నది. అది దయ్యమునదైయున్నది. "బ్రాన్హాం సోదరుడా, అది నిజమంటారా?" ఇప్పుడు, అవునండి.

144 ఇప్పుడు ఆదికాండము 4వ అధ్యాయము తీసుకొందాము.

*కయీను యెహోవా సన్నిధిలో నుండి బయలుదేరి వెళ్లి...*

145 అతడు చేసిన మొదటి కార్యమును గమనించండి. (ఇక్కడ మాకు తగినంతగా యుంది అని ఆలోచించి నాకు చెప్పినప్పుడు, కారణము దానిమీద ఎక్కడైనా నేను ఆగుతాను) చూడండి, "కయీను యెహోవా సన్నిధి లో నుండి బయలు దేరి వెళ్ళెను." అక్కడే అతడు తన పొరపాటు చేశాడు, అక్కడే నీవును పొరపాటు చేస్తావు, మరియు నేనును అక్కడే పొరపాటు చేస్తాను, మనము దేవుని సన్నిది లోనుండి నడిచి వెళ్ళిపోయిన మరుక్షణమే.

*...కయీను...యెహోవా సన్నిధి లోనుండి బయలు దేరి వెళ్లి ఏదెనుకు తూర్పు దిక్కున నోదు దేశములో కాపురముండెను.*

146 చూడండి, అది ఎంత భక్తిగా యున్నదో, "తూర్పు" వైపునకు వెళ్ళుట, తూర్పు వైపు.

*కయీను తన భార్యను కూడినపుడు ఆమె గర్భవతియై హనోకును కనెను. అప్పుడతడు ఒక ఊరు కట్టించి* (చూడండి, నాగరికత), *ఆ ఊరికి తన కుమారుని పేరును బట్టి హనోకను పేరు పెట్టెను.*

*హనోకుకు ఈరాదు పుట్టెను ; [టేపు మీద ఖాళీయున్నది——ఎడి.]*

*...అతడు ఇద్దరు స్త్రీలను పెండ్లి చేసికొనెను: వారిలోఒక దాని పేరు ఆదా, రెండవ దాని పేరు సిల్లా.*

*ఆదా యాబాలును కనెను, అతడు పశువులు గలవాడై గుడారములలో నివశించు వారికి మూల పురుషుడు.*

*అతని సహోదరుని పేరు యూబాలు* (నేనను కొంటాను, యూబాలు) *...ఇతడు సితారాను సానికను వాడుక చేయువారందరికి మూలపురుషుడు.* (చూడండి, సంగీతము, సైన్సు లోనికి వచ్చుచున్నది.)

*మరియు సిల్లా తూబల్కయీనును కనెను. అతడు పదునుగల రాగి పని ముట్లన్నిటిని ఇనుప పనిముట్లన్నిటిని చేయువాడు;* (మరొక మాటలో వాటిని పోత పోసి ఏకముగా చేయుట),

*తూబల్కయీను సహోదరి పేరు నయమా. లెమెకు తన భార్యలతో – ఓ ఆదా ఓ సిల్లా, నా పలుకు వినుడి లెమెకు భార్యలారా, నా మాట ఆలకించుడి నన్ను గాయపరచి నందుకై ఒక మనుష్యుని చంపితిని నన్ను దెబ్బ కొట్టినందుకై ఒక పడుచువాని చంపితిని.*

*ఏడంతలు ప్రతిదండన కయీను కోసము వచ్చిన యెడల లెమెకు కోసము డెబ్బది ఏడంతలు వచ్చుననెను.*

147 ఇప్పుడు గమనించండి. వారు దేవుని యొక్క సన్నిధి నుండి వెళ్ళిపోగానే వారు పట్టణములను కట్టుట ప్రారంభించారు, వారు పనిముట్లు చేయుట ప్రారంభించారు, రాగి, ఇనుము, పనిముట్లు చేయుచు, శాస్త్రీయ పురోగతిని ప్రారంభించారు, సంగీతమును వాయించుట ప్రారంభించారు. చూడండి? చూడండి? ఇప్పుడు అది ఎక్కడ నుండి వచ్చింది. ఎవరు బయటకు వెళ్లారు? కయీను, సర్పసంతానము. మీరు అది గ్రహించారా? [సంఘము "ఆమేన్"చెప్పింది——ఎడి.] కయీను బయటకు వెళ్ళాడు. మరియు గమనించండి, అతడు యెహోవా సన్నిధి నుండి బయటకు వెళ్లి, సైన్సుతో పనిచేయుట ప్రారంభించాడు.

148 ఇప్పుడు వాడు ఇంకను పని చేయుచున్నాడు, చూడండి; సైన్సు, విద్య, పట్టణములు, నాగరికత. అది దయ్యమునదైయున్నది. ఎవరు దానిని ప్రారంభించారు? దయ్యము. ఈ రోజు అది ఎవరు? దయ్యము. మనలను నాశనము చేయు అణుబాంబులు మొదలైనవి. మనము దానిలో జీవిస్తున్నాము. మనము ఇక్కడ జీవించవలసియున్నది. మనము ఒక జీవియై యున్నాము మనము ఇక్కడ యుండవలసి యున్నది. కాని దేవుని యొక్క ఆ గొప్ప నాగరికతలో, అవి ఏమియు మనకుండవు. చూడండి? సైన్సు సహజమైన వాటిని తీసుకొని, అది చేయకూడని వాటిని చేయుటకు, వాటిని వంకరగా చేయుచున్నది.

149 ఆలాగుననే శాస్త్రీయ మతమున్నది! అది దేవుని యొక్క వాక్యమును తీసుకొని, అది తప్పక చేయవలసిన కార్యమును చేయుటకు బదులుగా, ఒక సంఘ సంస్థను తయారు చేస్తుంది.

వారంటారు, "అద్భుతములు జరుగురోజులు గతించిపోయినవి."

బైబిలు చెప్పింది, "ఆయన నిన్న, నేడు, నిరంతరమూ ఏకరీతిగాయున్నాడు."

"అక్కడ దైవిక స్వస్థత అనునది ఏదియు లేదు." అంటారు.

150 "మీరు సర్వలోకమునకు వెళ్లి, సర్వసృష్టి కి సువార్తను ప్రకటించుడి. నమ్మిన వారివలన ఈ సూచక క్రియలు కనబడును; ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు; క్రొత్త భాషలు మాటలాడుదురు; పాములను ఎత్తిపట్టుకొందురు, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు, రోగుల మీద చేతులుంచినపుడు వారు స్వస్థత నొందుదురు," ఏమిటి? అలాగైతే, అన్ని దేశములు, ప్రతిఒక్కరు, ప్రతిజీవి! "ఇదిగో, యుగ సమాప్తి వరకు సదాకాలము నేను మీతో యున్నాను," ఆయన పరిపూర్ణముగా అక్కడ యున్నాడు!

151 ఇప్పుడు చూడండి, వారు సైన్సు తీసుకొని ఇలా అంటారు "ఓ, మంచిది, మనము సంఘము లో చేరి, మనము ఏకముగా కూడుకొన్నంతవరకు మరియు మనము ఇదిగా యుండు వరకు, లేక ఒక తిన్నని సభ్యునిగా యుండువరకు. మనము మన చెల్లింపు..."

152 చూడండి, "అక్కడ దేవుడు అనునది ఏమియులేదు," అని వారు చెప్పుట లేదు. ఈ చివరి దినములలో అబద్ధపు క్రీస్తులు మీద నా టేపును మీరు విన్నారా. చూడండి, అబద్ధపు యేసులు కాదు (సాతానుకు దాని కంటే బాగా తెలుసు,చూడండి), కాని అబద్ధపు క్రీస్తులు. క్రీస్తు అనగా భావము

“అభిషేకించబడిన వాడు.” అద్భుతములు మరియు సూచక క్రియలు చేయుటకు, వారు నిజముగా (దేనితో?) పరిశుద్ధాత్మతో అభిషేకించబడి యున్నారు. మరియు వారు అవి చేస్తారు.

153 కాని చూడండి, అది క్రిందికి వచ్చినపుడు, మనము చివరి యుగములో యున్నాము, వెనుక పెంతెకొస్తు యుగములో లేము, దానికి పైగా మనము చివరియుగములో యున్నాము. మొదటి యుగము వాక్యముతో ఆరంభమైనది. అది క్రీస్తుయైయున్నాడు. మరియు చివరి యుగము వాక్యముతో అంతము కావాలి, అది క్రీస్తుయైయున్నాడు ఈ మిగిలిన వన్నీ, నేను వివరించినట్లుగా అవి తొక్కలు, అది దాని యొక్క సంపూర్ణమైన రూపములోనికి వచ్చువరకు, దాని యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చువరకు, అవి వాక్యమునకు వాహకములైయున్నవి, చూడండి, నిజమైన గోధుమ ఏమైయున్నదో.

154 ఇప్పుడు 25వ వచనము.

> *ఆదాము మరల తన భార్యను కూడినప్పుడు ఆమె కుమారుని కని కయీను చంపిన హేబెలునకు ప్రతిగా దేవుడు నాకు మరియొక, సంతానమును నియమించెననుకొని*
>
> *అతనికి షేతు అను పేరు పెట్టెను. మరియు షేతునకు కూడ కుమారుడు పుట్టెను; అతనికి ఎనోషను పేరు పెట్టెను. అప్పుడు యెహోవా నామమున ప్రార్థన చేయుట ఆరంభమాయెను.*

155 చూడండి, ఆ సర్పము యొక్క సంతానము ఎలా సైన్సులోనికి, విద్యలోనికి, పట్టణములుకట్టుట, సంగీతము మరియు గొప్ప కార్యములోనికి వెళ్లియున్నదో.

156 కాని నీతిమంతుని యొక్క సంతానము, అది ఎవరైయున్నారు-‐‐చూడండి, హవ్వకు సంతానము లేదు. మీకు అది తెలుసు. స్త్రీకి విత్తనము లేదు, ఆడది. ఆమె అండమును కలిగియున్నది, కాని విత్తనము కాదు. కాని చూడండి, ఆమెకు ఒక సంతానము నియమించబడెను, ఆమె విత్తనమును తీసుకొన్నది. విత్తనమును చూడండి దేవుని చేత నియమించబడిన ఆ గొప్ప సంతానము, ఆ విత్తనమును ఆమె స్వీకరించినది. కయీను చంపిన వానికి బదులుగా దేవుడు ఆమెకు మరొక సంతానము నియమించాడు; ఆ శత్రువు, మరణము, సర్పము యొక్క సంతానము దేవుని యొక్క సంతానమును చంపెను, మీరు చూడండి, అక్కడ ఆ వంకరతనముతో. స్త్రీ ద్వారా దేవుడు ఒక సంతానాన్ని నియమించాడు, అది క్రీస్తే చూడండి, తిరిగి అసలైన సంతానాన్ని వెనుకకు తెచ్చుటకు. మీరు దానిని చుశారా? కాబట్టి మీరు చూడండి, వంకరగా చేయుట ద్వారా, విద్య, జ్ఞానము ద్వారా మరణమును తెచ్చింది, ఈ రోజున మనము ఏమని పిలుచుచున్నామో, ఆ సైన్సు మరియు మతము, అది మరణము తెచ్చింది. కాని దేవుడు ఆమెకు‐‐‐మరొక సంతానాన్ని నియమించాడు, అప్పుడు మనిషి యెహోవా నామమున ప్రార్థనచేయుట ఆరంభమైనది, తిరిగి వాక్యము నొద్దకు మరల వచ్చుట ప్రారంభమైనది. చూడండి?

157 గుర్తుంచుకోండి, ఈ సర్పము యొక్క జాడను మనము కొన్ని వారములలో పరిశీలించుచుండగా, ఆ సంతానమును వెంబడించండి. మీరు దానిని వెంబడిస్తారా, అది తిన్నగా లేఖనములగుండా వెలుగునట్లు చేస్తుంది. దానిని

గమనించండి. "ద్రాక్ష వల్లి" మీద నా వర్తమానమును మీరు వినియున్నారు, ఆ రెండు ద్రాక్ష వళ్ళులు తిన్నగా ఏకముగా వచ్చుచున్నవి. అవి తిన్నగా పైకి వచ్చుచున్నవి, మరియు ఎంత దగ్గరగా కలిసివస్తున్నాయనగా, అది చివరి దినములలో శిరస్సు నొద్దకు వస్తుండగా, సాధ్యమైతే ఏర్పర్చబడ్డ వారిని సహితము మోసపుచ్చునంత దగ్గరగా యుంటుంది. అది ఒక గోధుమ వలె గింజలను ముందుకు తెస్తుంది, కాని అది గోధుమకాదు, చూడండి, అది గోధుమ కాదు, అది ఇంకను తొక్కయే.

158 ఇప్పుడు, అక్కడ చూడండి: నాగరికత, విద్య...నాకింకా ఇక్కడ వ్రాసుకొన్న పది లేఖనములున్నాయి, మీరు చూడండి, కాని నేను వాటి గుండా వెళ్ళను. అయితే దీని ద్వారా మనము గ్రహించునది ఏమనగా, విద్య, సైన్సు, మరియు నాగరికత దయ్యానిదైయున్నది. అది నిజము. అది దేవునిది కాదు. అది దయ్యమునదైయున్నది. ఇప్పుడు, మీరు దానిని తప్పక కలిగియుండ రాదని నేను చెప్పుట లేదు. లేదు, నిశ్చయముగా కాదు. కొంచెము సేపటి తరువాత నేను దానిని చేయగలను, మనము దానిని ఋజువు చేద్దాము: ఆ దేవుడు...

159 స్త్రీ లైన మీరు, పురుషులైన మేము బట్టలు ధరించినట్లు గానే. ఆదిలో మనము బట్టలు ధరించవలసిన అవసరములేదు. కాని, చూడండి. మనము జీవించుచున్న ఈ యుగములో మనము బట్టలు ధరిస్తాము. చూడండి, దానిని చేయుట మనకు నియమించబడింది. కాని ఆరంభములో మనకు లేదు, చూడండి, ఏలయనగా మనకు పాపము తెలియదు. కాని ఇప్పుడు మనకు అవసరము.

160 ఇప్పుడు మనకు కార్లు కావలసియున్నది. ఇప్పుడు మనము ఒక స్థలమునుండి మరొక స్థలమునకు వాహనములలో వెళ్ళాలి, సైన్సు, కాని అది దేవునిది కాదు, అది దేవునిది కాదు. విద్యలు.

161 దేవుని యొక్క రూపములో యున్న విద్య, నాగరికత, సైన్సు, దాని యొక్క అసలైన స్థితిలో యున్నది, చూడండి, మనము ఏమిచేయుచున్నామో దానికి పైగా అది వెళుతుంది.

162 ఇప్పుడు చూడండి, కొన్ని నిర్ణీతమైన వాటిని వారు తీసుకొని వాటన్నిటిని ఏకము చేసినపుడు, అది ఒక రసాయనమును ఉత్పత్తి చేస్తోంది, అది నాశనము చేస్తోంది. ఇప్పుడు అవియున్న సరైన స్థితిలో వాటిని ఉంచండి, అవి బాగుంటాయి; వాటిని ఏకము చేసినపుడు, అదంతా తప్పుయైయున్నది. చూడండి? చూడండి, అది మరణము తెస్తుంది.

163 నీవు దేవుని యొక్క వాక్యమును తీసుకొని, ఈ లోకసంబంధమైన మతములో యుంచినపుడు, నీకై నీవు మరణమును తెచ్చుకుంటావు. అది అంశమును చంపివేస్తుంది. నా భావము మీకు అర్థమైనదా? అది వ్యక్తిని చంపివేస్తుంది. నీవంటావు, "మంచిది, ఇప్పుడు చూడు, నీవు దేవుని నమ్మావు."

"ఓ, ఇప్పుడు, నీవు దానిని నమ్మవలసినపనిలేదు. నీవు నమ్మినట్లైతే...మా సంఘము." అంటే తిన్నగా అక్కడే ఆ అంశమును లోతుగా చంపివేస్తుంది.

164 నీవు సమస్తమూ ప్రక్కకు పడిపోనివ్వాలి, మరియు వాక్యమును మాత్రమే తీసుకోవాలి. తిన్నగా ఆ వాక్యముతో నిలిచియుండుము. దేవుడు ఆ ప్రకారము

చెప్పినపుడు, అది సరిగ్గా అదేయైయున్నది. విద్య దేనిని ఋజువు చేసినా నేను లెక్కచెయ్యను.

165 నోవహు దినములలో ఆకాశములలో అక్కడ నీరు లేదని వారు ఋజువు చేయగలిగారు. కాని దేవుడు పై నుండి నీరువస్తుందని చెప్పాడు, అది వచ్చింది. అది నిజము.

166 "పైనుండి పడుటకు అక్కడ అగ్నిలేదని" వారు ఈ రోజు చెపుతారు. కాని గమనించు, అది ఒక రోజు పడుతుంది. హ, హ. "మనము ఇది మరియు అది ఎలా చేయబోవుచున్నాము?" దేవుడు దానిని చేయుట గమనించండి. ఆయన చేస్తాడు. అది దానిని చేస్తుందని ఆయన చెప్పాడు.

167 ఆ విత్తనము ఎక్కడో దానిని పట్టుకొంటుంది దేవునికి మహిమ! ఈ రోజు ఆయన కేవలము ఎదురుచూస్తున్నది దేనికొరకనగా, ఒక పరుపు నేల, ఎక్కడో అది పడకగా యుంటుంది.

168 అది ఎవరిలోనో ప్రారంభమవుతుంది, వారు దానిని వంకరగా చేస్తారు, వాడు హవ్వకు చేసినట్లుగా దానికి మందు చల్లుతాడు, ఏలయనగా ఆమె పరుపు నుంచి దేవుని యొక్క కుమారులను కనవలసి యుండెను, సాతాను కుమారులు కాదు. అయితే ఆమె ఒక పరుపు నేలగాయున్నది, మరియు అది తప్పు స్థలములో పడియున్నది. ఆలాగునే వాక్యము ఒక అవిశ్వాసిలో పడినపుడు, లేక ఒక అనుమానించు వ్యక్తిలో పడినపుడు, లేక ఒక సందేహించు వ్యక్తిలో పడినపుడు, అది వారిలోనుండి ఒక సంఘసభ్యుని ఉత్పత్తి చేస్తుంది, కాని ఎన్నడు ఒక దేవుని యొక్క కుమారుని లేక ఒక దేవుని యొక్క కుమార్తెను గాని ఉత్పత్తి చేయదు. వారి జుట్టు పెంచుకోమ్మని వారికి మీరు చెప్పండి; నీ ముఖము మీదే వారు నవ్వుతారు. ఇది లేక అది చేయమని మీరు వారికి చెప్పినపుడు, లేక ఒక మనిషి చెప్పినప్పుడు, వారు నీ ముఖము మీదనే నవ్వుతారు. వారు దేవుని యొక్క కుమారులు కారు. అది తప్పుడు పడకనేలయైయున్నది, ఇంకను వారు విత్తనములు కలిగియున్నారు. చూడండి, అబద్ధపు అభిషిక్తులు? వారు అభిషేకించబడ్డారు, అవును, అద్భుతములు, సూచక క్రియలు చేయుటకు, భాషలతో మాట్లాడుటకు వారు పరిశుద్ధాత్మతో అభిషేకించ బడియున్నారు.

169 యేసు అన్నాడు, "ఆ దినమున అనేకులు నన్నుచూసి, 'ప్రభువా, ప్రభువా, మేము దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అద్భుతములు, గొప్పకార్యములు చేయలేదా?'" ఆయనన్నాడు, "అక్రమము చేయువారలారా, నా యొద్ద నుండి తొలగిపొండి."

170 అక్రమము అనగా ఏమిటి? దావీదన్నాడు, "నేను నా హృదయములో అక్రమమును దాచుకున్న యెడల, దేవుడు నా మనవి వినకపోవును." చూడండి?

171 అక్రమము అనగా, దానిని తప్పక చేయవలసియున్నదని నీకు తెలుసు, అయినను నీవు దానిని చేయవు. నీకు అది బాగా తెలుసు, కాని నీవు దానిని చేయవు. వారు వాక్యముతో తప్పక నిలబడి యుండాలని తెలుసు, కాని సంఘమును బట్టి. లేక ఎవరినో బట్టి, లేక దేని కొరకో, వాక్యమునకు దూరముగా పారిపోతావు, మరియు సంస్థ చెప్పిన దానిని చేస్తావు. "బాగుంది, నా సంఘము

దానిని తప్పక ఇలా చేయాలని చెప్పింది, నేను దానిని అందుకే ఈ విధముగా నమ్ముతాను."

172 చూడు, అది తిన్నగా నీ ముందున్నది, నీవు దానిని తప్పక చేయరాదు. అదే అక్రమము. "అక్రమము చేయువారలారా, నా యొద్దనుండి తొలగిపొండి."

173 1 కోరింథీ 13వ అధ్యాయములో గొప్ప పరిశుద్ధుడైన పౌలు వైపు చూడండి, అతడన్నాడు, "నేను మనుష్యుల భాషలతోను దేవ దూతల భాషలతో మాట్లాడినను..." ఇప్పుడు మీరు కాని లేక ఎవరైనా పరిశుద్ధాత్మకు దానిని ఋజువుగా తీసుకొంటారా? పౌలు అన్నాడు, "నేను మనుష్యుల భాషలతోను, దేవదూతల భాషలతోను మాట్లాడినను, ప్రేమలేని వాడనైతే" వ్యర్థుడను ఇక్కడ మీ మధ్య అందరు కలిగియున్నట్లుగా, "నేను వ్యర్థుడను." చూడండి.

174 నీవు భాషలతో మాట్లాడవచ్చు, అవును, కారణము అది వాక్యమైయున్నది. ఒక బోధకుడు ఈ వాక్యమును తీసుకొని, ముందుకు వెళ్లి దానిని బోధించి, ఆ వాక్యమును చెపుతాడు, మరియు ఆ వాక్యము ఎదుగుతుంది. చూడండి? కాని నిజమైన దేవుని యొక్క సజీవమైన జీవి, వాక్యమునంతా, దాని ఉద్దేశ్యమునంతా తీసుకొంటాడు. "మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని, దేవుని నోటనుండి వచ్చు ప్రతిమాట వలన జీవించును." నీవు దానితో మరి ఏదైనా కలిపితే, నీవు ఒక వంకరచేయబడిన చెట్టును పొందుతావు.

175 నేను ఒక గోధుమతో ప్రారంభించి, దానితో ఒక గురుగు గింజ నుంచి, వాటిని ఏకముగా కలిపి సంకరము చేసినట్లైతే, అది పిప్పొడి ద్వారా జరుగుతుంది, ఆ పిప్పొడిని దాని మీద యుంచినపుడు, నాకు ఇప్పుడు ఒక గోధుమ గురుగు వచ్చింది. చూడండి? అది గోధుమ వలె కనబడుతుంది, మరియు ఇంకను అది ఒక గురుగైయున్నది. అది నిజమైన జీవము కాదు, అది తిరిగి తన్నుతాను ఉత్పత్తి చేసుకొనలేదు. చూడండి? అది ముందుకు వచ్చింది, కాని అది తన్ను తాను ఉత్పత్తిచేసుకొనలేదు.

176 ఒక గాడిద, ఒక ఆడ గుఱ్ఱముతో సంకరము చేసినపుడు, అది ఒక కంచర గాడిదను కంటుంది, ఆ కంచరగాడిద దానికై అది తన్నుతాను ఉత్పత్తి చేసుకొనలేదు.

177 "ప్రతి మాట దానియొక్క జాతిని ఉత్పత్తి చేస్తుంది." చూడండి, అది ఒక్కసారి సంకరము చేయబడగలదు, అప్పుడు అది ఒక సంస్థగా బయటకు వస్తుంది, ఒక్కసారి, కాని అది తన్నుతాను ఉత్పత్తి చేసుకొనలేదు. అది మరొక సంస్థను కంటుంది. లూథరన్, మరల లూథరన్ తో సంకరము చేయబడలేదు; అది ఒక మెథడిష్టును తెచ్చింది. మరియు మెథడిష్టు ఒక పెంతుకొస్తును తెచ్చింది. చూడండి, అది తిరిగి తన్నుతాను ఉత్పత్తి చేసుకొనలేదు, ఏలయనగా అది చనిపోయింది.. దేవుడు ఒక ఉజ్జీవమును, ఒక సంస్థలో ఎన్నడైనా ప్రారంభించాడా? మీ చరిత్రను చూడండి. ఆయన ఎన్నడూ చేయలేదు. అది ఉజ్జీవము వెనుక నిర్మించబడిన సంస్థయైయున్నది.

178 నీతికరణము అను వర్తమానముతో దైవజనుడైన లూథరు, ముందుకు వచ్చినప్పుడు, ఆయన వెనుక లూథరన్ సంఘము వచ్చియున్నది. వారు ఎన్నడు పైకి నిర్మించబడలేదు.

179 తరువాత దేవుడు జాన్ వెస్లీ అను పేరుతో మరొక మనిషిని పంపాడు, దాని వెనుక ఉజ్జీవము వచ్చింది. వారు ఏమిచేశారు? సంస్థగా మారారు. అది ఎన్నడు దానిని అది తిరిగి తేలేకపోయింది. చూడండి, అది నిర్వీర్యముగా మారింది.

180 హల్లెలూయ! కాని దేవుని యొక్క వాక్యము నిరంతరమూ నిలుస్తుంది! అది సత్యము. అది దాని యొక్క జాతినితెస్తుంది.

181 ఇక్కడ ఒక పెంతెకొస్తు సంఘము దాని యొక్క మార్గము వెంబడి వచ్చింది, అతడు చేయలేడు; అది ఏమి చేసిందో చూడండి. సంస్థగా మారింది. అది తన్నుతాను తిరిగి ఉత్పత్తి చేసుకోలేదు. వారు ఓరల్ రాబర్ట్స్ ను, సమస్తమును దేశమంతా కలిగియున్నా, అది దానిని చేయలేదు. అది తిన్నగా వెనుకకు పాత కంచరగాడిద జాతితోనే వ్రేలాడుతుంది. అది చేయలేదు! దానికి ఎన్ని ఇంజక్షన్లు ఇచ్చినప్పటికీ లెక్కకాదు, అది ఇంకను; అది ఎన్ని ఆత్మ సంబంధమైన కార్యములు కలిగియున్నను, అది ఏమి కలిగియున్నప్పటికి... మీరు, ఇప్పుడు పెద్ద వారైయున్నారు, నేను దేనిని గూర్చి మాట్లాడుచున్నానో మీకు తెలుసు. అది ఎంతమంది భర్తలను మరియు భార్యలను కలిగియున్నప్పటికి లెక్కలేదు, ఇంకేమైనప్పటికి, అది ఎంత మంది చిన్న సహోదరీలను బయట నిర్మించినప్పటికీ, చిన్నసంఘమును సంస్థలను నిర్మించినప్పటికి లెక్కకాదు. అది ఒక ఉజ్జీవమును కనలేదు. అది ముగించబడింది. అది దేవుని యొక్క వాక్యముతో, లోకము అంటు కట్టబడింది, మరియు అది తన్నుతాను తిరిగి ఉత్పత్తి చేసుకొనలేదు. దేవుడు మరొక దానిని ఏదో చేసి ఆయన వాక్యమును ముందుకు నడిపించుట ప్రారంభిస్తాడు; మరియు అది సంస్థగా మారితే, అది కూడా చనిపోతుంది! అది సత్యము. అది దానిని ఉత్పత్తి చేయలేదు, ఏలయనగా అది ఒక సంకరజాతియైయున్నది. అది ఖచ్చితముగా.

182 ఈ రోజు మీ యొక్క సంకరజాతి మొక్కజొన్న వైపు చూడండి, వారంటారు, “అది శ్రేష్టమైన మొక్క జొన్న.” అది ఒక హంతకుడు. అదే నిన్ను చంపుతున్నది. మన శరీరములు దాని కొరకు చేయబడలేదు. మీ యొక్క శరీరములు అసలైన మొక్క జొన్న కొరకు తయారు చేయబడ్డాయి. ఆ కారణమును బట్టియే వారు దృఢముగా యున్నారు. పురుషులు, డెబ్బది లేక ఎనభై సంవత్సరములు దృఢముగా మరియు కరుకుగా జీవించారు. చూడండి, వారు సహజమైన వాటి ద్వారా జీవించారు. ఆ పర్వతముల మీద యున్న ముసలి వారిని చూడండి, వారు అసలైన ధాన్యములు మరియు దుప్పి మాంసము ద్వారా జీవించారు. పట్టణములో యున్న మనిషిని ఇక్కడ యుంచండి, అతడు ముప్పయి లేక నలభై సంవత్సరములకు అతడు దారి వెంబడి ఒలికిపోతున్న వాడుగా యుంటాడు. మృదువుగా? నిశ్చయముగా! నేను ఈ అంశము నుండి వెళ్ళిపోతాను. నేను చేయవద్దా?

183 గమనించండి, అయితే నేను దానిని నీ మీద యుంచుటకు ప్రయత్నము చేయుచున్నాను, అదే నాగరికత, దానినే మనము సంస్కృతి అని పిలుస్తాము సంస్కృతి, మీరు దానిని గూర్చి ఎక్కువ వింటారు. ఇప్పుడు, సంస్కృతిని గూర్చిన నా అంచనాను మీరు ఎన్నడైనా విన్నారా? ఒక కుందేలునే మనిషి చంపలేనంత, తగినంత నరములేని వాడుగాయున్నాడు, కాని ఎవరో దానిని చంపిన తరువాత దానితో కడుపునిండా తింటాడు. కాబట్టి, నేను సంస్కృతి గూర్చి ఆలోచించేది అదే, మీరు చూడండి. అది నిజము, చూడండి. మనము చేయలేము...

184 దేవుడు సంస్కృతి ద్వారా ఒక మనిషి లోనికి రాడు. నీవు అతనిని దేవునిలోనికి సంస్కృతి చేయలేవు. అతడు దేవుని యొక్క భుజముగా దేవుని నుండి పుట్టియున్నాడు, ఎల్లప్పుడూ దేవుడైయున్నాడు, దేవుడు తప్ప ఎన్నడు ఆయన మరొకటిగా యుండడు. నీవు దానిలోనికి సంస్కృతిగా చేయబడలేవు.

185 ఇప్పుడు, వాడు వాడి జాతి యొక్క ఏదెనును, వంకరగా చేయబడిన విత్తనము ద్వారా కలిగియున్నాడు! ఇప్పుడు సాతానుడు తన గొప్ప ఏదెనును తయారు చేశాడు. అది ఏమిటి? సంస్కృతి, సైన్సు, అందమైన సంఘములు, ఎత్తైన గోపురములు, చక్కని మెరుగు దిద్దబడిన బోధకులు, విద్య: "డి ఏ., డి., పి హెచ్.డి., ఎల్ఎల్.డి., డాక్టర్ ఆఫ్ లిటరేచర్, డాక్టర్ ఆఫ్ డివినిటి, డాక్టర్లు!" నీవు దానిని ఉచ్చరించిన ప్రతిసారి, అది అంత ఎక్కువ దూరముగా అతనిని దేవునినుండి తీసుకొని వెళుతుంది, అతనిని సత్యమునకు దూరముగా నెట్టివేస్తుంది. మరియు ఎవరైనా అక్కడ నిలబడి ఇలాంటి మాటలను వాడుట సంఘమునకు ఇష్టము లేదు, అదే, "గుద్దుట, చేదుట, మోయుట, పెద్ద వదులైన సంచులు, వదులు." వారికి ఇష్టము లేదు. వారికి ఏదో అందమైనది కావాలి.

186 దానినే కయీను తన మనస్సులో కలిగియున్నాడు (ఆదిలో వారి యొక్క తండ్రి), భూమియొక్క ఫలములను మరియు పుష్పములను అర్పించాడు, కాని దేవుడు బలి అర్పణను కోరాడు, దేవుని యొక్క ప్రత్యక్షతతోయున్న మనిషికి: అది రక్తమైయున్నది! వారు ఇప్పుడు చెప్పుచున్నట్లుగా అది ఒక బేరిపండు కాదు, ఒక అత్తిపండుకాదు, ఒక జల్దరు పండుకాదు, ఒక ఎర్రని పండుకాదు: కాని అది రక్తమే మనలను ఏదెను తోట నుండి బయటకు తెచ్చింది, ఒక హీనమైన రక్తము, ఒక స్త్రీ తన యొక్క గర్భములో ఒక తప్పు వ్యక్తియొక్క విత్తనమును నాటనిచ్చింది, దానిని ప్రారంభించింది.

187 ఇప్పుడు నేను దేనిని గూర్చి మాట్లాడుచున్నానో, ఈ వర్తమానము సమయానుసారమైనదని, దానిని ఋజువు చేయుట మీరు కనుగొంటారు, ఈ దినమున సంకరము చేయుచున్న, ఒక చురుకైన జాతిని తయారు చేయుచున్న దినములను. సంకరము చేయుటను, చూడండి వృక్షజీవములో చూడండి. పోయిన వేసవిలో‐‐‐

188 అది వేసవిలోయైయున్నది, ఒక చిన్న అడవి జాతిపుష్పమును నేను కలిగియున్నాను (అతడు కొన్ని నిముషములు క్రితము నాకు చూపిస్తున్నాడు, అది నా మనస్సులో కి వచ్చింది), ఒక చిన్న అడవిజాతి పుష్పమును నేను ఇక్కడ మంచము దగ్గర కలిగియున్నాను, నేను రోజుకు రెండుసార్లు, అది సజీవముగా యుండుటకు దానికి నీరు పోయాలి, అది ఒక అంటు కట్టబడిన మొక్క. కాని అది మరొక పసుపురంగు పుష్పమునుండి మూలముగా వచ్చింది, ఈ పుష్పమును తయారు చేయుటకు అది దీనితో అంటుకట్టబడింది.

189 ఆ చిన్న వాడు అక్కడ బయట నిలబడియున్నాడు, నీవు పది అడుగులు నేలలో త్రవ్వినా, కనీసము ఉమ్మివేయుటకు చాలినంత చెమ్మ అక్కడ యుండదు. చూడండి, అది కేవలము మట్టిలో జీవిస్తుంది, అది ఎంతో చక్కగా యుంది, దానికి నీవు నీరు పోయనవసరము లేదు. అది అసలైనదై యున్నది. అది సంకరము చేయబడినది కాదు. దానితో ఏది కలగలుపు కాదు, అది నిజమైన పుష్పము.

190 అయితే ఇది, దేనితోనో కలగలుపైంది, దానికి నీరు పోస్తూయుండాలి మరియు బుజ్జగించాలి, పెంపు చేయాలి. చూడండి? దానికైతే నీవు ఆలాగు చేయవలసిన పని లేదు; దాని మీదకు ఏ పురుగులు రావు. వాటిని తోలివేయుటకు నీవు మందు చల్లాలి, సమస్తము చేయాలి; అప్పుడే దోమలు, ఈగలు దానినుండి వెళ్ళిపోతాయి. నీవు ఆలాగు చేయకపోతే, అది దానిని చంపివేస్తుంది.

కాని దీని మీదకు ఒక్క దోమ దాని దగ్గరకు రాదు!

191 ఓ, అది ఒక నిజమైన, యధార్థమైన, తిరిగి జన్మించిన క్రైస్తవుడై యున్నాడు. నీవు కోరిన దేనితోనైన నీవు అతనిని శోధించవచ్చు. కాని అతడు ఇంకను ఒక క్రైస్తవుడైయున్నాడు. నీవు కోరుకున్నట్లు శోధించవచ్చు, కాని ఆమె ఒక నిజమైన క్రైస్తవరాలైయున్నది.

192 ఇక్కడ యున్న సోదరులలో ఒకరి యొద్దనున్న ఒక స్త్రీ, మీలో కొందరు, మొన్నటి దినమున వారి సంఘము నాకు ఒక ఉత్తరము వ్రాసింది. అన్నది, "బ్రాన్హాం సోదరుడా, నా తండ్రి నన్ను బేస్ బాల్ గేమ్ ఆడుటకు నన్ను వెళ్ళనిచ్చుటలేదు, ఆమె అన్నది మనము నమ్ముతాము..." పన్నెండు సంవత్సరములు బాలిక, "బ్రాన్హాం సోదరుడా, నీవు దేవుని యొక్క వాక్యమును కలిగియున్నావని మేము నమ్ముతాము, ఇప్పుడు నీవు మాకు ఏమి చెపుతావు." అన్నది, "ఒక రకముగా నాన్న తప్పుయైయున్నాడా. కాని," చెప్పండి, "నీవు ఏమి చేపుతావో అది నేను నమ్ముతాను." ఇప్పుడు, ఆ తియ్యని చిన్న బాలిక, చూడండి.

193 కాబట్టి నేను అనుకొన్నాను, "సరే," నేనన్నాను, "హానీ, చూడు, నీవు ఒక క్రైస్తవరాలువైయున్నట్లైతే. నీవు ఎక్కడైనను ఒక క్రైస్తవరాలువే. నీవు ఎక్కడ యున్నప్పటికి లెక్కకాదు, నీవు ఇంకను ఒక క్రైస్తవరాలువైయున్నావు. కాని," నేనన్నాను, "నీవు చూడు, ఆ బాస్కెట్ బాల్, అదే స్థలములో, నాన్నగారు. ఆలోచించునది ఏమనగా, పిల్లలు ప్రతిజ్ఞ చేసి, ఆ విధముగా ముందుకు వెళ్తున్నారు. నీవు ఒక క్రైస్తవరాలువని నేను ఇంకను నమ్ముచున్నాను. కాని నీవు చూడు, నాన్న నీకంటే మరి ఎక్కువుగా జీవితములో వృద్ధిచెందినాడు. చూడు?" ఇప్పుడు, నేనన్నాను, "ఇప్పుడు నీకు పన్నెండు సంవత్సరములు మరియు నీ చెల్లికి నాలుగు సంవత్సరములన్నావు, నీవు పేపరు బొమ్మలను కత్తిరించుమని కోరుతుంది. 'ఓ, ముందుకు వెళ్ళుము. పేపరు బొమ్మలను కత్తిరించుటకు నాకు సమయము లేదని నీవంటావు.' చూడు, నీవు మరెక్కువగా నీ చిన్న సహోదరి కంటే వృద్ధి చెందావు."

194 ఇప్పుడు సంఘము అక్కడే తప్పక యుండవలసియున్నది, ఇంకా ఎక్కువగా దేవుని యొక్క వాక్యములో వృద్ధి చెందవలసిన యున్నది, మెథడిష్టుకాదు, బాప్టిస్టు కాదు, పెంతెకొస్తు కాదు, ప్రెస్బిటేరియన్ కాదు; కాని వాక్యములో, దేవుని యొక్క కుమారులు మరియు కుమార్తెలుగా వృద్ధి చెందవలసియున్నది. హా! మంచిది. మంచిది. వర్తమానము కాలానుసారముగా, ఋజువు చేయబడింది.

195 సైన్సు ద్వారా, అతని శాస్త్రీయ పరిశోధన ద్వారా, మీరు చూడండి, వారు సమస్తమును వంకరగా చేయుటకు, ఒక భిన్నమైన విత్తనమును తయారు చేయుటకు, ఒక భిన్నమైన దేనినో తయారు చేయుటకు ప్రయత్నించారు.

196 మన సహోదరీల వైపు చూడండి. వారు ఎంత చక్కగా కనపడుచున్నారో కొద్ది సేపటి క్రితము నేను ఎత్తిచూపాను. ఓ, నీవు వారిని ప్రపంచ పోటీలో ఈ గ్లోరియ శ్వాన్ సన్ కొందరితో, ఈ కాలిఫోర్నియా లోని, సగము నగ్నమైన దుస్తులు ధరించిన వారితో వారిని నిలబెట్టినట్లైతే, వారు దానికి ఒక పది లక్షల మైళ్ళు దూరములో తప్పిపోతారు. అయితే వారి యొక్క పేరు, పేరు ప్రఖ్యాతులు గ్రంధములో లేదు, అది జీవగ్రంథములో యున్నది, చూడండి, హ, హ. “ఒక దీనమైన మరియు సాత్వీక మైన ఆత్మ, దేవునికి ఒక గొప్ప సంపదయై యున్నది.” మన స్త్రీల గురించి బైబిలు చెప్పినదేమనగా, “భర్తలకు లోబడుట ద్వారా, మాధుర్యమైన, దీనమైన మరియు సాత్వీకముతో తమ్మును తాము అలంకరించుకోవాలి.” అదే దేవుని యొక్క దృష్టిలో గొప్ప వెలయైయున్నది. చూడండి, అది సత్యము.

197 ఇక్కడ యున్న వారందరూ కాదు, వారు చేసినది అదియే, మాక్స్ కంపెనీవారు స్త్రీలను భాహ్యముగా సౌందర్యముగా చేసారు, అది సాతానుడై యున్నది. ఆ సరుకంతా దయ్యమునదై యున్నది. మీకు అది తెలుసా? నిశ్చయముగా. అది అంతా దయ్యమునదైయున్నది.

198 నా భార్య చక్కగా యవ్వనస్థురాలుగా యున్నప్పుడు, ఆమె రంగులు వేయలేదు. లేదు. మోకాళ్ళు క్రింద వరకు బట్టలతో, అలా ఆమె పైకి వచ్చింది, నేను ఆమెకు యేసునామములో బాప్తిస్మమును ఇచ్చాను, చూడండి. కాని ఇప్పుడు ఆమె వృద్ధురాలగు చున్నది, ఆమె అన్నది, “నేను ఎంతో ముడుతలు పడిపోతున్నాను.”

199 నేనన్నాను, “నీకు తెలుసా, నీవు వృద్ధురాలు వగు చుండగా, నా కళ్ళు మసకగా మారుతున్నాయి, మరియు ఇది వరకు నీవు ఎలా యుండి యున్నావో నాకు గుర్తున్నది, మరియు నా హృదయములో నాకు తెలుసు, ఒక దినమున నీవు ఎలా యుండబోవు చున్నావో నాకు తెలుసు. చూడు? చూడు? చూడు, తియ్యని మరియు నిమ్మళమైన ఆత్మను కలిగియున్న నీవు, దేవుడు ఒక దినమున తిరిగి ఏకముగా మనలను ఆలాగునే చేయబోవుచున్నాడు. అది అదే, తరువాత అప్పుడు మనము ఇక ఎన్నటికిని మారము.” కాబట్టి ఎందుకు---

200 కాని, మీరు చూడండి, నోవహు దినములలో దేవుని కుమారులు నరుల కుమార్తెలను చూసినపుడు, వారు చక్కగా యున్నారు, అప్పుడు వారు వారి కొరకు స్త్రీలను, భార్యలుగా తీసుకొన్నారు. చూడండి, దేవుని కుమారులు నరుల కుమార్తెలను చూశారు. 'ఏలయనగా వారు లైంగికముగా ఆకర్షణీయముగా యుండునట్లు వస్త్రములు ధరించారు: వారు స్త్రీలను మోహించి, వారి కొరకు వెళ్ళారు, చూడండి.

201 దానికి పైగా దేవుని యొక్క కుమారులైన మీరు కనబడుటను బట్టి నేను కృతజ్ఞుడను, చూడండి, ఆ స్త్రీలు ఎలా తమ్మును తాము తయారు చేసుకొనుచున్నారో, చూడండి?

202 కాని అది ఏమిటి? అదంతా చక్కదనము. అది సంకరము చేయుట. వారిలో కొందరిని తీసుకొని వారి ముఖములు కడగండి, వారు ఎలా కనబడతారో నీకు తెలియదు. చూడండి? అది సత్యము. ఒక రంపపు బ్లేడుతోనే పోరాడేటంత

కోపమును నీవు కలిగియుండవచ్చు, రోతగా, ముక్కోపిగా, మురికిగా వుండవచ్చు, ఇతర పురుషునితో పరుగులు తీస్తావు.

203 నా భార్యయైనా, నేను లెక్క చెయ్యను, ఏ స్త్రీలోయైనా నేను నమ్మకత్వమును గౌరవిస్తాను. నేను చిన్న బాలుడిగా యుంటిని, నేను ఎల్లప్పుడూ చెప్పాను, "ఒక నల్లజాతి స్త్రీ నమ్మకముగా యుండగోరినట్లైతే, నేను ఆమెను ఆ మార్గములో యుంచుటకు నేను నా యొక్క చివరి రక్తపు బొట్టును చిందిస్తాను." ఏది యధార్థమో దానిని గౌరవిస్తాను, నిజమైన కార్యము. నా జీవితమంతా దాని ద్వారా జీవించుటకు నేను ప్రయత్నము చేశాను. అప్పుడు నేను యవ్వనుడను. ఇప్పుడు నేను వృద్ధుడను, నేను, నా ఆలోచనలు ఒక్క రవ్వంత మారలేదు. చూడండి?

204 సైన్సు, అదే నమూనాలో హవ్వచేసింది, ఆమెను వంకరగా చేయుటకు వాడు సంఘమునకు కూడా అదే చేసాడు. మనము కలిగియున్న ఈ అధునాతన ఏదెనులో, వాడి యొక్క సంకరజాతి సంఘము ద్వారా, వాడి ప్రణాళికలను కొనసాగించాడు. మనము ఒక శాస్త్రీయ ఏదెనులో జీవించుచున్నాము, సాతాను ని ఏదెను, ఒక శాస్త్రీయ ఏదెను.

205 మీరు కోరినట్లైతే నేను మీకు దానిని ఎత్తి చూపిస్తాను. యెషయా 14:12 లో చూడండి, 12 మరియు 14 వచనములు.

> ...సాతాను తనలో తాను అనుకొన్నాడు, మహోన్నతునికి పైగా నన్ను నేను హెచ్చించుకొంటాను.
>
> వాడు ఒక రాజ్యమును కలిగి, దేవుని యొక్క కుమారులు సహితము వాడిని ఆరాధించాలని కోరాడు.

206 ఖచ్చితముగా వాడు చేసినది అదియే. వాడు దానిని సంఘము ద్వారా, మతము ద్వారా, ఆదిలో మతమును ప్రారంభించినట్లు గానే చేసాడు. వాడు దానిని చేసాడు.

207 ఇంకా ప్రవక్తయైన పౌలు చూసాడు, 2థెస్స 2వ అధ్యాయము లో ఈ దినమున యున్న గొప్ప శాస్త్రీయ ఏదెనుగా అది రూపుదిద్దుకొనుటను, సైన్సు, విద్య నాగరికతను, చూసాడు. చివరిగావాడు, తనకై తాను, ఐక్యసంఘముల ఉద్యమముగా రూపుదిద్దబడి, అక్కడ అన్ని సంఘములు అతనికి నమస్కారము చేస్తాయి. అది ఏమిటో చూడండి? అదే మోసము చేయు ఆత్మ, ప్రజల మధ్యలో పని చేయుచున్నది; దేవుని యొక్క కుమారులు, దేవుని యొక్క పోలికలో చేయబడ్డారు; మరియు నరుల యొక్క కుమార్తెలు నరుల పోలికలో చేయబడ్డారు, వాడు హవ్వకు చేసినట్లుగా వారు అబద్ధమును తీసుకొన్నారు, వాడి సొంత శాస్త్రీయ, విద్య, నాగరికత, అను ఎత్తుగడల ద్వారా, తనకు తాను ఒక అధునాతన, శాస్త్రీయ మరణపు ఏదెను వచ్చువరకు. తన్ను తానూ రూపుదిద్దుకొన్నాడు.

208 అక్కడ, దేవుడు వాక్యము ద్వారా మరణములేని ఏదెనును కలిగి యుండునట్లుగా మాట్లాడాడు; సైన్సు లేదు, విద్య లేదు, ఈ రోజు మనము కలిగియున్నట్లుగా, లేక నాగరికత లేదు.

209 ఇప్పుడు మీరు చూశారా, దానిని గ్రహించారా? చూడండి, ఇప్పుడు వాడు తన ఏదెనును కలిగియున్నాడు. సంఘములన్నిటి వైపు చూడండి, వాడిని ఆరాధిస్తున్నారు. రెండవ థెస్సలోనికయులో ఇక్కడ అతడు చెప్పాడు

...తాను దేవుడనని తన్ను కనపరచుకొనుచు, దేవుని ఆలయములో కూర్చుండును,...

*మరియు అందరూ... జగత్తు పునాదికి ముందే గొర్రె పిల్ల యొక్క జీవ గ్రంథములో...ఎవరెవరి పేర్లు వ్రాయబడలేదో, వారందరూ భూమిమీద వాడికి నమస్కరిస్తారు.*

210 చూడండి, అది ఒక అధునాతన ఏదెను. ఇప్పుడు వాడు తనకై తానుగా ఏమి చేస్తున్నాడు? వాడు తన్ను తానే నడుపుకొనుచున్నాడు, వాడి యొక్క గొప్ప చివరి భక్షణ, రోము, ఏదెను స్థలము.

211 మొన్నటి దినమున పోపు ఎక్కడకు వచ్చాడో మీరు చూశారా? ఆ పదమూడులన్నియు అప్పుడే ఎలా సంభవించియున్నవో, మీరు గమనించారా? అతడు పదమూడు మాటలు మాట్లాడాడు, పదమూడు మంది సంస్కారమును తీసుకొన్నారు, యంకీ స్టేడియంలో మాట్లాడాడు, అది పదమూడు, సమాస్తము పదమూడే.

212 మన దేశము యొక్క నంబరు పదమూడు, ప్రకటన 13వ అధ్యాయములో ప్రత్యక్షమవుతుంది; పదమూడు చారలు, పదమూడు నక్షత్రాలు, పదమూడు కడ్డీలు, నాణెముల మీద పదమూడు నంబర్లు, నాణెములమీద పదమూడు, నక్షత్రములలో సమస్తము పదమూడే, ఒక స్త్రీ.

213 స్త్రీకి శిరస్సైన పోపు ఇక్కడకు వచ్చాడు; సైన్సు యొక్క అబద్ధపు వధువునకు, అబద్ధపు క్రీస్తు విరోధి. అదే మన పశ్చిమ ప్రపంచమైన అమెరికా, ప్రపంచమును శాస్త్రీయ ప్రగతిలోనికి నడిపించింది. అతని యొక్క శాస్త్రీయ సంఘములోనికి, ఆమె యొద్దకు వస్తున్నాడు, చూడండి, ప్రొటెస్టెంటు వారందరూ పదమూడు మీద అతనికి నమస్కరించు చున్నారు. మీరు దానిని చూశారా? సమస్తమూ పదమూడై యున్నది. మన దేశమంతా, సమస్తము పదమూడై యున్నది, ఒక స్త్రీ యొక్క ప్రపంచము. చూడండి, మనమిక్కడ యున్నాము, మనము దానిని పొందాము. ఏదెను తోటలో అది ఒక స్త్రీ యొక్క ప్రపంచముగా మారింది, కాని ఒక రోజు అది దేవుని యొక్క ప్రపంచముగాయుంటుంది. ఇప్పుడు గమనించండి.

ఇప్పుడు, ఈ ప్రవక్తలందరూ కూడా దానిని గూర్చి ముందే చెప్పారు.

214 ఇప్పుడు మరల అంతా తిరిగి, దేవుడు జలముల పై అల్లాడుటకు ముందు యుండినట్లుగానే, ఒక ఆత్మ సంబంధమైన గలిబిలిగాయున్నది. నిశ్చయముగా, అది కలిగియున్నది.

215 ఇక్కడ గమనించండి, రెండవ ఏదెను మొదటి దానివలె మాదిరిగా చేయబడింది, సాధ్యమైతే ఎన్నుకొనబడినవారిని సహితము మోసగించుటకు. ఇప్పుడు దానిని గమనించండి. కొన్ని నిమిషములలో ఇక్కడ నేను దానిని పోల్చబోవుచున్నాను. ఇప్పుడు నేను ఆపవలసియున్నది; 'ఏలయనగా పదకొండు గంటలు కావస్తుంది, కాబట్టి వినండి. అక్కడ రెండు ఏదెనులు, ఈ ఏదెను ఎలా మాదిరిగా చేయుటకు ప్రయత్నించినదో, ఆదిలో సాతాను నిజమైన ఏదెను లో హవ్వకు చేసినట్లుగానే, మొదటి ఏదెను. కొంచెము వాటిని గమనించండి, ఇప్పుడు ఏకముగా మాదిరి చేయబడ్డాయి. చూడండి, ఇప్పుడు మనము దానిని

పొందాము, మనము జీవించుచున్న ఒక శాస్త్రీయ ఏదెను, ప్రతియొక్కరు గ్రహించారా. చూడండి? ఇప్పుడు, ఇది దేవుని ఏదెనుకాదు.

216 దేవుని యొక్క ఏదెను సైన్సు ద్వారా, విద్య ద్వారా, నాగరికత ద్వారా రాదు. అది వాక్యము ద్వారా వస్తుంది, చూడండి, అవన్నియు లేనట్లుగానే పిలుచుచున్నది. గమనించండి, ఏదెను తోటలో-‐‐వాటిని కొంచెము పోల్చుదాము. ఇప్పుడు గమనించండి.

217 పురుషుడు మరియు అతని భార్య (ఏదెను తోట యొక్క శిరస్సు), ఆ జంట దిగంబరులుగా యున్నారు, మరియు వారు దానిని ఎరుగరు. అది నిజమేనా? దేవుని యొక్క ఏదెనులో, ఆ జంట దిగంబరులుగాయున్నారు, అది వారికి తెలియదు.

218 ఇప్పుడు మరల వారు దిగంబరులైనారు, అది వారికి తెలవదు. ప్రకటన 3వ అధ్యాయములో లవొదికయ సంఘకాలము.

ఏలయనగా నీవు‐‐‐ దిగంబరుడవు, దిక్కుమాలినవాడవు. దరిద్రుడవు, దౌర్భాగ్యుడవు, గ్రుడ్డివాడవు, మరియు దానిని ఎరుగవు.

219 ఇప్పుడు, దేవుని యొక్క ఏదెనులో, వారు దిగంబరులైయుండి, దానిని ఎరుగక యుండిరి, ఇప్పుడు సాతానుని ఏదెనులో, సైన్సు ద్వారా, విద్య ద్వారా, వారు మరల దిగంబరులైయున్నారు, దానిని ఎరుగక యున్నారు. ఎలాటివంకర!

220 ఈ రోజున చూడండి. ఒక పురుషుడు తన భార్యయొక్క అడుగు వస్త్రములను ధరిస్తున్నాడు: మరియు ఆమె అతని యొక్క వస్త్రములను ధరించుటకు ప్రయత్నిస్తున్నది. అతడు ఆమె వలె అతని యొక్క వెంట్రుకలను ఎదుగనిచ్చుటకు ప్రయత్నించుచున్నాడు; ఆమె అతని వలే ఆమె యొక్క వెంట్రుకలను కత్తిరించుచున్నది. ఓ, ఓ, ఓ, మై! పురుషుడు స్త్రీ వలె యుండుటకు ప్రయత్నించుచున్నాడు, స్త్రీ పురుషునివలె యుండుటకు ప్రయత్నించుచున్నది, ఒక వంకర!

221 దానినే సంఘము చేయుచున్నది, అదే కార్యము, లవొదికయ సంఘ కాలము. గమనించండి.

222 వారు దిగంబరులైయున్నారని తెలియక పోవుటకు కారణమేమనగా, ఆదియందు, వారిపై పరిశుద్ధమైన ముసుగుయున్నది. అది వారికి తెలియదు. పరిశుద్ధాత్ముడు వారి నేత్రములపై యున్నాడు, వారు వారి యొక్క సహోదరుడు, సహోదరి వలె తప్ప మరేమియు చూడలేదు. నియమములు, వారు దిగంబరులైయున్నారని వారికి తెలియదు. పరిశుద్ధాత్ముడు!

223 ఇప్పుడు అపవిత్రాత్మ, అపరిశుద్ధత, శరీరవాంఛ, వారిని ముసుగు వేసింది; విద్య, సైన్సు, "ఎందుకు, ఇది శాస్త్రీయ యుగము. పొట్టి బట్టలు ధరించుట, అది ఎంతో చల్లగా యుంటుంది." ఇండియన్లు దానికంటే శ్రేష్టముగా మీకు బోధిస్తారు, చల్లగా యుండుటకొరకు వారు ఒక దుప్పటి కప్పు కొంటారు, చూడండి, దానిని మీద వేసుకొంటారు. చూడండి, విద్య పరిపూర్ణముగా ఒక సమయమునకు తిరిగి వచ్చింది, వారు ఆలోచించేది వారిని నాగరికతకు, సంస్కృతికి తెచ్చింది, వారిని తిరిగి అజ్ఞానములో యుంచింది, వారు మొదటి స్థానములో యున్న దానికంటే అధ్వాన్నముగా యున్నారు.

224 చదువులు, విద్య, పాఠశాల వైపు చూడండి! మొన్నటి రాత్రి ఆ విశ్వ విద్యాలయము వైపు చూడండి, ఆ బాలురు! ఆ విశ్వవిద్యాలయములో యవ్వనస్థులద్వారా, యవ్వనాండ్రు, ఎంతమంది చిన్న బిడ్డలను కనుచున్నారు! నీవు ఆలోచించుము! "అది బజారు చెత్త," అని నీవంటావు. ఆ బాలురు, ఆ "ఇరవైఒక్క మణులు," అని వారిని పిలుస్తారు, పెదాలకు రంగు వేసుకొని, జుట్టు వ్రేలాడ దీసుకొను చున్నారు, నొక్కులుగా జుట్టును మెలివేసి వ్రేలాడనిచ్చుచున్నారు. దానినే వారు చెప్పారు. మురికిమెడలు కలిగిన మురికి వారు! నీవంటావు, "సరే, అది వీధిలోని చెత్త." అవును అది అదియేనా? అదే విశ్వవిద్యాలయపు విద్యార్థులు.

225 మొన్న రాత్రి, వారు బాగా త్రాగారు. వారికి ఏమి చేయాలో అర్థము కాలేదు, కాబట్టి, వారు తన్ను కొన్నారు. త్రాగుడు, వ్యభిచారము, అలా సమస్తమూ, అది వారికి చాలదు. వారు సీసాలు బ్రద్దలుగొట్టారు, స్త్రీలువున్న యొద్దకు పరుగెత్తి, తలుపులు బాది, వారు బయటకొచ్చినపుడు వారిని వారి ముఖముమీద గుద్దారు. ఒక బాలిక యొక్క కన్నును పూర్తిగా కోసి వేసారు, వారిలో అనేక మంది జీవించుటకు లెక్కకు రారు. వారు దానిని బయటకు వెళ్ళనిస్తారని నీవు అనుకొంటావా? లేదు.

226 ఇద్దరు కుర్రవాళ్ళు వీధిలో క్రిందికి పైకి ఎగురుచు స్వారీచేస్తున్నారు, ఇద్దరు వివాహమైన స్త్రీలు మెట్లు మీద కూర్చొన్నారు, పోలీసులువచ్చి వారిని జైలులో పెట్టారు. వారి పెద్ద బయటకు వచ్చాడు. ఆ సమస్తము ఆ విశ్వవిద్యాలయము నుండియే దానికి బలము నిచ్చుచున్నది. ఆ ఒక పనియే వారు అక్కడ కలిగియున్నారు. వారన్నారు, "వారు మా పిల్లలు. మీరు వారిని బయటకు వదిలిపెడతావు." వారు వారిని బయటకు వదులుచున్నారు.

227 అక్కడే నీవున్నావు: నాగరికత, విద్య, మరణమునకు మరియు విచ్ఛిన్నతకు, నరకమునకు దారి తీస్తుంది. ఆ సరుకును గూర్చి నీవు వినవద్దు. ఇప్పుడు గమనించండి.

228 హవ్వ ప్రపంచము ఎలా యుంటుందో చూచుటకు, కొంచెము ముక్కుతో పొడవవలసిన యుండెను. మీకు తెలుసా, ఎన్నోసార్లు, "మనము దానిని కొంచెము ధరించవల్సి యుంటుంది." లేక నా భావము మీకు తెలుసా, కొంచెము చూచుటకు ముక్కులో పొడుస్తాము. ఇప్పుడు పరిశుద్ధ యోహాను- - -

229 యోహాను 2:15 లో, దేవుడన్నాడు, "నీవు లోకమును ప్రేమించినట్లైతే, కనీసము దేవుని యొక్క ప్రేమ నీలో యుండదు." ఆ బయట కార్యములు చనిపోయినవి. నీవు సున్నతి చేయబడ్డావు, దాని నుండి కోసి వేయబడ్డావు. నీకు లోకకార్యములు అవసరము లేదు, నీవు వాటికి చనిపోయావు. మృతమైనది ఏదియు నీకు ఇష్టము లేదు. అది క్రుళ్ళిపోయింది. అది వాసన వస్తుంది. సజీవమైనది ఎలా అలాటి మురికి దానిని కోరుకుంటుంది? చూడు, నీవు క్రీస్తులో సజీవమైనావు. వాక్యము నిన్ను సజీవునిగా చేస్తుంది.

230 మై, విద్య అని పిలువబడు ఈ దినమున మనము జీవించుటను నేను తలంచినపుడు, నీకు కనీసము ఒక డాక్టర్ పట్ల, అలాంటిది యుంటేనే కాని, కనీసము నీవు వేదిక మీదకు వెళ్ళలేవు.

231 ఒకసారి యుద్ధమునుండి బయటకు వస్తున్న ఒక యాజకుడిని గూర్చి అది నాకు గుర్తు చేస్తుంది. అతడన్నాడు "బ్రాన్హాం సోదరుడా," (అది తిన్నగా మొదటి ప్రపంచయుద్ధము తరువాత.) ఆ సేవకుడన్నాడు "సార్జంట్ నా దగ్గరకు వచ్చి ఇలా అన్నాడు, 'యాజకుడా, నీవు యుద్ధమునకు నాతో పాటు స్వారీ చేస్తావా, అది ఆర్ గొన్నె,'" ఫ్రాన్స్ లోకి, లోరైన్, లాసల్లా, మీకు తెలుసా. "నేను ఆ బయట ఆర్ గొన్నె అరణ్యము లోనికి వెళ్ళాను." అతడన్నాడు, "పేలిపోయిన అనేకమైన ట్యాంకులను గూర్చి అతడు మాట్లాడుచున్నాడు."

232 అన్నాడు, "అది ఈస్టరు ఉదయమున," "నేను నర్సుతో లోపలకు నడిచాను, మరియు ఆమె ఆ గులాబి పుష్పములను గాయపడిన బాలురకు ఇచ్చుచున్నది, ఒక అమెరికన్ చేసినట్లుగా, ఆ బాలురు గులాబి పుష్పములను లాగుకొని ఏడ్చి విలపించారు, 'ఏలయనగా అవి ఇంటియొద్ద నుండి వచ్చియున్నవని వారికి తెలుసు." చూడండి, అది గృహమునుండి వచ్చింది.

233 వాక్యముతో మనము చేసేది అదేనని నేను ఆలోచిస్తాను, చూడండి, దానిని లాక్కోవటం, "ఓ దేవా!" అది ఇంటి నుండి వస్తుంది, చూడండి.

234 అన్నాడు, "నేను నా హృదయములో చక్కగా భావించాను..." అతడన్నాడు, "నేను అక్కడకు వెళ్లి చెప్పాను...ఎన్ని ట్యాంకులు పాడైపోయి యున్నాయో, లెక్కించుటకు కెప్టెన్ బయటకు వెళ్ళాడు." అన్నాడు, "పరిశుద్ధాత్ముడు, 'ఆ చిన్న బండదగ్గరకు వెళ్ళమని చెప్పాడు.'" అతడు చుట్టూ చూసి అన్నాడు, "వారు క్లోరిన్ గ్యాస్ ను మరియు అ ఆవగింజను, విసిరివేశారు." "అది ఆకులన్నిటిని కాల్చివేసింది అక్కడ సజీవమైనది మిగిలియుండలేదు, అక్కడ అది ఈస్టర్ యైయున్నది!" అతడన్నాడు, "ఎలాటి ఈస్టరు! ఎలాటి ఈస్టర్, అక్కడ కనీసము గడ్డి, మరేమియులేదు," ఏదో ఆ బండ యొద్దకు అతనిని ఆకర్షించిందని అతడు చెప్పాడు. అతడు ఆ బండను పైకి లాగాడు, "అక్కడ ఒక చిన్న ఈస్టర్ పుష్పమున్నదని, ఆ విషకరమైన గ్యాస్ అంతటి గుండా అది బండ క్రింద ఉంచబడియున్నది చెప్పాడు." "నేను తలంచాను, 'ఓ దేవా, ఆ విషమంతా గతించిపోవు వరకు, యుగముల బండ క్రింద నన్ను దాయుము, అదిగో ఆ దేశములో నన్ను పుష్పింపనిమ్ము.'"

235 మీరు కోరినట్లైతే, ఇక్కడ మనము ఆగుదాము, 'ఏలయనగా నా దగ్గర ఎంతో యుంది, నేను ఎన్నడు దాని యొద్దకు వెళ్ళలేదు, ఎలాగైనా, వాటిని చూడండి. కాబట్టి నేను బహుశ మరల తిరిగి వచ్చి, దానిని మీకు ఇస్తాను.

236 ఓ, "*ఒక ఆలోచన పరుని వడపోత సాధనము,*" అను వర్తమానమును మొన్నటి రాత్రి నేను ఫోనులో బోధించియున్నాను. మీరందరూ దానిని చదివారు. చూడండి, "ఒక పరిశుద్ధుని రుచిని అది ఉత్పత్తి చేస్తుంది," సోదరులారా, ఆలోచించండి. మీరు ఏమిచేసినను, ఆలోచించండి ఎఫెసీ 5:26 లోచెప్పినట్లుగా.

237 మనము ముందు నిర్ణయమును గూర్చి మాట్లాడియున్నాము. మీరు చూడండి, అది అనేక మందిని తొట్రిల్లునట్లు చేస్తుంది. అది దేవుని వాక్యమైయున్నది. ఆయన దానిని వాడతాడు, "ఏలయనగా దేవుని యొక్క వాక్యము ద్వారా మనము ముందుగానే నిర్ణయించబడినాము," నీవు ముందుగా నిర్ణయించబడినపుడు, ఎందుచేత, అది సంభవించవలసియున్నది, ఏలయనగా

అది అదియే. ఆది నుండియు నీవు ఏమి చేస్తావో దేవుడు ఎరిగియున్నందున, దేవుడు నిన్ను ఎన్నుకొన్నాడు.

238 విద్యతో, విషముతో, "అలాటి సరుకుతో నీవు ఇలా యుండాలని, '' నీవు అధునాతనముగా యుండాలని," సాతాను నీ మీద మందు చల్లనీయవద్దు. దేవుని యొక్క కుమారులు మరియు దేవుని యొక్క కుమార్తెలుగా తప్ప, మరే విధముగాను నీవు యుండవలసిన పనిలేదు. నీవు దేవుని యొక్క వాక్యము ద్వారా జన్మించినట్లైతే, నీవు జన్మించావు. ఆ మందు చల్లుటను గమనించండి. నీవు ఒక మంచి విత్తనాన్ని తీసుకొన్నట్లైతే, మరియు దాని మీద మందు చల్లినట్లైతే, అది దానిని చంపివేస్తుంది. ఈ సంఘశాఖా సంబంధమైన సరుకును నీవు దాని మీద చల్లినపుడు, అది అసలైన వాక్యము యొక్క ప్రభావమును చంపివేస్తుంది. "నీవు దీనిని చేయాలని, ఎందుచేత, ఇతర బాలికలు దానిని చేస్తున్నందున, ఇతర మనుషులు దానిని చేస్తున్నందున." నీవును చేయలన్నప్పుడు, నీవు దానిని నమ్మవద్దు. అది నీపైయున్న దేవుని వాక్య ప్రభావమును చంపివేస్తుంది. అది నీకు తెలుసు.

239 మన అంశము చెపుతుంది, "మీరు లోక మర్యాద పాటించవద్దు," మందు చల్లనీయవద్దు, "కాని రూపాంతరము చెందుడి," నీలోని విత్తనము ద్వారా.

240 ఈనాటి ప్రజలు కనీసము అక్కడ దేవుడు యున్నాడని నమ్మరు. అది మీకు తెలుసా? వారు ఆ రీతిగా ప్రవర్తిస్తారు. ఇప్పుడు, నేను వారిని బుద్ధిహీనులని పిలుచుటలేదు, కాని వారు ఆ రీతిగా ప్రవర్తిస్తారు. ఏలయనగా, కీర్తన 14:1 చెపుతుంది, "దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు." నీవు ఒక వ్యక్తిని బుద్ధిహీనుడని పిలువరాదు. కాని వారు నిశ్చయముగా వారి వలె ప్రవర్తిస్తారు, దేవుడు లేడన్నట్లుగానే వారు ప్రవర్తిస్తారు. ఈ వాక్యము మరువబడింది.

241 చూడండి, మొన్నటి దినమున, ఆ గదిలో టెలివిజన్ లో ఒక భక్తి సంబంధమైన కార్యక్రమము వస్తుంది, దానిని గమనించటానికి బిల్లీ లేక కొందరు నన్ను పిలిచారని నేను అనుకొంటాను.

242 మాకు టెలివిజన్ లేదు. నా గదిలో ఎన్నడు ఒకటి అక్కడ యుండదు. వాటిని నీవు కోరుకున్నట్లైతే, అది నీ యిష్టము. కాని దేవుడు దానిని చేయవద్దని నాకు చెప్పాడు.

243 మేము ఇక్కడ నుండి వెళ్లిపోయినపుడు, అక్కడ తియ్యని ఒక వృద్ధ సహోదరి గృహమును అద్దెకు తీసుకొన్నాము, ఆమెకు టెలివిజన్ వున్నది. ఆమె ఇంటిని అద్దెకు ఇచ్చుటకు వారు దానిని కలిగియుండవలసి యున్నది. ఒక భక్తి సంబంధమైన కార్యక్రమమును, వారిని చూడనిచ్చాను, వారు అక్కడ సువార్త పాటలు పాడుచున్నారని, నన్ను వారు పిలిచారు.

244 నీవు ఒక గుంపు రిక్కీల గురించి మాట్లాడితే, వారు అక్కడ అలాగే చేసారు, తమ్మును తాము సువార్త గాయకులని పిలుచుకొంటారు! అది యేసు క్రీస్తుకు అవమానమైయున్నది, వారు ఏ విధముగా తమ్మును తాము కుదుపు కొన్నారో, ఒకరి మీద ఒకరు పడుచున్నారు, రిక్కీలను, జుట్టు కత్తిరింపును సమస్తమును కలిగియున్నారు, మీకు తెలుసా. అది ఒక వెక్కిరింతలుగా కనబడియున్నది.

245 కయీను నిశ్చయముగా అలాటి వ్యక్తియే, క్రియారూపకమైన భక్తి, కాని అతడు అతనిలో తప్పు విత్తనమును కలిగియుండెను, చూడండి, అందుచేత అది సర్పము యొక్క సంతానమును తెచ్చింది. ఏదెనులోని ఈ విత్తనము మీద సాతానుడు బుసకొట్టాడు మరియు ఒక కయీనును ముందుకు తెచ్చాడు. వాడు దాని మీద అతని విషాన్ని ఉంచాడు.

246 కయీనుకు దేవుని పరిపూర్ణ చిత్తము తెలుసు. దేవుని యొక్క పరిపూర్ణ చిత్తమును అతడు ఎరిగియుండెను. ఎందుకు? అతడు దానిని చేయుటకు నిరాకరించాడు; అప్పుడు అతడు సర్పసంతానముగా ఋజువు చేయబడ్డాడు. దేవుని యొక్క పరిపూర్ణ చిత్తమును చూసినపుడు, అతడు దానిని నిరాకరించాడు. హేబెలు యొక్క వర్తమానమును సత్యమని దేవుడు ఋజువు చేయుటను అతడు చూసాడు. దేవుడు అతనితో ఏమి చెప్పాడు? ఆయనన్నాడు, “నీ తమ్ముడు చేసినట్లు చెయ్యి, నీ తమ్ముడు ఆరాధించినట్లు——ఆరాధించు అప్పుడు నీవును బాగా చేస్తావు.” కాని మీరు చూడండి, పరిపూర్ణ చిత్తమును అతడు చూచిన తరువాత, దానిని అతడు ఇష్టపడలేదు. చూడండి, అతడు దానికి ఏదో కలపాలని చూశాడు.

247 ఈ వేదాంత పండితులు బైబిలును చూస్తారు, వారు దానిని చదువుతారు, కాని దానిని చేయుట వారికి ఇష్టము లేదు. చూడండి? అది సర్పసంతానమును చూపుతుంది. వారు దానిని చూసియున్నారు. అది ఎంతో సామాన్యముగా ప్రజలముందు సత్యమని ఋజువు చేయబడింది, కాని ప్రజలు దేవుని యొక్క వాక్యమునకు తగ్గించుకొనుట, ఎంతో కష్టముగా కనబడింది.

248 మీరు స్త్రీలతో, బాలికలతో, పొడవైన వెంట్రుకలను కలిగియుండుటను గూర్చి మాట్లాడుచున్నప్పుడు, వారంటారు “నీవు ఎందుకు పొడవైన వెంట్రుకలను కలిగియున్నావు?” చూడండి? “మీరెందుకు మోకాళ్ళ క్రింద వరకు మీ గౌనులను ధరించుచున్నారు?” మీరు వెళ్లి వారితో మాట్లాడినపుడు, వారు వారి భుజమును మీతో కలుపుతారు. అది నిజమేనా? చూడండి, అది సత్యమని వారికి తెలుసు, ఇక్కడ యున్న ఏ స్త్రీయైనా. చూడండి? అది సత్యమని వారికి తెలుసు. కాని మీరు చూడండి, వారు దానికి తమ్మును తాము తగ్గించుకొనలేరు. చూడండి. అది అదియే.

249 కయీను ఎలా చేసాడో చూడండి? సత్యమని ఋజువు చేయబడిన వాక్యమునకు అతడు తగ్గించుకొనలేదు. అతడు దానిని చేయలేకపోయాడు.

250 ఓ, పెంతెకొస్తు వారు సహితము చెపుతారు, “బాగుంది దేవునికి మహిమ. హల్లెలూయ, నేను నా వెంట్రుకలను కత్తిరిస్తాను, ఇంకా భాషలతో మాట్లాడతాను.” హు, అక్కడ తిన్నగా ఏదో తప్పుయున్నదని ఏదో చూపుతుంది, చూడండి, విత్తనము ఏదో భిన్నమైన దానిని ముందుకు తెచ్చుచున్నది.

251 ఒక దేవుని యొక్క విత్తనము జుట్టు కత్తిరించుకొన్న స్త్రీని ముందుకు తేలేదు. అది దానిని చేయలేదు. కేవలము దానిని చేయలేదు. 'ఏలయనగా బైబిలు ఆ రీతిగా చెప్పియున్నది. చూడు, అది దానిని చేయలేదు లేదండి.

ఇప్పుడు దేవుని వాక్యమునకు తగ్గించుకొనుట చాలా కష్టముగా కనబడుతుంది.

252 గమనించండి, ఆదికాండము 4:6 మరియు 7 వచనములు, నేను కొంత లేఖనము చదువుతాను. "హేబెలు చేసినట్లు చెయ్యి." ఆయనన్నాడు, "నీ తమ్ముడు ఏమి చేసాడో నీవు చూస్తే..." "హేబెలు చేసినట్లు వెళ్లి చెయ్యి, అతడు చేసినట్లుగా సేవచేయ్యి; నేను నిన్నును - దీవిస్తాను. నీవు అట్లు చేయని యెడల, పాపము నీ వాకిట పొంచి యుంటుంది." ఇప్పుడు, పాపమనగా,' "అవిశ్వాసము." "నీవు హేబెలు చేసినట్లు చేసినట్లయితే...నేను అతడు సత్యమని ఋజువు చేశాను, అతడు సత్యమని చెప్పాను. ఇప్పుడు నీవు దానిని చేయకపోతే, అప్పుడు అది చూపేదేంటంటే- పాపము, అవిశ్వాసము, నీ వాకిట పొంచియుంటుంది." చూడండి?

253 ఈ రోజున దేవుడు ఏది సత్యమని ఋజువు చేయుచున్నాడో వారు దానిని చూస్తారు. దేవుడు ఏమి చేస్తున్నాడో వారు చూస్తారు, దానిని గూర్చి వారికి తెలుసు. దేవుడు ఆయన యొక్క సూచనలను పైన ఆకాశములోను, క్రింద భూమిమీదను, ఈ కార్యములన్నిటిని ఈ విధముగా చూపుచున్నాడు, మరియు ఏమి సంభవించుచున్నదో వారు చూస్తారు, కాని వారు దానిని చేయరు. చూడండి, సాతాను, సర్పసంతానము; చురుకైన వారు, వేదాంత పాఠశాలల నుండి వచ్చినవారు, ప్రతిమాటను సమస్తమును, అక్కడి కక్కడే, ఉంచుతారు, నేర్చుకొన్నవారు, ఎంతో చక్కగా, ప్రతిమాటను ఖచ్చితముగా, ప్రతి వ్యాకరణమును ఖచ్చితముగా, సమస్తమును సరిగ్గా, వేదిక మీద ఉచ్చరిస్తారు. చూడండి? నిశ్చయముగా, అలాటి వ్యక్తి, వారు తమ్మును తాము క్రిందకు తగ్గించుకొనలేరు. చూడండి? వారు దానిని చేయలేరు. వారు చేయరు. వారు దానిని ఖచ్చితముగా చేయలేరు.

254 ఇప్పుడు, "అది కాని యెడల, పాపము నీ వాకిట పొంచియుంటుంది, అవిశ్వాసము అక్కడయుంటుంది," అప్పుడతడు బుద్ధిపూర్వకముగా అవిధేయుడు. "మేలైనది చేయుట ఎరిగియు, దానిని చేయనప్పుడు, నీకు పాపము కలుగుతుంది," సరియైనది నీవు ఎరిగియు దానిని చేయనప్పుడు. చూడండి? వాక్యము సత్యమని ఋజువు చేయబడిన తరువాత, అప్పుడు అతడు బుద్ధిపూర్వకముగా అవిధేయుడవుతాడు, అప్పుడు అతడు వేరు చేయు గీతను దాటతాడు, అప్పుడు వేరు చేయుగీతను దాటినపుడు, ఏదెను నుండి అతడు బహిష్కరించబడ్డాడు. అక్కడ ఒక గీతయున్నది, నీవు అంత వరకే వెళ్ళగలవు, ఇంకా ముందుకు ఏ మాత్రమూ నీవు అవతలి వైపునకు వెళ్ళలేవు, నీ పని అయిపోయింది. నీకు తెలుసా అది, నీకు తెలుసా? అక్కడ ఒక గీతయున్నది. నీవు దాన్ని నమ్మకపోయినట్లైతే, హెబ్రీ 10:26 చదవండి. ఆ లేఖనమునే నేను ఉదహరించబోవుచున్నాను, చూడు.

> *మనము సత్యమును గూర్చి అనుభవ జ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసిన యెడల, పాపములకు బలి ఇక ఉండదు.*

255 అది క్రొత్త నిబంధనయైయున్నది. అది నిజమేనా? "సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానము నీకు బోధింపబడిన తరువాత, నీకు చదువబడిన తరువాత, నీకు ఋజువు చేయబడిన తరువాత, మనము సత్యమును గూర్చిన

అనుభవ జ్ఞానము చూచిన తరువాత, నీవు ముందుకు వెళ్లి అవిశ్వాసముతో, బుద్ధిపూర్వకముగా పాపము చేసినట్లైతే, ఆ పాపమునకు బలి యిక యుండదు."

*న్యాయపు తీర్పునకు భయముతో ఎదురుచూచుటయూ...*
*విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు ఇకను యుండును.*

256 అది నిజమేనా? నీవు ఆ గీతను దాటగలవు. అరణ్యముగుండా వస్తు ఇశ్రాయేలు ప్రజలు చేసినట్లుగా, ఇశ్రాయేలు దానినే చేసారు. మోషే యొక్క వర్తమానము విని, అది సత్యమని చూచిన తరువాత, వారు అబద్ధపు ప్రవక్త మాట విన్నారు, అతడన్నాడు, "ఓ, పిల్లలారా, ఇప్పుడు చూడండి, మనమంతా ఒక్కటే. మనము తప్పక మన మధ్య ఒకరితో ఒకరు వివాహము చేసుకోవాలి, మనము తప్పక ఇది చెయ్యాలి." మరియు మోషే దానికి భిన్నముగా చెప్పాడు, దేవుడు దానిని సత్యమని ఋజువు చేయుట చూశారు. ఏలయనగా మోషే కంటే బిలాము ఎక్కువ ఆదేశములు ఇచ్చే వాడుగాయున్నాడు, చూడండి. అతడు ఒక గొప్ప దేశమునుండి వచ్చాడు, అక్కడ గొప్ప ప్రజలున్నారు, మోయాబు దేశములో వారందరూ ఒక్కటిగా సంస్థగా మారిన వారు, గొప్ప సైన్యములు, గొప్ప కార్యములు, ఆ రోజులలో ప్రజలు వారికి భయపడ్డారు. అక్కడ నుండి ఒక ప్రవక్త, అభిషేకించబడినవాడు, అబద్ధపు అభిషిక్తుడు, (చూడండి?) ఒక అభిషేకించబడిన ప్రవక్త యొద్దకు వచ్చి, (ఎంత దగ్గరగా యుందో చూడండి,) వారికి బోధింపగా, దాని వెంబడి అనేక మంది వెళ్లారు. మీరు ఎన్నడు దానిని మరవవద్దు. చూడండి, సత్యము అని ఋజువు చేయబడిన వాక్యము కాక, వాక్యము కాని దాని వెంబడి వారు వెళ్లారు!

257 ఇక్కడకు ఎవరైనా వచ్చి మీకు భిన్నముగా బోధింపనియ్యవద్దు. దేవుడు దేనిని ఋజువు చేయుచున్నాడో ఏది సత్యమని చెప్పుచున్నాడో దానిని గమనించండి.

258 ఆ ప్రజలు ఇప్పుడు వెనుకకు చూసి ఇలా చెపితే, "మోషే...దేవుడు ఆకాశములో ప్రత్యక్షమయ్యాడు. అతడు ఈగలను, పేలును, కప్పలను ఉనికిలోనికి రమ్మని మాట్లాడాడు; బొబ్బలు, వ్యాధులు లేకుండా తీసివేసాడు. ఎర్రసముద్రాన్ని పాయలు చేసాడు, మేము బయటకొచ్చాము...మమ్ములను మన్నాతో పోషించాడు. ఓ, అది మా ప్రవక్త."

259 కాని ఇక్కడ మరొక ప్రవక్త వచ్చాడు, "దేవునికి మహిమ. నేను కూడా ప్రవక్తను." అన్నాడు, ఇప్పుడు మీ అందరికి నేను చెపుతాను. "ఇప్పుడు, మీరు గ్రహించండి. మోషే కంటే మంచి వ్యాకరణమును నేను వాడతాను. నేను *ఈ* మార్గములో మరియు ఆ మార్గములో యున్నాను, చూడండి," ఆ విధముగా.

260 మొదటి కార్యము మీకు తెలుసా, వారు దానికి పడిపోయారు. మరియు వారిలో ప్రతిఒక్కరు అరణ్యములో నశించారు. వారిలో ఒక్కడు బ్రతకలేదు. వారెన్నడు బ్రతకలేదు. వారిలో ఒక్కరు పరలోకములో యుండరు.

261 వారన్నారు, "మా పితురులు అరణ్యములో మన్నా తిన్నారు!" చూడండి, పెంతెకొస్తు వారలారా, అది నిజము, చూడండి, వారు నిజముగా ఈ అనుభవములన్నిటి గుండా వచ్చారు. "మా తండ్రులు అరణ్యములో మన్నా తిన్నారు."

262 ఆయనన్నాడు, "వారిలో ప్రతి ఒక్కరు చనిపోయారు." మరణమనగా, "నిత్యమైన ఎడబాటు." వారు ఈ అనుభవములన్నిటిగుండా వచ్చియున్నారు, వారు ఎన్నడు తిరిగిలేవరు. ఉపమానముగా మాట్లాడుచున్నాడు, వారు భాషలతో మాట్లాడారు, ఆత్మలో నాట్యము చేశారు, సమస్తము చేసారు.

263 కాని వాక్యము, ఇద్దరు ప్రవక్తల మధ్య ప్రదర్శనకు వచ్చినపుడు, ఒకరు వాక్యము మీద యున్నారు, మరొకరు వాక్యమునకు బయటయున్నాడు, ఇద్దరు ప్రవక్తలే. మీకు అర్థమైనదా? "ఆమేన్", చెప్పండి, [సంఘము "ఆమేన్", చెప్పారు—ఎడి.] ఒకరు వాక్యము మీద యున్నాడు మరొకరు వాక్యమునకు బయటయున్నాడు, ఇద్దరు ప్రవక్తలే; ప్రవక్తలుగా ఋజువు చేయబడ్డారు కాని ఒకరు వాక్యముతో వున్నారు చూడండి? చివరి దినములలోని అబద్ధపు అభిషిక్తులు చూడండి? ఇద్దరు ప్రవక్తలే; ఒకరు వాక్యము మీద యున్నారు, ఒకరు వాక్యము ద్వారా సత్యమని ఋజువు చేయబడ్డాడు, మరొకరు వాక్యము ద్వారా ఋజువు చేయబడలేదు. మరలా కయీను, హేబెలు. చూడండి, ఇద్దరు, నిజమైనది మరియు అబద్ధమైనది? మంచిది.

264 అయితే వారిలో ప్రతి ఒక్కరు అరణ్యములో క్రుళ్ళిపోయారు, నశించారు. వారి ఆత్మలు చనిపోయినాయి, వారు ముగించబడ్డారు. తిన్నగా వారు విధి నిర్వహణ యొక్క మార్గములోయున్నారు, సంఘమునకు వెళుతూ, దేవుడు ఆదేశించిన సమస్తము చేసారు, కాని వాక్యము ద్వారా ఋజువు చేయబడని, సత్యమని ఋజువు చేయబడని, ఒక అబద్ధపు ఉపదేశకుని అంగీకరించారు. ఇంకను, అతడు దైవత్వపు డాక్టర్ పట్టాను కలిగియున్నాడు, ఒక నిజమైన ప్రవక్తను గూర్చి ఇంకా మీరు ఏమని పిలిచినా, కాని ఆత్మసంబంధముగా వాక్యము ద్వారా, దేవుని యొక్క సూచనల ద్వారా అతడు రుజువు చేయబడలేదు. వారు అరణ్యములో చనిపోయారు, నీతిమంతులు, గౌరవ నీయభక్తిగల ప్రజలు, చనిపోయారు, వారు ఎన్నడు పరలోకములో యుండరు.

265 చూడండి, మనము తప్పక ఎక్కడ నడవాలి? అర్థమైనదా? [సంఘము "ఆమేన్" చెప్పింది—ఎడి.] దానిని జారిపోనియ్యవద్దు.

266 నోవహు దినములలో అలాగే, వాక్యపు-విత్తనములు నిలబెట్టబడినవి. భూమి మీద నుండి ఆకాశము వరకు తేలియాడు చున్నది. నోవహు కలిగియున్న ఒక చిన్న పద్ధతి, ప్రజలకు వెర్రిగా వినపడింది. అతడు వారితో చెప్పాడు, "యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు, అక్కడ వర్షము రాబోవుచున్నది,"

267 సైన్సు, విద్య మరియు ఆ దినము యొక్క మతము అన్నది, "ఆ పాత బెక బెక మంటున్న బాతును చూడండి. అతడు వృద్ధుడగుచున్నాడు. అతని మనసు జారి పోవుచున్నది." చూడండి?

268 కాని అతడు సరియైయున్నాడు, కారణము అతడు సత్యమని నిర్ధారించబడిన ప్రవక్త. అప్పుడు, అంత్యకాలములో అతని యొక్క వర్తమానము నిజముగా సత్యమని నిర్ధారించబడింది. అతడు ఏమి చేశాడు? అతడు బోధించుచున్న వాక్యమును బట్టి, ఒక ఓడ ద్వారా, అతడు భూమి మీద నుండి మహిమకు రూపాంతరము చెందాడు. అది రూపాంతరము చెందియున్నది.

269 శాస్త్రీయ మందు చల్లబడిన మిగిలిన వారందరూ తీర్పులో క్రుళ్ళిపోయారు. జల ప్రవాహము యొక్క నీళ్ళ తీర్పుపై వారు క్రుళ్ళిపోయారు.

270 ఈ గొప్ప శాస్త్రీయ విద్యా యుగములో ప్రజలు ఏమి చేయుటకు ప్రయత్నించుచున్నారు, ఏదెను సంఘము, దాని యొక్క ఏదెనుకు పునరుద్ధరింపబడింది. వాక్యమునకు బదులుగా శాస్త్రీయ పరిస్థితులు? వారు దేవుని యొక్క వాక్యమును హెచ్చించుచున్నారా? వారు దేవుని యొక్క వాక్యమును హెచ్చించుటకు ప్రయత్నిస్తున్నారా? లేక తమ్మును తాము హెచ్చించుకొనుటకు ప్రయత్నము చేస్తున్నారా? అది ఏమిటి, ఆశ్చర్యము? సంఘము

271 సంఘము, వంకరగా చేయబడిన విత్తనము, జ్ఞానము, ప్రణాళిక, మరల జాతినంతటినీ తిరిగి, శాస్త్రీయముగా, వాక్యమును ఎరుగని శాస్త్రీయ ప్రజలుగా చేసింది. శాస్త్రీయముగా దేవుని వాక్యమును ఎరుగని అజ్ఞానులు. అది బాగా నోటి నిండాకదా? కాని వారు.

వారంటారు, "అది ఆలాగుయుండదు"?

272 అది యేసు వచ్చినపుడును అలాగేయుంది. యేసు వచ్చిన దినమున, ఆ మనుషులు, అక్షరము ద్వారానే, దేవుని వాక్యము ఎరిగియుండిరి. వారు కాదా? నిశ్చయముగా. కాని వారు దేవునిని పావురపు రెక్కల మీద చూసినపుడు, ఆయన ఏమి చేస్తాడని చెప్పబడిందో, ఖచ్చితముగా దానినే ఆయన చేసినపుడు, ఆయన ఎవరో వారికి తెలియలేదు. వాక్యము ఏమి చెప్పిందో దానినే ఆయన చేసాడు. "నేను నా తండ్రి పనులు చేయని యెడల, అప్పుడు నన్ను నమ్మవద్దు." వాక్యము ఏమి చేస్తుందని చెప్పిందో దానినే ఆయన చేసాడు. ఆ దినములలో వారు శాస్త్రీయ మనుషులు, కాని శాస్త్రీయముగా, బుద్ధి పూర్వకముగా పాపము చేయుటకు అజ్ఞానులు.

273 దురాశ వారిని గ్రుడ్డివారుగా చేసింది. ఆమె యొక్క దిగంబరత్వమును చూపించుటకు, వారికి దేవుని యొక్క వాక్యము అవసరము. ప్రకటన 3లో చెప్పబడింది, "నీ కన్నులు తెరువబడి, నీ దిగంబరత్వమును చూడగలుగునట్లుగా, నా యొద్ద కాటుకను కొనమని నీకు హితవు చెపుతాను."

274 కాటుక దేవుని వాక్యమైయున్నది, కన్నుల స్పష్టత నిన్ను సహజమైన లోక కార్యముల నుండి, దేవుని యొక్క శక్తి ద్వారా, ఆయన సన్నిధిలోనికి నిన్ను రూపాంతరము చేస్తుంది. అప్పుడు నీవు చూస్తావు! నీవంటావు, "ఒకప్పుడు నేను నశించాను, ఇప్పుడు కనుగొనబడ్డాను, నేను గ్రుడ్డి వాడను కాని ఇప్పుడు చూస్తాను." చూడండి? అది భిన్నముగా యుంటుంది.

275 ఈ దినమున సంఘము యొక్క పిలుపు అదే, అదేమనగా, "నీవు నా యొక్క కాటుకతో అభిషేకించబడునట్లు, నా యొద్ద కాటుకను కొనమని నేను నీకు హితవు చెపుతాను, అప్పుడు నీవు చూస్తావు."

276 అక్కడ నిజముగా ఏదో కలిగియున్న ఎవరిపైనో పరిశుద్ధాత్ముడు దిగునుగాక---ఒక స్పష్టత లోపలనుండి వస్తుంది. అది నీలో యున్న నీ ఆత్మనుండి స్పష్టతను కలుగునిమ్ము. అది నిజమైన ఆత్మయైనట్లైతే, నిజమైన అభిషేకము, అతనిని ఒక దేవుని కుమారుడు లేక ఒక దేవుని యొక్క కుమార్తెగా ఫలింపచేయుట తప్ప ఇంకేమి చేయదు కాని నిజమైన ఆత్మ, ఒక గురుగుగింజ మీదకు రావచ్చును,

వర్షము గురుగులుమీద కూడా పడుతుంది. అది గోధుమలను జీవింపచేసినట్లే వాటిని కూడా జీవింప చేస్తుంది. "కాని వారి ఫలముల ద్వారా మీరు వారిని తెలుసుకొంటారు" చూడండి? మనము దేవుని యొక్క ఫలవృక్ష మైయున్నాము, వాక్యమును ఫలించుచున్నాము.

277 యేసు అన్నాడు, "ఒకడు తన్నుతాను ఉపేక్షించుకొని, నన్ను వెంబడించాలి. అతడు తన విద్యకు, తన జ్ఞానమును, అతని డిగ్రీలను ఉపేక్షించి, అతని సిలువనెత్తి కొని నన్ను వెంబడించాలి."

278 ప్రజలు సభ్యతను గూర్చిన సాధారణమైన తలంపులను పోగొట్టుకొనియున్నారు. ఇక్కడ నేను చిన్న లేఖనముల మీద వెళ్ళుచున్నాను... ఒక ఐదు లేక పది నిమిషములు నేను దీనిని గూర్చి తీసుకొంటాను, చూడండి. ప్రజలు ఒకరి మధ్య ఒకరు ఒక సాధారణ సభ్యతను కోల్పోయియున్నారు. ఇక్కడ యున్న పెద్ద వయస్సుగల మనుషులు నేను ఎరిగిన స్త్రీలు, సహోదరులు. ప్రజలు ఇది వరకు ప్రవర్తించి యున్నట్లుగా ప్రవర్తించుటలేదు. వారు సాధారణమైన గ్రహింపును కోల్పోయారు. మనము జీవించుచున్న ఈ శాస్త్రీయ, అధునాతనమైన ప్రజలపైయున్న మానసిక ప్రభావము, ప్రజలు వారి యొక్క సహజమైన తర్కములను కోల్పోవునట్లు చేసింది. ఒక సహోదరుడు, ఒక సహోదరిగా, ఒక స్త్రీగా, వారు ఎవరినైనను గౌరవించలేకపోతున్నారు, అది ఏదో మురికిగాయున్నది.

279 ప్రజల మధ్యకు వెళ్ళుటకు స్త్రీలు తమ్మును తాము అసభ్యముగా వస్త్రధారణ చేసుకొనుచున్నారు. వారంటారు, "నేను ఒక మంచి స్త్రీని." సరే, ఆమె దేని కొరకు బయట అలా ధరించుచున్నది? ఆమె గ్రుడ్డిది. ఇక్కడ యున్న సహోదరీలలో ఒకరు, ఆ యుక్త వయస్సులో, మీ తల్లిగాని లేక నా తల్లిగాని అలా వీధులలో, ఇప్పటి స్త్రీ వలే నడిచియుంటే, వారు ఆమెను పిచ్చి ఆసుపత్రిలో యుంచేవారు; తగినన్ని బట్టలు ధరించుటకు ఆమెకు తగినంత మనస్సు లేదు. అప్పుడు అది పిచ్చితనమైతే, ఇప్పుడును అది పిచ్చితనము. అది ఇంకనూ అదేరకమైన స్త్రీలు యై యున్నారు, చూడండి? వారు వారి యొక్క సభ్యతనంతా పోగొట్టుకొన్నారు, వారి గ్రహింపునంతా పోగొట్టుకొన్నారు. వారు వాటిని పోగొట్టుకొన్నారు. అధునాతన అవగాహనతో నాగరికతతో, మరియు విద్యతో, "అలాగుండుట, అది అరోగ్యముగా యుంటుంది." అది పాపభూష్టమైనది మరియు మరణము. గమనించండి, ఓ, వారు ఇదివరకు యున్నట్లుగాలేరు. అప్పుడు.

280 సంఘ జీవితములో గమనించండి. అది సంఘ జీవితములో అలవాటైంది, చాలాకాలము క్రితము, యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు, అని ప్రవక్త చెప్పినపుడు, అప్పుడు ప్రజలు కదిలారు. వారు తిన్నగా దానితో నిలిచారు. కాని ఇప్పుడు, "వాడు నాకు ఇష్టము లేదు అతనిని బయటకు పంపుటకు ఓటెయ్యండి." హ. చూడండి? హ-హ. చూడండి. వారికి ఎంత మాత్రమూ గ్రహింపులేదు.ప్రజలు ఇక ఎంతమాత్రమూ ఆత్మ ద్వారా కదులుటలేదు.

281 దేవుని వాక్యమే ఆత్మ, మరియు ఆయన వాక్యము ఆయన ప్రవక్తకు వస్తుంది. వాక్యము లోక కార్యములు నుండి, దేవుని యొక్క కుమారుల మరియు కుమార్తెల స్వారూప్యము లోనికి రూపాంతరము చేయవలసి యున్నది. వారు మాట్లాడుచుండగా వాక్యము ఈ ప్రవక్తల ద్వారానే రాగలదు. అది వాక్యమై

యున్నదని చూపుటకు, అది వాక్యముతో పోల్చబడవలసి యున్నది. అప్పుడు నీవు ఆ వాక్యమును అంగీకరించినపుడు, ఒకలోక కుమారుడు, ఒక లోక కుమార్తె నుండి ఒక దేవుని కుమారుడుగా లేక ఒక దేవుని కుమార్తెగా, అది నిన్ను రూపాంతరము చేస్తుంది.

282 ఇక్కడ నిన్ను నీవు చూచుకో. మీలో ఎంతమంది ఆ అనుభవమును కలిగియున్నారు? మనలో ప్రతి ఒక్కరూ మనము ఆ అనుభవమును కలిగియున్నాము. ఎందువలనంటే, అది మాట్లాడబడినది, అది నమ్మబడింది, మరియు వాక్యము ముందుకు వచ్చి హృదయపు పరుపులో పడింది; అక్కడ నుండియే అది తిన్నగా పెరుగుట ఆరంభమైంది. చూడండి?

283 నిన్ను రూపాంతరము చేయుచున్నది, ఆయన పరిశుద్ధాత్మ, ఆయన వాక్య విత్తనమును దాని పోలికలోనికి రూపాంతరము చేయుచున్నది. ఒక బేరిపండు, బేరి పండును ఉత్పతి చేసినట్లుగా, ఒక ఆపిల్ చెట్టు, ఒక ఆపిల్ పండును ఉత్పతి చేసినట్లుగానే, అలాటివి, ఆయన వాక్యము దేవుని కుమారులను మరియు దేవుని కుమార్తెలను ఉత్పతి చేస్తుంది. అది తప్పక ఆలాగునే యుండవలసి యున్నది.

284 ఒక దినమున ప్రపంచము చీకటిలో అధ్వాన్న ముగాయుండగా, దేవుని యొక్క ఆత్మ, ముందుగా నిర్ణయించబడిన విత్తనము పై అల్లాడినది, ఒక ముందుగా నిర్ణయించబడిన విత్తనము, అది రూపాంతరము చెందియున్నది, అది యెషయా 9:6 ను తీసుకొంది.

285 ఇప్పుడు, ఆ ప్రవక్త అక్కడ నిలబడి ఒక మనిషి, ప్రజలను, దేశములను ఊపివేయవలసియుండెను. ఆ దినమున యున్న భక్తిగల ప్రజలు అతనిని నమ్మారు; అందరూ కాదు; వారు అందరు నమ్మలేదు. కాని ఈ ప్రవక్త, ఈ మనిషి ఖచ్చితమైన విషయములను మాట్లాడుట వారు చూశారు, అతడు చెప్పినది పరిపూర్ణమైనది, మరియు అది నెరవేరినది. ఇక్కడ, ఈ మనిషి ప్రజలముందు నిలబడి చెప్పాడు, “కన్యక గర్భవతియై కుమారుని కనును,” ఓ, కారణము లేకుండా. కాని చూడండి, దేవుడు తనకై తానుగా స్వయముగా మాట్లాడలేదు, కాని ఆయన ప్రవక్తల ద్వారా మాట్లాడాడు. ఇప్పుడు దానిని గూర్చి బైబిలులో ఏమి వ్రాయ బడలేదు, కాని, ఈ ప్రవక్త నిలబడి, యెషయా 9:6 ప్రకారము “ఒక కన్యక…” ఏలయనగా “మనకు శిశువు పుట్టెను, మనకు కుమారుడు అనుగ్రహించబడెను; ‘ఆయనకు ఆలోచనకర్త, సమాధాన కర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి అని పేరు పెట్టబడును.’” ఇప్పుడు, “ఒక కన్యక గర్భవతి అగును,” ఆ మాట పలకబడింది, అది ఒక బీజమైయున్నది. పరుపు దానిని లోనికి స్వీకరించవలసియున్నది, ఒక రోజున. ఆయన దేశములగుండా వెదికాడు, అక్కడ ఎవరు లేరు, ఆయన దేశముల గుండా వెళ్లియున్నాడు, అక్కడ ఎవరునూ లేరు.

286 ఎన్నో వందల సంవత్సరముల తరువాత, ఆ ముందు నిర్ణయించబడిన విత్తనము ఒక పరుపు నేలను కనుగొన్నది, ఆమె ఎదిగియున్నది.

287 సరిగ్గా దేవుడు ఆదిలో చేసినట్లుగానే, “వెలుగు కలుగును గాక,” బహుశ ఎనిమిది వందల సంవత్సరముల తరువాత వెలుగు వచ్చింది. “ఒక చెట్టు కలుగును గాక,” అది మరలా ఆ రీతిగా పైకి వచ్చింది, ఆయన చెప్పిన సమస్తమూ.

288 ఇక్కడ ఒక ముందుగా నిర్ణయించబడిన విత్తనము. ఇమ్మానుయేలును కన్నది, "దేవుడు మనకు తోడు." "ఆయనను అన్యజనులు వెతుకుతారు," మరియు ఆయననే ఈరోజు మనము వెదుకు చున్నాము? యేసు, మీరు చూడండి, ముందుగా నిర్ణయించబడిన విత్తనము...

289 హవ్వకు చేసినట్లుగా, సాతానుడు దానికి మందు జల్లుటకు ప్రయత్నము చేశాడు. దానిని జల్లుటకు ప్రయత్నము చేశాడు, కాని వాడు విఫలమయ్యాడు. ఇక్కడ ఆయన మీదయున్న విరుగుడు శక్తితో, ఆయన ఒక ముందుగా నిర్ణయించబడిన విత్తనమై యున్నాడు. వారు ఆయనను లోనికి తీసుకొని, ఒక పరిసయ్యుడిగా లేక ఒక సద్దూకయ్యుడుగా చేయలేక పోయారు. ఆయనను ఒక సంస్థకు చెందినవాడుగా చేయలేకపోయారు. ఆయన దేవుని యొక్క ముందుగా నిర్ణయించబడిన పలుకబడిన దేవుని విత్తనమై యున్నాడు. సాతానుడు వాని అవిశ్వాసమును ఆయన మీద త్రోయలేక పోయాడు. ఆయన ఆయన మీద విరుగుడు శక్తిని కలిగియున్నాడు.

దేవా, మమ్ములను విరుగుడు శక్తితో చల్లుము, అదే నా ప్రార్థన. అది నిజము.

290 అప్పుడు ఆత్మ ఆయన మీద అల్లాడి, కల్వరికి ఆయనను పంపియున్నది, ఈ దినమున యున్న సంఘమునకు, ముందుగా నిర్ణయించబడిన విత్తనములన్నిటికి వెలుగు తెచ్చుటకు, దేవుని యొక్క కుమారులుగా మరియు దేవుని కుమార్తెలుగా రూపాంతరము చేయుటకు, ఆయనను కల్వరికి పంపింది.

291 "ముందు నిర్ణయము" అనుమాటను గూర్చి తొట్రిల్ల వద్దు, నేను దాని గుండా వెళ్ళాను. మీరు చూశారా? నేను మీకు ఎఫెసీ 1:5 ను చూపగోరుచున్నాను.

292 చూడు, నీవు నీ తండ్రిలో యుండియున్నట్లుగా...మొన్నటి రాత్రి నేను చెప్పినట్లు, నీవు ఆరంభములోనే నీ తండ్రి లో యున్నావు...నీవు యుండియుండకపోతే, నీవు ఇక్కడ యుండవు. కాని, నీవు చూడు, నిన్ను ముందుకు తెచ్చుటకు, అది ఒక పడకనేల పైకి వెళ్ళవలసియున్నది. ఇప్పుడు నీవు అతని కుమారుడవు, నీవు అతని కుమార్తెవు. చూడు, అది ఒక విత్తనమైయున్నది.

293 నీవు ఒక క్రైస్తవుడవై ఇప్పుడు యున్నట్లైతే, ఒక నిజమైన ముందుగా నిర్ణయించబడిన విత్తనము, నీవు దేవునిలో ఎల్లప్పుడూ యుండియున్నావు. నీ యొక్క జీవపు అంకురము, అదే దేవుని యొక్క గుణలక్షణము, అదే ఆయన తలంపైయున్నది...

294 ఉదాహరణకు చెపుతాను, ఈ చక్కని స్త్రీ ఇక్కడ కూర్చొండియున్నది. చూడు? దేవుడన్నాడు, "ఆ దినమున ఒక బాలిక అక్కడ యుంటుంది, ఆమె పేరు పలానా–*పలానా ఆమె ఇలా, అలా, అలాగుంటుంది,*" "ఆమె కూర్చొని వర్తమానము వింటుందని, ఎర్రటి బట్టలు ధరిస్తుందని." చూశారా, ఈ ఘడియ సహితము ఆయనకు తెలుసు. చూడు, అదే ఆయన తలంపు. నీ భర్త ఎవరైయున్నారో, అతను ఎవరైయున్నప్పటికి; మిమ్ములను ఆయన ఒక్కటిగా చేస్తాడని, మీరు ఇక్కడ ఈ దినమున ఈ పట్టణములో కూర్చొంటారని ఆయనకు తెలుసు. నీవు దానిని తప్పిపోవుటకు అక్కడ ఏ మార్గము లేదు, చూడు, ఏలయనగా నీవు ఎదుగుచున్నావు. నీవు లోపట విత్తనమైయున్నంత కాలము, నీవు ఎదుగుతూ యుంటావు. విత్తనము నీవు ఏమి చేస్తావని చెప్పిందో, నీవు దానినే ఖచ్చితముగా

ఉత్పత్తి చేస్తావు. అది ఖచ్చితముగా. అది ఆయన వాక్యమైయున్నది; ఆయన తన వాక్యమును నిలబెట్టు కొంటాడు, దానిని కాస్తాడు.

295 నీవు నీ యొక్క తండ్రిలో ఒక జీవపు అంకురముగా యుండి యున్నావు, మరియు నీవు ఒక కుమార్తెగా ముందుకు వచ్చియున్నావు; నీవు, నీవు, మీలో ప్రతిఒక్కరూ, సోదరీ, సోదరులారా, మీరు ముందుకు వచ్చారు. మీరు మీ యొక్క తండ్రిలో యుండి యుండకపోతే, అప్పుడు మీరు ఇక్కడ యుండేవారు కాదు.

296 నీవు దేవునిలో యుండి యుండకపోతే---నీవు బైబిలు వర్తమానమును నమ్మినట్లైతే, ప్రస్తుత దినము యొక్క వర్తమానము, దాని యొక్క ఋజువు--- నీవు ఇక్కడ కూర్చొన్న కారణమేమనగా, నీవు ఇక్కడ కూర్చొనుటకు ముందుగానే నిర్ణయించబడియున్నావు. లేని యెడల నీవు ఇక్కడయుండి యుండేవాడవు కాదు; మీలో కొందరు అక్కడ వీధిలో త్రాగిపడి యుండేవారు; మరియు మీలో కొందరు మరొక పురుషుని భార్యతో బయట పరుగెత్తుచూ యుండేవారు; వివాహమైన, స్త్రీ లైన మీరు మరొక స్త్రీ యొక్క భర్తతో బయట పరుగులెత్తే వారు, అలాటిది ఏదో చేసేవారు. చూడండి? కాని నీవు ఇక్కడ యుండుటకు ముందుగానే నిర్ణయించబడ్డావు. చూడు? నీవు దానికి సహాయపడలేవు. నీవు ఒక తండ్రిని కలిగియున్నావు; ఆయన దేవుడైయున్నాడు, నీవు ఒక విత్తనమైయున్నావు.

297 ఆయన ఒక స్థలమునకు వచ్చినపుడు, ఆయన నిన్ను పట్టుకొన్నాడు--- అప్పుడు నీవు ఆయనలో, ఒక తలంపుగా యుండియున్నావు, ఇప్పుడు నీవు ఆయనతో సహవాసము చేయుటకు ఒక వ్యక్తి వైయున్నావు. చూడు? ఆదిలో నీవు నీ యొక్క తండ్రులలో యున్నట్లుగానే, కాని ఇప్పుడు మీరు దేవుని యొక్క కుమారులు మరియు కుమార్తె లైయున్నారు, కాబట్టి నీ యొక్క తండ్రితో సహవాసము చేయవచ్చు. ఇప్పుడు మనము దేవుని యొక్క కుమారులము మరియు కుమార్తెలమైయున్నాము, తండ్రియైన దేవునితో సహవాసము చేయుచున్నాము. చూడండి, అది ఎంత చక్కగాయున్నదో. నీవు దానిని ఇష్టపడవా? [సంఘము "ఆమేన్" చెప్పింది—ఎడి.] తరువాత నీవు ఆయన వలే మారావు. మనము కుమారులమై యుండియున్నట్లైతే, అప్పుడు నీ యొక్క గుణ లక్షణములు, ఆదిలో ఆయన యొక్క పోలికలో యున్నాయి.

298 గుర్తుంచుకోండి, ఆదిలో నీవు ఆయనతో యుండియున్నట్లైతే; యేసు, దేవుడు, శరీరధారియై మన మధ్య నివశించాడు, అప్పుడు నీవు ఆయనలో యుండి, ఆయన తీసుకొన్న అవమానముల కొరకు నిలబడ్డావు. నీవు ఆయనతో కల్వరికి వెళ్లావు, నీవు ఆయనలో చనిపోయావు. నీవు ఆయనలో తిరిగి లేచావు. మరియ ఇప్పుడు ఆయనతో పరలోకపు స్థలములలో కూర్చొండి యున్నావు. చూశారా?

299 నేను ఒక అమెరికా వాడనైతే, ఆమె యొక్క అవమానమంతటితో నేను నిలబడి యున్నాను. ఆమె యొక్క మహిమ అంతటితో నేను నిలబడియున్నాను. ఆమె ఏమియైయున్నదో, నేను అదేయైయున్నాను. నేను ఒక అమెరికా పౌరుడనై యున్నాను---నేను ప్లైమౌత్ బండపై దిగియున్నాను. వారు స్వాతంత్ర్యపు ప్రకటన మీద సంతకము చేసినపుడు, ఆ ఉదయమున నేను ఆ హాలులో యున్నాను. అది సత్యము. అతడు ఆ నది దాటినపుడు, హెన్రీ ఫోర్జ్ నొద్ద, నేను వాషింగ్

టన్ తో యున్నాను. ఆ ఉదయమున నేను అక్కడ యున్నాను నేను అతనితో ప్రార్థించియున్నాను. నేను, నీవు, ఒక అమెరికా వాసిగా, నీవు ఒక అమెరికా వాసీవైతే, నీవు యుండియున్నావు. ఏలయనగా అమెరికాలో యున్న సమస్తమూ నీవైయున్నావు. గామ్ మీద నేను జెండా ఎగురవేశాను. వారు దానిని చేయటానికి నేను సహాయము చేశాను. ప్రతి ఓడ రేవును నేనును తీసుకొన్నాను. ఒక ఉద్యమ కారుడుగా ఆమె యొక్క అవమానమును భరించాను. ఆమె ఏమైయున్నదో, నేను అదే యైయున్నాను.

300 క్రీస్తు ఏమైయున్నాడో, నేను అదేయైయున్నాను. ఆయన ఏమైయుంటాడో, నేను అదేయైయున్నాను. ఓ దేవా. ఆయన ఒక వెర్రి వాడుగా లెక్కించబడితే, నేనును తప్పకుండా అదియే. ఆయన ఒక బయెల్జెబూబుయైతే, ఆయన చేసిన ఆత్మ కార్యముల ద్వారా, నేనును అదియే. ఆయన ఏమైయున్నాడో, నేనును అదియే. ఆయన ఏమైయున్నాడో, నీవు అదియే.

301 ఆమె యొక్క అమర్త్యతకు, ఆమె యొక్క స్వేచ్ఛకు, లేక ఆమె యొక్క కీర్తికి, ఆమె యొక్క అవమానమునకు మనము తప్పక శిల్ప కారులమై యున్నాము.

302 మనము తప్పక ఆ రీతిగా యుండాలి. మనము తప్పక సంఘముగా, యేసు క్రీస్తు యొక్క వధువుగా యుండాలి. ఆయన జీవించినపుడు, భూమి మీద నేను ఆయనతో జీవించాను. ఆయన చనిపోయినపుడు, నేను ఆయనతో చనిపోయాను. ఆయన తిరిగి లేచినపుడు, నేను ఆయనతో తిరిగి లేచాను. నేను ఆయనతో సమావేశమైయున్నాను మరియు ఆయనతో పరలోకపు స్థలములలో కుర్చొండియున్నాను, ఏలయనగా నేను ఆయనలో భాగమైయున్నాను. ఆయన ఎక్కడయుంటాడో, నేను అక్కడేయుంటాను, “నా సేవకుడెక్కడ యుంటాడో, నేనునూ అక్కడే యుంటాను.”

303 ఇప్పుడు మనతో మరియు మనగుండా ఆయన సహవాసము చేయగలడు, ఆయన వాక్యమును మనలో విశ్రమించనియ్యగలడు. అదే, ఆయన వాక్యములో మనము భాగమైయున్నాము. ఆయన వాక్యమై యున్నట్లైతే, మనము ఆయనలో భాగమైయున్నాము, అప్పుడు మనము వాక్యములో భాగమైయున్నాము.

304 నాకు చెయ్యిలేదని నేను ఎలా కాదనగలను? ఒక దౌర్భాగ్యుడు ఏమి చెప్పినప్పటికీ లెక్కకాదు, నన్ను మన్నించండి, ఏదో సైన్సు నాకు చెయ్యి లేదని చెపితే; నాకు చెయ్యి వుందని నాకు తెలుసు. నేను దానిని వాడతాను.

305 నాకు దేవుడున్నాడని నాకు తెలుసు. నాకు రక్షకుడున్నాడు. నేను ఆయనను నా ఆత్మలో స్పృశిస్తాను. నేను ఆయనలో భాగమైయున్నాను. ఈ వాక్యము చెప్పేది అదియే, నేను అదేయైయున్నాను. దానిలో ఒక భాగమును నేను కాదంటే. నేను కలిగియున్న నా చేతిని, నా చెవిని, నా కంటిని నేను కాదన్నట్టే, నేను దానిని చేయలేను, మరియు నా సరైన మనసుతో ఒక మనిషి గా యుండలేను; ఆలాగుననే దేవుని యొక్క వాక్యములో ఏ భాగమైనా కాదని, నేను సరైన దేవుని ఆత్మను కలిగియుండలేను. నేను దానిని గూర్చి తప్పక సంఘశాఖ ఏమి చెపుతుందో దానినన్నా తీసుకోవాలి, లేక దేవుడు ఏమి చెపుతున్నాడో దాని నన్నా తీసుకోవాలి. చూడండి? నీవు దానిని చేయలేవు.

306 ఇప్పుడు "రూపాంతరము." ఆయన వాక్యము ద్వారా మనలను రూపాంతరము చేస్తాడు, మనము దాని పై విశ్రమించవచ్చు, ఏలయనగా మనము దానిలో భాగమైయున్నాము.

307 ఇప్పుడు నా సహజమైన జన్మను గూర్చి గొప్పలు చెప్పుకొనుటకు, అక్కడ ఏమీలేవు. నేను మీకు చెపుతాను; నేను గొప్పలు చెప్పుకొంటానికి నాకు ఏమియులేవు. ప్రారంభము నుండియే నా తల్లి ఒక పాపి; నా తండ్రి ఒక పాపి. వారు గొంతులు కోసే కెంటక్కీ గుంపునుండి వచ్చిన వారు, తుపాకులతో పోరాడేవారు, త్రాగుబోతులు, దొంగ సారాయి విక్రయించినవారు, మరియు వారిలో దరిదాపుగా అందరూ వారు బూట్లతోనే చనిపోయారు; సమస్తమూ చేసారు. నా తల్లి సగము ఇండియన్ జాతి స్త్రీ. నేను గొప్పలు చెప్పుటకు ఏదియు లేదు. నా వంశ వృక్షము మీద నేను గొప్పలు చెప్పలేను.

308 కాని దేవునికి మహిమ, అక్కడ ఒక్క దానిని గూర్చి నేను గొప్పలు చెప్పగలను, అదే యేసు క్రీస్తు నుండి వచ్చిన నా రెండవ జన్మ. మనము కలిగియున్న మూలమును గూర్చి, నేను గొప్పలు చెప్పగలను ఏలయనగా ఆయన నా తండ్రియైయున్నాడు. ఆయన నా రక్షకుడు. ఆయననా విమోచకుడు; ఆయన కలిగియున్న సమస్తమును బట్టి ఆయన నాకు చేసిన దానిని బట్టి నేను గొప్పలు చెప్పగలను, ఏలయనగా ఇప్పుడు నేను ఆయన కుమారుడనయ్యాను. నేను ఇక ఎంత మాత్రమూ చార్లెస్ బ్రాన్హాం యొక్క కుమారుడను కాదు; నేను యేసు క్రీస్తు కుమారుడను, అది సత్యము. ఇప్పుడు నా జన్మను గూర్చి నేను గొప్పలు చెప్పుకొనగలను. నా మొదటి జన్మను గూర్చి గొప్పలు చెప్పలేను, అక్కడ ఏమియులేదు, నేను దానిని గూర్చి సిగ్గుపడుచున్నాను. కాని నా యొక్క రెండవజన్మను గూర్చి నేను సిగ్గుపడుటలేదు. ఆయన ఎలా చేశాడు? "వాక్య జలములతో శుద్ధిచేయుట ద్వారా." అది సత్యము.

309 నిజముగా ముందుగా నిర్ణయించబడిన విశ్వాసులు, వాక్యముతో నిలబడతారు. మరియు వారు దానిని వంకరగా చేయరు. ఓ, దేవుని కుమారులారా. ఎందుకు, దేవుని కుమార్తెలారా, దేవుని కుమారులు మరియు దేవుని కుమార్తెలతో, ఈ గొప్ప సహవాసమును మనము తప్పక కలిగియుండకూడదు? మనము తప్పక కలిగియుండాలి. వారు దానిని చేయరు, అంతే, కారణము వారు నిజముగా దేవుని యొక్క కుమారులు మరియు కుమార్తెలు కారు...

310 చూడండి, మొన్నటి రాత్రి నేను చెప్పియున్నట్లుగా...నేను ఇక్కడ వ్రాశాను, కాని దాని యొద్దకు వెళ్ళుటకు నాకు సమయము లేదు, నేను దానిని ఇప్పుడు విడిచిపెడతాను.

311 అంతరంగము లోని ఆ చిన్న అంతరంగము, అక్కడే నీవు ప్రారంభిస్తావు, అదే నీ ఆత్మ; తరువాత దాని నుండి వచ్చేది, నీ మనస్సు; తరువాత నీవు ఒక జీవివి. ఇప్పుడు, ఈ జీవికి తాకుటకు ఐదు జ్ఞానేంద్రియములున్నాయి; రెండవ దానికి ఐదు జ్ఞానేంద్రియాలున్నాయి. అది భాహ్య శరీరము; చూచుట, రుచిచూచుట, స్పృశించుట, వాసనచూచుట, వినుట, దానిలోపల శరీరమునకు ప్రేమ, మనస్సాక్షి, అలా ఐదు పంచేంద్రియాలున్నాయి; కాని అంతరంగములోని అంతరంగము, నియంత్రణా శిఖరము, అక్కడ దేవుడైనా లేక సాతానైనా యుంటాడు.

312 నీవు తాకే వీటిలో దేనినైనా, ఒక క్రైస్తవుడిగా నీవు వాటిని అనుకరణ చేయగలవు; లేక నీవు ఒక క్రైస్తవుడిగా దయ్యములను వెళ్ళగొట్టగలవు. కాని లోపట యున్న నియంత్రణా శిఖరము. ఆరంభము, మూలము, దేవునిది కాని యెడల, అది ఎన్నడు దేవుని యొద్దకు తిరిగి వెళ్ళదు. నీకు అర్థమైనదా? యూదా దయ్యములను వెళ్ళగొట్టలేదా? కయప సహితము ఆయనను మరణమునకు దోషిగా అప్పగించి, ప్రవచింప లేదా? కాని అతడు వాక్యముతో నిలబడలేక పోయాడు. చూశారా? అది సత్యము.

313 సంఘమునుండి, లోకము నుండి, దేవుని కుమారులుగా, దేవుని కుమర్తెలుగా రూపాంతరము చెందుట. ఇప్పుడు ముగింపులో, దీనిని గమనించండి.

314 ఇప్పుడు తిరుగులాడుచున్న దేవుని కుమారులు, లోకములో బయట తిరుగులాడుచున్నారు, కొందరు *ఈ* సంఘశాఖ నుండి, ఆ సంఘశాఖ లోనికి తిరుగులాడు చుక్కలవలే తిరుగులాడుచున్నారు, ఎన్నడు స్థిరముగా లేరు. ఆకు రాలుకాలములో నీళ్ళమీద యున్న ఒక ఆకువలె...మనము దానిని చూసేవారము, లియో, ఆ వెనుక తూర్పున. ఆకులు దాని మీద, ప్రతి చిన్న గాలి విసిరినపుడు, *ఈ* వైపు నుండి ఆ వైపునకు ఎగిరిపోయేవి.

315 కాని మనము స్థిరముగా యుండాలని దేవుడు కోరుచున్నాడు, "యేసులో లంగరు వేయబడినవారమై, జీవిత తుఫానులలో ధైర్యముగాయుండుట. క్రీస్తులో లంగరు వేయబడి, నేను ఏ గాలులకు అలలకు భయపడను," చూడండి? అది ఏమైనప్పటికి...బాల బాలికలైన మీరు, పాఠశాల లో యుండగా ఇంచ్ కేప్ గంట, మీలో అనేకులకు గుర్తుంటుంది.

316 వాగ్దానము చేయబడిన వాక్యము యొక్క పరిస్థితిని ఎదుర్కొనుటకు, అబ్రాహాము మరియ శారాల యొక్క శరీరము రూపాంతరము చెందింది. చూడండి, వారు వృద్ధులైయున్నారు. అబ్రాహాము వాగ్దానమును, పొందినపుడు అతనికి డెబ్బది ఐదు సంవత్సరములు, మరియు శారాకు అరవై ఐదు సంవత్సరములు, ఆమెకు ఋతుస్రావము ఆగిపోయింది; ఆమె బాలికగా యున్నప్పటికి నుండి అతడు ఆమెతో జీవించాడు, ఆమె అతనికి సగము సహోదరి. ఆ వాగ్దానమును నిలబెట్టుటకు, వారిద్దరి శరీరములు, ఒక వృద్దుడు, ఒక వృద్ధ స్త్రీ నుండి, ఆ దినము యొక్క వాగ్దానమును ఎదుర్కొనుటకు, ఒక యవ్వనస్థుడుగా, ఒక యవ్వన స్త్రీగా వారి యొక్క దేహములు రూపాంతరము చెందియున్నవి.

317 దేవునికి మహిమ. అది నాకు ఎంతో మంచి అనుభూతిని కలిగిస్తుంది. చూడండి? నేను ఏమైయున్నానో లెక్కకాదు, నేను ఎలా ఇక్కడకు వచ్చానో లెక్కకాదు, ఈ దినము యొక్క వాగ్దానమును మనము ఎదుర్కొనుటకు, మనము రూపాంతరము చెందగలము. అప్పుడు మనము ఐక్యతతో, పరిశుద్ధాత్మ యొక్క మాధుర్యతతో, సహోదరులు మరియు సహోదరులముగా ఏకముగా జీవించగలము.

318 ఒక మాదిరిగా, దేవునిని కలుసుకొనుటకు, హనోకు యొక్క పూర్తి శరీరము మార్పు చెందియున్నది, మరియు మరణము చూడకుండా అతడు

పరలోకమునకు కొనిపోబడ్డాడు; హనోకు, ఏలీయా అదే చేశారు.

319 యేసు యొక్క దేహము మృతమైన స్థితినుండి రూపాంతరము చెందినది, చల్లని, ఒలవబడి, ఆయన ప్రక్కటెముకలు ఆయన యొక్క వీపును అతుకుకొనునట్లుగా ఆయన చితక్కొట్ట బడ్డాడు. ఆయన గుండె, అంత వెడల్పు గల ఒక ఈటెతో, ఆయన గుండె గుండా పొడవబడి, గ్రుచ్చబడింది, మరియు రక్తము నీరు ప్రవహించాయి. ఆయన దేహము లోని నీరంతయూ వెళ్ళిపోయింది, ఆ ఈటె గుండా రక్తము ప్రవహించి ఆయన పాదముల గుండా, నేల మీద బొట్లు బొట్లుగా కారింది. ఆయన ఎంతగా చనిపోయి యున్నాడనగా, చివరకు నక్షత్రములు, చంద్రుడు ఆయన చనిపోయి యున్నాడని చెప్పారు; బండలు భూమిమీద నుండి బ్రద్దలైనాయి, సమస్తమూ. ఆయన చనిపోయి యున్నాడని సమస్తమూ చెప్పింది; దేవుడు సహితము ఆయన ముఖము కప్పు కొన్నాడు. ఆయన చనిపోయాడు. కాని ఆయన దేహము రూపాంతరము చెందియున్నది. ఎందుచేత? కారణము దేవుడు చెప్పాడు, "నేను ఆయన ఆత్మను పాతాళములో విడిచిపెట్టను, నా పరిశుద్ధుని క్రుళ్ళుపట్టనియ్యను." అక్కడ దానిని చేయుటకు ఏ మార్గము లేదు.

320 ఈ దినములలో ఒక దినమున, మన దేహములు సమాధి పెట్టెలో పరచబడతాయి. నీవు వచ్చి నేను సమాధి పెట్టెలో యుంచబడుటను చూస్తావు. నేను వచ్చి నిన్ను చూడవచ్చు, నీ మీద కొన్ని చివరి మాటలు ఆలాగు చెప్పవచ్చు. కాని నీవు ఎన్నడు మమ్ములను సమాధిలో యుంచవు. వారు నీ మీద బండలను ఉంచవచ్చు. నిన్నువారు సముద్రములో సమాధి చేయవచ్చు. వారు కోరినది చేయనివ్వండి, కాని దేవుని యొక్క రూపాంతరము పర్చు శక్తి- - -

321 2 వ థెస్సలోనికయులో చెప్పబడింది, "సహోదరులారా, నిరీక్షణ లేని ఇతరుల వలె మీరు దుఃఖ పడకుండు నిమిత్తము, నిద్రించుచున్న వారిని గూర్చి మీకు తెలియకుండుట మాకు ఇష్టము లేదు, దేవుని యొక్క బూర మ్రోగుతుంది, క్రీస్తు నందుండి మృతులైన వారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచి యుండు మనము," ఈ ఉదయమున ఆ పాట చెప్పబడినట్లుగా, "మనము వారి తో కూడా ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు, ఆకాశ మండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము."

322 రూపాంతరము చేయు దేవుని శక్తి. ఈ చిన్నా భిన్నమైన సైన్సు, విద్య మరియు లోక కార్యముల నుండి, మరియు అధునాతన దినము యొక్క గ్రహింపు నుండి, ఇప్పుడు దేవుని యొక్క కుమారులు మరియు దేవుని యొక్క కుమార్తెలుగా మనలను రూపాంతరము చేసియున్నది. మరణము సహితము మనలను సమాధిలో ఎన్నడూ ఉంచజాలదు, "మనము ఒక్కక్షణములో, రెప్పపాటులో మార్పు చెందుతాము,"

"ఓ, అది చెప్పుట నీ భావమేనా?"

323 అది సత్యమైయున్నదని చెప్పుట నా భావము. యేసు, ఆ వాక్యము భూమి మీద నిలబడింది, అది వాక్యమైయుండెను, ఆయనే లాజరును సమాధి నుండి లేపాడు. ఆయనన్నాడు, "పునరుత్థానమును మరియు జీవమును నేనే, నా యందు విశ్వాస ముంచు వాడు చనిపోయినను బ్రతుకును. మరియు బ్రతికి

నా యందు విశ్వాసముంచువాడు ఎన్నటికిని చనిపోడు.” సజీవమైన దేవుని వాక్యమును అక్కడ ఆపు ఏ మార్గమును లేదు. అది తప్పక తిరిగి లేవాలి.

324 ఈ చిన్నా భిన్నమైన, మనము జీవించుచున్న అధునాతన శాస్త్రీయ ఏదెను నుండి, నాగరికత నుండి, సైన్సు నుండి మరియు విద్య నుండి, ఈ అధునాతన సరుకంతటినుండి, మనము లేస్తాము. “ఈ మాంసపు వస్త్రము రాలిపోతుంది, మరియు మనము తిరిగి లేచి, ఒక రోజున నిత్యమైన బహుమానమును పట్టుకొంటాము.” మనము ఈ గాలి గుండా వెళతాము, ఇదంతా సమాప్తమైపోతుంది. ఏలయనగా అధునాతన ఆలోచన నుండి మనలను, పైకి తెచ్చిన దేవుని యొక్క వాక్యము, మన మనస్సులను రూపాంతరపర్చి, మన హృదయములను, మనస్సులను దేవుని వైపు నూతనము చేస్తుంది; అదే ఆత్మ మాట్లాడియున్నది, ఇంత దూరము మనలను రూపాంతరము చేసింది, అది ఆయన సన్నిధి లోనికి కూడా మనలను, ఆయన మహిమలోనికి, మహిమ పర్చ బడిన శరీరము లోనికి తీసుకొని వెళుతుంది.

325 “వారు ఇళ్ళు కట్టుకొంటారు; వాటిలో నివాస ముంటారు. వారు ద్రాక్ష తోటలు నాటుతారు,” మన శాస్త్రీయ పరిశోధనల మధ్య; మనము తోటలు నాటుతాము, మన కుమారులు వెంట వచ్చి దాని ఫలము తీసుకొంటారు, మరియు అతని కుమారులు వచ్చి అతని నుండి దానిని తీసుకొంటారు, వారు నాటతారు, మరొకరు తింటారు; వారు నిర్మిస్తారు, మరొకరు కాపురముంటారు. “నా సేవకుల యొక్క దినములు ధీర్ఘకాలముంటాయి, అక్కడ వారు వారి పిల్లలతోయుంటారు. వారు కడతారు, మరొకరు నివాసముండరు. వారు నాటతారు, మరొకరు దానిని తినరు,” ఏమిటి? దేవుడే, దేవుని వాక్యమును చెప్పిన ప్రవక్తయే, “ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును,” దీనిని మనకు వాగ్దానము చేశాడు.

326 మనము దానిని ఎలా పొందుతాము? మనము ఇప్పుడు ఒక మూలముగా అక్కడ దానిని కలిగియున్నాము, (చూడండి?) కారణము దేవుడు ఆ రీతిగా చెప్పాడు. అది ఆలాగు యుండవలసి యున్నది. ఆయన లాజరును అక్కడ లేపినపుడు, అన్నాడు, “ఇది వింతగా తలంచవద్దు, ఏలయనగా ఒక ఘడియ రాబోవుచున్నది, సమాధులలో యున్న వారందరూ దేవుని కుమారుని యొక్క స్వరమును విని, పైకి వస్తారు; కొందరు అవమానమునకు, కొందరు నిత్య జీవమునకు.”

327 అది ఏమిటి? రూపాంతరము, దేవుని వాక్యము ద్వారా రూపాంతరము, మనలను దేవుని కుమారులుగా మరియు దేవుని యొక్క కుమార్తెలుగా చేయుచున్నాడు, మరియు రాబోవు లోకములో నిత్య జీవమును ఇచ్చుచున్నాడు. ఓ, మై. నేను ఇంకా ఎక్కువ ఏమిచెప్పను? ఇతర సంగతులు వినవద్దు.

> వ్యర్థమైన ఈ లోక సంపదలను ఆశించవద్దు,
> అది ఎంతో త్వరగా క్రుళ్ళిపోతుంది,
> నిత్యమైన వాటిపై మీ నిరీక్షణలను నిర్మించుకోండి!
> అవి ఎన్నడూ గతించవు.
>
> దేవుని యొక్క మారని హస్తము పట్టుకో! (మనము దానిని పాడదాము)

దేవుని యొక్క మారని హస్తమును పట్టుకో! (అది ఇక్కడే యున్నది.)
నిత్యమైన వాటిపై మీ నిరీక్షణలను నిర్మించుకోండి,
దేవుని యొక్క మారని హస్తమును పట్టుకో!

మన ప్రయాణము ముగించబడినపుడు,
మనము దేవునికి నమ్మకముగా యున్నట్లైతే,
మన యొక్క గృహము మహిమలో ప్రకాశమానముగాను మరియు అందముగాను,
మన ఆత్మ మిక్కిలి ఆనందమును చూస్తుంది.

దేవుని యొక్క మారని హస్తమును పట్టుకో! (రూపాంతరము చెందుము.)
దేవుని యొక్క మారని హస్తమును పట్టుకో!
నిత్యమైన వాటిపై మీ నిరీక్షణలను నిర్మించుకోండి,
దేవుని యొక్క మారని హస్తమును పట్టుకో!

328 సైన్సు ను గమనించవద్దు. అది వాక్యమునకు వ్యతిరేకముగా యున్నట్లైతే, అది దేనిని ఋజువు చేస్తుంది. చూడండి? అది వాక్యమునకు భిన్నముగా యున్నట్లైతే, అది ఏమి చెపుతుందో, సంఘమును గమనించవద్దు.

ఏలయనగా మనము దేవుని యొక్క మారని హస్తమును పట్టుకొన్నాము!

329 కాలములు మారతాయి, సైన్సు మారుతుంది. మారని హస్తమును పట్టుకో!

నిత్యమైన వాటిపై మీ నిరీక్షణలను నిర్మించుకోండి,
దేవుని యొక్క మారని హస్తమును పట్టుకో.

330 తండ్రివైన దేవా, నీ సన్నిధిలో ఒక దీర్ఘమైన, పొడవైన బయటకు తీయబడిన వర్తమానము తీసుకొని, ఈ ఉదయమున మేము ఇక్కడ కూడియుండగా, ఓ ప్రభువా, ఈ ప్రజలు హృదయములలో ఈ విత్తనములను ఉంచుమని నేను ప్రార్థిస్తాను. గుర్తుంచుకోండి, ప్రభువా, మేము పెళుసైనవారము-‌-‌-మా నిర్మాణములు పెళుసైనవి, మేము ప్రార్థిస్తున్నాము, కొన్నిసార్లు ఎటు తిరగాలో తెలియదు. ప్రియమైన దేవా, మమ్ములను నీవు త్రిప్పి, నీ గొప్ప ఆత్మ ద్వారా మమ్మును నడిపించుము, ప్రభువా, మాకు సహాయము చేయుము. మమ్ములను ఎన్నడు ఒంటరిగా విడవొద్దు, తండ్రీ. నీవు మమ్ములను విడువనని వాగ్దానము చేశావు. “నేను మిమ్మును ఎన్నడూ విడువను ఎడబాయను. నేను మీతో యుంటాను.”

331 తండ్రి వైన దేవా, మా సోదరుడైన లియోను, జెనెను నడిపించుమని మేము ప్రార్థిస్తాము. ఇక్కడ నీవు కలిగియున్న ప్రజలపై, ఆ విధమైన నాయకులుగా వారిని చేయుము, ప్రభువా; వారు వారి సొంత ఆలోచనలు వాడకుండా, వారు ఏమిచేయాలో ఆ గొప్ప పరిశుద్ధాత్ముడు వారిని నడుపును గాక.

332 ఈ స్త్రీ పురుషులను, ఈ యవ్వన పిల్లలను, ప్రభువా, నా కొరకు దీవించుము. వారికి దీర్ఘాయువును దయచేయమని నేను ప్రార్థిస్తాను. ప్రభువా, అది సాధ్యమైతే, ఆయన రాకడను చూచువరకు మమ్మును జీవింపనిమ్ము. మేము చూస్తామని

మేము నమ్ముతాము, ఏలయనగా అంతా ఇప్పుడు ఎంతో దగ్గరగా యుంది. అది ఎంతో దగ్గరగా యుంది! తండ్రీ, దానిని దయచేయుము. నిన్ను సేవించుటకు, వారిని, మమ్ములను మేము, నీకు యేసు' నామములో అప్పగించుకొనుచున్నాము. ఆమేన్.

సోదరుడా నేను మిమ్ములను చాల సేపు యుంచినందుకు మన్నించండి. సోదరుడు లియో.

65-1031M రూపాంతరపరచు శక్తి
పైన్ లాన్ ట్రైలర్ పార్క్
ప్రెస్‌కాట్, ఆరిజోనా అమెరికా

TELUGU

©2018 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హోం ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:



VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org